


ఆంధ్రసచిత్రవారపత్రిక
సంక్రాంతి సంచిక
18-1-74
55 పైసలు


శ్రీ అనంతలక్ష్మీ ఆర్ట్ పిక్చర్స్
ప్రేమలు-పెళ్ళిళ్ళు
దర్శకత్వం
వి.మధుసూదనరావు
నిర్మాత
డి.భాస్కరరావు



నాణ్యతకు

మన్నికకు

మీ మంచములకు ఎల్లప్పుడు

టి.ఎ.సి.టి బ్రాండ్ నవారు నే

వాడండి!

ఫైన్, సూపర్‌ఫైన్, ఖాకి, యితరరంగులు
రంగుడిజైన్లలో 1 నుండి 2 అంగుళముల
వెడల్పులో దొరకును.

P.B.No: 5 పాలకొల్లు.

సంక్రాంతి గో బ్యాక్ !

వస్తూవస్తూ ! సంక్రాంతి లక్ష్మీ !
ఎవరూ బాగున్నారని వస్తావు
ఏం చూద్దామని వస్తావు ? వ..
పంటలు సరిగా పండక
పేదరైతులు అలమటిస్తుంటే
న్యాయాన్ని మింగిన
అన్యాయాన్ని చూద్దామని .. వ.
ద్విగుణ నిరుద్యోగుల
ఆకలి ఆక్రందనలతో
ఎర్రబారిన నీ దేశాన్ని తిలకిద్దామని వ.
ఆకాశంలో ధరలను నిలిపి
డొక్కలు ఎండిన
ఆకలి నిండిన
అనాయక ప్రజలను అవలోకిద్దామని వ
ముత్యాల ముగ్గుల్లో
రత్నాల గొబ్బెమ్మల నుంచి
మనసారా నిను పూజించే
కన్నె పడచులలో మృదు హస్తాలు
నీకు స్వాగత మీయలేక ముకుళించాయి
అందుకే చెపుతున్నాను
వచ్చిన దారినే తిరిగిపో
ఎవ్వరికంట పడకుండా పారిపో

"త్రివేణి" (పిడుగురాళ్ల)

ఉత్తరాలు

కథలు

నా కథకు శ్రీమతి ఇంద్రగంటి జానకీబాల గారు వెలిబుచ్చిన అభిప్రాయంతో నాకు తెలిసినంత వరకూ చాలావరకు ఏకీభవించగలుగుతూనే 'మార్క్సిజం' పట్ల నాకు దురభిమానం ఏ మాత్రం లేదు 'అనార్కిజమ్' మొదలు 'ఫేబియన్ సోషలిజం' వరకు (ఫాసిజం తప్ప) అన్ని యిజాల మీదనాకు ఎంతోకొంత అభిమానముంది. ఐతే కమ్యూనిజమ్ పట్ల అభిమానం వ్యక్తం చేస్తున్న మనవారిలో కొందరు, నిజంగా ఆయిజం పట్ల అభిమానం కలిగి ఉన్నారా— అని ప్రశ్నిస్తున్నాను ఆ ముసుగుతో చేయకూడని పన్లు కూడా చేస్తున్న పెద్దలనేకమంది ఉన్నారు. వారంతా, నక్సలైట్సగామారి, తమ జీవితాలనంతం చేసుకుంటున్న యువకులపట్ల ఎలాంటి భావాన్ని ప్రదర్శిస్తున్నారు? ఆ యువకులలో ఉద్రేకం రగిల్చి రెచ్చగొడుతోంది 'కమ్యూనిజం' పట్ల ఆపేక్ష కలవారేకదా ? అలాంటప్పుడు యువకుల మార్గం మార్చాల్సిన బాధ్యత వారికి లేదా ? ఒక్క క్షణం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను పద్మనాభంలో నక్సలైట్ని చూపే ప్రయత్నం చేశాను 'నక్సలైట్స్, 'యిన్నోసెంట్స్' అనే అభిప్రాయాన్ని బలపరుస్తూ ఆ పాత్ర వయస్సు 'పదకొండు'గా నిర్ణయించారు ! అంత చిన్న పిల్లాడి కథ వ్రాస్తున్నప్పుడు కథనం మరోలా ఉండడం అసహజం.


శిప్రసాద్, (ఎస్.బాబూజాన్ ప్రసాద్, విజయవాడ)

ఆత్మాహుతి

ఆంధ్రపత్రిక వారపత్రిక ది21—12—73లో హైదరాబాద్ పోస్టుబాక్సు శీర్షికలో నేను విన్నంత వరకు ప్రపంచంలో ఎవరూ చేయలేని మహత్తర త్యాగాన్ని ఆత్మాహుతి చేసుకున్న కీ శే కామేశ్వరరావు గారిచిత్రం చూచి నా మనస్సు క్షోభించింది శ్రీకామేశ్వరరావుగారు 1969 విద్యుచ్ఛక్తి పనివారలకు యూనియన్ స్థాపించి సిబ్బందికి ఎన్నోవిధాలన్యాయం చేకూర్చారు. ఎప్పటికప్పుడు బోర్డు యాజమాన్యంతో తగువిధంగా మాట్లాడి సిబ్బంది కష్టాలను వివరించేవారు, పరిష్కార మార్గంలో పరిష్కరించేవారు

గత 3 నెలలుగా సిబ్బందికి "వేజ్‌బోర్డు" అమలుపరిచే విషయంలో, యాజమాన్యం వారితో సన్నిహితత్వం కుదరక నవంబరు 29న ఆత్మాహుతికి పాల్పడి మరుసటి రోజున ఉస్మానియా హాస్పిటల్ హైదరాబాద్‌లో కన్నుమూశారు వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తున్నాను

ఈ. చిదంబరశాస్త్రి,
వైస్ ప్రెసిడెంటు, విద్యుత్ ఎంప్లాయీస్
యూనియన్, హిందూపురం


జెమిని
కన్నవారి కలలు
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత-దర్శకులు:
యస్. యస్. బాలన్
సంగీతం: వి. కుమార్ పాటలు: రాజశ్రీ, డా॥ సి. నారాయణరెడ్డి


రొట్టె పంచుకుంటే ఇద్దరికీ మంచిది!
కర్ణాటక
మహారాష్ట్ర
బెల్గాం తగాదా
కేంద్ర వనరులు
అమ్మా! నేను మాడిపోతున్నాను!
దెబ్బతిన్న ప్రతిష్ఠ
యు.పి. ముఖ్య మంత్రి
మన పాపాలన్నీ వాడి మీదకి తోసేద్దాం!

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)
శుక్రవారం : 18–1–1974
శ్రీప్రమాదినామ సం॥ పుష్యమాస బ॥ ఏకాదశి
సంపుటము : 67 సంచిక : 21
స్థాపితం 1908
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–3
విడి ప్రతి వెల 55 పైసలు

సౌభాగ్యలక్ష్మి

— డా. శంకర శ్రీరామారావు

బంతి పూవాసనలు గిలిగింత పెట్ట
పంటధాన్యపు కుప్పలు మింటి కెగయ
వెలుగు గుండెల కొక క్రొత్త వెలుగుదోప
వచ్చె వయ్యారముల ప్రోవు సౌఖ్య లక్ష్మి
ముద్దు లొలికించు తొగిళ్ళ ముగ్గుపూల
ఇళ్ళ ముంగిళ్ళ కులుకు గొబ్బిళ్ళ మీద
తలపు తళుకుల రంగవల్లులను చూడ
వచ్చె బంగారు తొడవుల సౌఖ్య లక్ష్మి
ఇంటి యిల్లాళ్ళ డెందాల కింపుగూర్ప
వండి యొసగిన పలు పిండి వంట రుచుల
జానపది కంటి కింపగు పేసమూరి
పరుగు పరుగున అనుదెంచె సౌఖ్య లక్ష్మి
భారతీయ సంస్కృతిలోని భావలహరి
రూపుదాల్చిన పోలిక చూపులొలయ
లోకమందలి సౌందర్యపాక మనగ
పదము పెట్టెను వసుధపై సౌఖ్యలక్ష్మి
క్రుంగి కూర్చున్న జీవుల గుండియలకు
క్రొత్త వెత్తురు సమకూర్చి, కుందువాపి
ప్రాణదానము చేయగ వచ్చె భువికి
వైద్య కల్యాణి, కలవాణి, సౌఖ్య లక్ష్మి—

మనలో మాట

కొరతలు ఎన్ని వున్నా – ఇబ్బందులు ఎన్నివున్నా – సంక్రాంతి తెనుగువారి పెద్ద పండుగ – మూడున్నొక్క రోజులు వేడుకలు జరుపుకొనే గొప్ప పండుగ — మా పాఠకులకు సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు అందజేస్తున్నాము.

ఏటా నిర్వహిస్తున్నట్లే యీ ఏడాది కూడా ఫిలిం క్విజ్ నిర్వహిస్తున్నాము. వివరాలు యీ సంచిక చివర వేశాము

చిన్నారి చిలిపిచేష్టలు [34, 35 పేజీలు చూడండి] ప్రారంభించాము. రోజూ తపాలా సంచీలో మా కార్యాలయానికి ఎక్కువగా చేరేవి కథలు, కార్టూన్లు. కాని ఇటీవల వీటిని మించిన సంఖ్యలో వనితామణులు పంపే చిన్నారుల చిలిపిచేష్టలు చేరుతున్నాయి! చాలామంది పసిపాపలు సూదులు, చీపురుపుల్లలు మొదలైన మొనగల వాటిని తీసుకుని తోటివారికి యింజక్షన్లు యివ్వటం, నాన్నగారో, మామయ్యగారో గెడ్డం గీసుకుని వదిలిపోయిన రేజర్‌తో గెడ్డం చెక్కేసుకోడంలాంటి చిలిపి (?) చేష్టలు చేస్తున్నట్లు వీటివల్ల విదితమవుతోంది ఈ విధమైన చేష్టల నుంచి పిల్లలను దూరంగా వుంచమని తల్లులకు హెచ్చరిక చెప్పటం ఈ సందర్భంలో ఉచితమనుకుంటున్నాము.

దీపావళి కథలపై వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి అందుకున్న శ్రీ కఠారి రాఘవరావు జీవిత విశేషాలను వారి మాటల్లోనే యిక్కడ వేస్తున్నాము



'జననం : 9–9–1944. స్వస్థలం ఒంగోలు జిల్లాలోని పరుచూరు గ్రామం హిందూ కాలేజీ గుంటూరులో బి. ఏ. చిన్నప్పటినుండి సాహిత్యమంటే మక్కువ యెక్కువ. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలోని పిరఘట్టం పంచాయితీ సమితిలో సహకార విస్తరణాధికారిగా ఉద్యోగము చేస్తున్నాను ఇద్దరు మగపిల్లలు. సుధాకర్, అజయబాబు'.

విషయానుక్రమణిక

ముఖచిత్రం : సంక్రాంతి శోభ : చిత్రకారుడు : మారేమండ శ్రీనివాసరావు

'దీక్ష'తో కొలిస్తే కనిపించే ప్రత్యక్ష దైవం!

అయ్యప్ప



రచన: బి. ప్రభాకర శర్మ.

కేరళ రాష్ట్రంలో వున్న ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శబరిమల. ఈ కొండమీదున్న దేవుని పేరు "'అయ్యప్ప'"

ఏటా కొన్ని లక్షలమంది భక్తులు 'అయ్యప్ప స్వామి' దర్శనం చేసుకుంటారు. భస్మాసుర సంహారార్థం విష్ణువు మోహినీ రూపాన్ని ధరించి నపుడు అతనికి శివునివల్ల కల్గిన సుతుడే అయ్యప్ప అందువల్లనే ఇతణ్ణి 'హరిహరపుత్రు'డని అనడం కూడా కలదు. "ధర్మశాస్త" అనేది ఇతని మరొక పేరు. సముద్రాన్నుంచి కేరళ ప్రదేశాన్ని పరశురాముడు కాపాడినట్లు, అప్పుడతడు కేరళ దేశపు పశ్చిమ తీరాన్ని రక్షించటానికి 'దుర్గ'ను, ఆదేశపు తూర్పు దిశగానున్న కనుమ ప్రాంతాన్ని పాలించటానికి 'ధర్మశాస్త'ను ప్రతిష్ఠచేసి, ఆలయాలను నిర్మించి నట్లు మలయాళంలోని పురాణాలు చెప్తున్నాయి. 'అయ్యప్ప'కున్న పదునెనిమిది ఆలయాలలో శబరి మలయే ముఖ్యమైనది.

శబరిమలకు వెళ్లే యాత్రికులు కొచ్చిన్ మార్గంగా పునలూర్‌కు వెళ్లి, అక్కడినుంచి 'ఎరుమేలి' చేరుకుంటారు. ఎరుమేలినుండే శబరి మలకు ఎనిమిది మార్గాలున్నాయి. భక్తులు అక్కడ వున్న 'పంపానది'లో స్నానంచేసి, 'హాళకాయం' అనే ప్రదేశాన్నుండి తప్పనిసరిగా ఐదుమైళ్లు నడిచి 'శబరిగిరి' చేరుతారు. నడిచివెళ్లేవారు 'ఎరుమేలి' నుండి 41 మైళ్లు అటవీ ప్రాంతంగుండా ప్రయాణంచేసి 'అయ్యప్ప' సన్నిధికి వస్తారు.

ఈ పుణ్యస్థలానికి వెళ్లడానికీ, 'అయ్యప్ప' దర్శనం చేసుకొన -నికీ కొన్ని ముఖ్యమైన వ్రతాలు, నియమనిష్ఠలూ పాటించాలి. భక్తులు, ఒక గురువు మూలంగా అయ్యప్ప ముద్ర వున్న రుద్రాక్ష మాలను ధరించి వ్రతారంభం చేస్తారు. ఇలా ఒక మండలం దినాలు అంటే 41 రోజులు వ్రతాచరణచేసి, తర్వాత హరిహరపుత్రుణ్ణి దర్శించడం భక్తుల సంప్రదాయం. 'అయ్యప్ప'ను గురించి కథలూ, గాథలూ -గొప్ప చరిత్రావున్నది. కలియుగంలో ప్రత్యక్షదైవంగా ఇతణ్ణి దక్షిణాదిన పూజిస్తున్నారు.

శబరిమలకు వెళ్లడం మామూలు దేవాలయాలకు వెళ్లేటట్లుకాదట! అద్వైత సిద్ధాంతం ప్రకారం జీవాత్మ పరమాత్మలను ఏకంచేస్తూ 'శబరి సంగమం'గా ఈ యాత్రను వివరిస్తారు అయ్యప్ప భక్తులు. అందువల్లనే, నీలమేఘశ్యాముడని వర్ణింపబడుతున్న ఆ పరమాత్మలో లీనం అవడంకోసం శబరిగిరి యాత్రికులు నలుపురంగు దీక్షావస్త్రాలు ధరిస్తారు. భక్తులు 'ధర్మశాస్త' దర్శనార్థం అటవీ ప్రాంతంగుండా ప్రయాణించే టప్పుడు, క్రూరమృగాలు వారిదరికి రాకుండా ఈ నలుపురంగు దుస్తులు పనికివస్తున్నాయి. ఇది మరొక కారణం.

"భూతనాథ సదానంద
సర్వభూత దయాపర!
రక్ష రక్ష మహాబాహో
శాస్త్రే తుభ్యం నమోన్నమః!!"

ఏడులక్షలకుపైగా భక్తులు హరిహరపుత్రుణ్ణి సందర్శించడానికి సంక్రాంతి వేళకు శబరిమల చేరుకుంటారు. కొండ యెక్కిన పిదప అయ్యప్ప సన్నిధానంలో పదునెనిమిది మెట్లపైన హరిహర పుత్రుడి విగ్రహం ఉంటుంది. తాము తెచ్చిన ఆవునేతితో నంబూద్రి పూజారులచే అభిషేకం చేయిస్తారు అయ్యప్ప భక్తులు.

సాయంకాలమయేసరికి భక్తులందరికళ్లూ శబరిమలకు ఈశాన్యంవైపు కొండలమీదుగా వున్న ఆకాశంపై కేంద్రీకరింపబడివుంటాయి. సంక్రాంతి రోజు సాయంత్రం 6—30 గంటలనుండి దాదాపు 20 నిముషాలసేపు దీపంలాగా వెలుగుతూ ఆకాశంలో ఒక 'జ్యోతి కనబడుతుంది. ఈ వెలుగునే 'మకరజ్యోతి', 'కాంతిమలై జ్యోతి'అని పేర్కొంటారు. ఇది ఈ క్షేత్ర విశేషం.

అయ్యప్ప వాహనం పులి. ఇతనిని దర్శించిన వారికి సమస్త కష్టాలూ నశించి, రోగములను — చెవిటి, మూగ వారికి— విముక్తి కల్గుతోందట!

ఉభయ పక్షాలు

డా. సి. నారాయణరెడ్డి

1

చుక్కలు నా కను పాపల్లో
చోటు చేసుకున్నాయి
మేఘాలు నా కళ్లల్లో
రాగాలు వర్షిస్తున్నాయి
శరత్తులూ
పూర్ణకౌముదీ సరిత్తులూ
హిమంలా ఘనీభవించుకొని
ఒక్కొక్క రేకుగా విప్పారుకుని
నా పెదవుల మీద పారాడుతున్నాయి
నవ్వుల నురగలుగా.
ఆ నురగలను నవ్వించే తరగలుగా,
తారలకూ నీరదాలకూ
శారద చంద్రికా పరాగాలకూ
ఎందుకో నేనంటే ఆప్యాయత
ఎందుకో నాపై ఆత్మీయత

2

కత్తులు నా ఉక్కుచేతులతో
పొత్తు కలుపుతున్నాయి.
నిప్పులు నా ఉద్రేకాలతో
నేస్తం కడుతున్నాయి.
పేలే శతఘ్నులూ
పీడిత జన హృత్కానన దవాగ్నులూ
నగ్నంగా తాండవించి
నలుదిక్కులా విక్రమించి
నా పిడికిట్లో పడగెత్తుతున్నాయి
ప్రళయ నాదాలుగా
ఆ నాదాలు సృష్టించే సామ్యవాదాలుగా
కత్తులూ దవాగ్నులూ
కరాళ జ్వాలలుమిసే శతఘ్నులూ
ఎందుకో నేనంటే పదునెక్కుతాయి
ఎందుకో నాలో రక్తాక్షరాలుచెక్కుతాయి

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

వెనుకాడని వ్యక్తి వెంగళరావు :

ముఖ్యమంత్రి కాగానే, రాష్ట్రమంతా పర్యటించి, వెళ్ళిన ప్రతిచోట గట్టిమనిషి, మన మనిషి, వెనుకాడని మనిషి అని పేర్పొంది, ఒక్క కలంపోటుతో ఇటు ఆహార సంఘాలను, అటు ఎన్‌జీవోల కరువు కష్టాలను తొలగించి "ఇంతకాలానికి కొంతయినా చేయగలవాడు ముఖ్యమంత్రి అయ్యాడు విశ్వసించవచ్చు" అనే నమ్మకం ఆంధ్రావళికి కల్పించి రాష్ట్ర రాజధానికి తిరిగి వచ్చిన శ్రీ జలగం వెంగళరావును సన్మాన పరంపర ఎదుర్కొనడంలో ఆశ్చర్యమేమీలేదు ఆయన ప్రజల, ముఖ్యంగా మేధావుల సహకారం కోరడం, వారు హామీ ఇవ్వడం అంతకన్నా అబ్బురం కాదు అబ్బురమంతా, అంత త్వరగా ఆలోచన, అంత త్వరగా నిర్ణయం, దాని అమలు ఎలా జరుగుతున్నాయా అన్నదే ఏమైనా శ్రీ వెంగళరావు డిసెంబర్ 28న న్యాయవాదులు జరిపిన సన్మాన సభలో ప్రకటించినట్లు, మేధావులు రాష్ట్ర సమగ్రతను రక్షించడంలోను, రాష్ట్ర చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభించడంలోను సహకరించవలసిందని కోరడం ఎంత ఉచితంగా ఉంది ఈ సహకారానికి కూడా మరొక పటిష్ట ప్రణాళికను ప్రతివారూ సానుకూలంగా అనుసరించవలసి వుంటుంది

శాంత క్రిస్మస్ :

సంవత్సరం క్రితం క్రిస్మస్‌ను తలచుకొన్నప్పుడు గుండె ఆగిపోతుంది ఒకే అల్లర్లు, అల్లర్లు ఈసారి ప్రశాంతంగావుంది మంత్రి శ్రీదేవానందరావు క్రిస్మస్ సందేశంలో అన్నట్లు ప్రజా ప్రభుత్వం నెలకొనడంతో క్రిస్మస్ ప్రశాంతి సద్భావాలు తెచ్చిందనడం నిజం 'క్రీస్తు అంటే నాకు అపార భక్తి' అని గాంధీజీ అనడం, ఆయన మానవ జాతికి చేసిన మహాసేవను బట్టే గనుక ప్రతివారూ క్రీస్తుప్రభు శాంతిదూత మనస్తత్వంతో లోకకల్యాణానికి పాటుపడాలని మోస్ట్ రెవరెండ్ ఆర్చిబిషప్ శ్రీ అరులప్ప అన్న వాక్యాలు క్రైస్తవేతరులు పాటించదగినవే

మొమెంట్స్ అండ్ ఎటర్నిటీస్ :

వివేకవర్ధని కళాశాల ఆంగ్లోపన్యాసకుడు శ్రీ మల్లిక్ రచించిన ఆంగ్ల కవితా సంకలనం — "మొమెంట్స్ అండ్ ఎటర్నిటీస్" ఆవిష్కరణోత్సవం డిసెంబర్ 22 బృందావన్ హోటల్ రహాస్ గార్డెన్స్‌లో జరిగినప్పుడు, భావుకతతో తొణికిసలాడే తెలుగువాని ప్రతిభ గుడిగుడి గుంచంగా తెలుగునాడు పరిధిలోనే ఉండక ఆంగ్లంలో రెక్కలార్చి విహరించడం తప్పదనిపించింది ఇష్టత ఎంచిన శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ అన్నట్లు తెలుగు వారి భావన ప్రబంధ రాక్షసుల కబంధ హస్తాల నుంచి విడివడాలి సంకలనాన్ని ఆవిష్కరించిన డాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తి, వివేకవర్ధని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రావు, డాక్టర్ ఆరిపిరాల విశ్వం, జ్వాలాముఖి, శ్రీ కమల్‌ప్రసాద్‌కమల్ శ్రీ కె శివారెడ్డి, జి ఎస్ శర్మ మొదలయినవారు అన్నట్లు శ్రీ మల్లిక్ సహజభావుకుడు, తెలుగువారి ప్రతిభకు కవితా రూపమిచ్చి తెలుగ జాతి మన్నన తెస్తాడనే నమ్మవచ్చు శ్రీ మల్లిక్ స్వామ్యా కాడ్ సారీ, డాలర్‌గాడ్ మొదలయిన ఖండికలను వినిపించారు, వాటికి శ్రీ దేవిప్రియ తెనుగు అనువాదాలను శ్రీ కె శివారెడ్డి పఠించారు తెలుగుపై ఆంగ్ల ప్రభావం గురించి ఎన్నో పరిశోధన సిద్ధాంత వ్యాసాలు వస్తున్నాయిగదా, అలాగే తెలుగువారు వ్రాసిన ఆంగ్ల కవిత్వంపై ఏ కె శివారెడ్డో, లక్ష్మణమూర్తి వంటివారో సిద్ధాంత వ్యాసాలు వ్రాసి డాక్టరేట్ పొందరాదూ, విశ్వవిద్యాలయాలు ప్రోత్సహించరాదూ ? — అనిపించింది

ఆంధ్రా బ్యాంకి స్వర్ణోత్సవం :

ఏదైనా పుట్టలో పుట్టి పుట్టలో నూడి పోవటమే సంప్రదాయమయిన తెలుగు దేశంలో ఏ సంస్థ అయినా యాభై ఏళ్ళు నడిచి స్వర్ణోత్సవం జరుపుకొన్నదంటే నామటుకు నాకు ఎడకొండని అబ్బురం అలాంటి అబ్బురమే ఆంధ్రా బ్యాంకి డిసెంబరు 28న స్వర్ణోత్సవం జరపుకొనడం, నిజాం కళాశాల ఆవరణలో జరిగిన ఈ ఉత్సవాన్ని రాష్ట్రపతి శ్రీ వి వి గిరి ప్రారంభిస్తూ, ఈ బ్యాంకితో కాక పెక్కు సంస్థల ప్రారంభానికి మూలకారకులైన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ప్రశంసించడం, ఆయన చిత్రపటం ఆవిష్కరించడం ఎంతో సముచితంగా వుంది ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి, అధ్యక్షత వహించిన కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, బ్యాంకి కార్యకలాపాలు ప్రశంసించారు. బ్యాంకి చైర్మన్ శ్రీ కె కె నారాయణ్ బ్యాంకి చరిత్ర వివరించారు. దీనికి 305 శాఖా కార్యాలయాలున్నాయి. మొత్తం 3000 మంది ఉద్యోగులున్నారు.

భారత్ గుణవర్ధక్ సంస్థ :


అదో! అటక్కి టోపీ పెట్టుకొని, వెలిసిపోయిన పూదారంగు కోటు తొడుక్కొని, ఎగుడుదిగుడు దోవతి కుచ్చులతో, రాంబాణం నమూనాలో, వచ్చిపోయే బస్సులు, కారులు కూడ లెక్కచేయకుండా నడిచివెళ్ళుతున్నారే, ఆయనే మహబూబ్ నారాయన్ ఆంధ్రప్రదేశ్ గర్వించదగిన గొప్ప సంస్థ భారత్ గుణవర్ధక్ సంస్థకు ప్రధాన కార్యదర్శి ఆ సంస్థ బాగోగులే తనవై, మరోక ప్రపంచమే కాబట్టినట్టు కార్యదీక్షితుడైన మహా ప్రజాసేవకుడు "భారత్ గుణవర్ధక్ సంస్థ వంటిది మన దేశంలో ఎక్కడైనా చూపండి, ప్రపంచంలోని అన్నిభాషల డిక్షనరీలు ఇక్కడ వున్నాయి భాషాశాస్త్రంలో, సాహిత్యంలో పరిశోధన జరుపదలచినవారికి నిరంతరం మా స్వాగతం" అంటాడులాయన. శ్రీ మహబూబ్‌నారాయన్ చిన్ననాటినుంచి ప్రజా సేవకుడు, రామానందతీర్థ, దిగంబర్‌రావు బిందు వంటి నాయకులతో పని చేసినాడు ఉస్మానియా విశ్వవిద్యాలయం తొలిబట్టు పెట్టు భద్రుడు నిజాం ప్రభుత్వంలో పని చేయడానికి వచ్చి, తెలుగుదేశమే స్వదేశంగా స్థిరపడిపోయిన కాయస్థ మహారాజాల

(55 వ పేజీ చూడండి)

'పెరియార్'



ద్రవిడకళగం నాయకుడు హేతువాద ప్రవక్తగా పేర్గాంచిన శ్రీ ఇ వి రామస్వామినాయకర్ తన 94వ ఏట వేలూరు క్రైస్తవ వైద్యశాలలో డిసెంబరు 24న కాలధర్మంచెందారు 1937లో మొదటిసారి ఆయన "తమిళనాడు తమిళ లరే" అన్న నినాదాన్ని లేవదీశారు ఈ ఏడాది రిపబ్లిక్‌డే నాడు తిరిగి స్వతంత్ర తమిళనాడు ఉద్యమాన్ని లేవదీయాగలమని ఆయన ప్రకటించి ఉన్నారు కాని కాలం కాటు వేసింది లక్షలాది ప్రజలు ఆయనకు కన్నీటిధారలతో మద్రాసులో అంతిమ వీడ్కోలు యిచ్చారు "పెరియార్" అనగా "మహా వ్యక్తి"గా పిలువబడే ఈయన తన 70వ ఏట తనకన్నా 40 సం లు చిన్నదైన మణిఅమ్మను వివాహమాడారు ఆ వివాహం జరగక పోతే డి ఎం కె, డి కె అనే రెండు పార్టీలుండక పోవేమోనని ఎరిశీ కుంటుంటారు డి ఎం కె, అన్నా డి ఎం కె పార్టీలు రెండూ పెరియార్ స్మృతికి సంతాప సూచకంగా 10 రోజులు తమ పతాకాలను సగ నికి దింపివుంచాయి అంతే గాక తమిళనాడు ప్రభుత్వం సంతాప దినం శలవు దినం ప్రకటించింది



అంతరాలు

— వి.వి. నరసమ్మ —

పోస్టుమాన్ రాక గమనించిన లలిత, తన కెక్కడి నుండయినా వుత్తరం వస్తే బాగుండు ననుకుంది. ఇంతలోనే పోస్టుమాన్ ఆమె ఇన్విజిలేటరుగా వున్న గది వద్దకే వచ్చాడు. ప్రాణాలు లేచివచ్చినట్లు భావించిన లలిత ఆశగా చూసింది ఆతనివంక.

'సింగరయ్యకొ వాలండీ యం ఓ వచ్చింది' అన్నమాట చెవినిబడగానే నిట్టూర్పు విడిచింది. సింగరయ్య వంకజూచి తల వూపింది బయటకు వచ్చేందుకు లనుమతిస్తూ.

ఉత్తరాలు వ్రాయటమంటే మహాబద్ధకం లలితకు. ఎంతో ప్రాణం మీదికొస్తేగాని వ్రాయదు. మహా అయితే సంవత్సరానికి ఐదారు వుత్తరాలేమైనా వ్రాస్తుందేమో.

చదువుకునే రోజుల్లో లలిత ఎంతో కలివిడిగా, వుల్లాసంగా వుండేది. స్నేహశీలి అనిపించుకునేది. ఇరవయ్యేళ్ల ప్రాయంతో డిగ్రీ పుచ్చుకోబోతున్న లలిత, హాస్టలులో మెలగేతీరు, ఎలిమెంటరీ స్కూలులో చదువుకునే చిన్నారిపాపల చిలిపిచేష్టలను స్ఫురణకు తెస్తుండేది. చదువు ముగించిన తొలి రోజుల్లో చాలమంది సహ విద్యార్థినుల నుండి వుత్తరాలొస్తుండేవి.

వుత్తరం వచ్చినప్పుడల్లా, రేపే జవాబు వ్రాయాలనుకునేది. అంతే రోజూ రేపే. అందుకే ఆమెకు వుత్తరాలు రావడం క్రమక్రమంగా తగ్గిపోయింది. అప్పుడప్పుడు తండ్రీ, తోబుట్టువులూ వ్రాసేవితప్ప మరెచ్చటి నుండీ వుత్తరం రానేరావటంలేదు.

తానెవరికీ వుత్తరం వ్రాయకపోయినా, తాను మాత్రం వెన్నెలకోసం చకోరంలా వుత్తరాల కొరకెదురు చూస్తుండేది.

పరీక్ష రెండున్నర గంటలు—ఎంతో విసుగనిపిస్తోంది. పాఠాలు జరిగేటప్పుడయితే కాలం యిట్టే గడచిపోతుంది. కాలుకొద్దీ తిరిగి ఆడుకునే పసివాణ్ణి గిరిగీసి కూర్చోమంటే ఎంతగా విలవిల లాడిపోతాడో, అంతగానూ అవస్థపడాలి ఇన్విజిలేటరు పనిలో!

టైమ్ పూర్తవకముందే ఆ గదిలోని పిల్లలంతా వ్రాయటం పూర్తిచేసి పేపర్లిచ్చేసి వెళ్లిపోయారు. బ్రతుకుజీవుడా అనుకుంటూ, ఆ పేపర్లన్నిటినీ ఆఫీసు గదిలో వొప్పగించి వెయిటింగ్ రూమ్‌లో కెళ్లింది లలిత. టేబుల్ సొరుగులో వున్న వారపత్రిక తీసి తిరగేయ నారంభించింది. ఇంతలో, రవి హడావుడిగా వచ్చాడు. ఒక ఇన్‌లాండు కవరు లలిత చేతికిచ్చి పరీక్ష హాలులో పని వున్నదంటూ అంత హడావుడిగానూ వెళ్లిపోయాడు.

వుత్తరం చూసిన లలిత ముఖం, వేరుశనగ నూనె ధర ఒక్కసారిగా కిలో నాలుగు

రూపాయలకు తగ్గిందంటే కలిగేంత ఆనందంతో వెలిగిపోయింది విప్పి చదవటం ప్రారంభించింది ఉత్తరం చివరి కొచ్చేసరికి ఆమె ముఖంపై చిరునవ్వు క్రమంగా మాయమై పోయింది ఒక విధమైన గాంభీర్యం ఆవహించింది

ఉత్తరం చదవటం ముగించి భారంగా నిస్వశించింది లలిత ఆలోచనా తరంగాల్లో మున్కలైంది

*   *   *

ఎదురుగా కూర్చున్న లలిత, మౌనంగా టీ త్రాగుతుంటే, విడ్డూరంగా తోచింది రవికి

చక్కని సంధ్యా సమయం కార్తీకమాసపు నులిచలి చంద్రకాంత పుష్పాల సోయగాలను తిలకిస్తూ, వుల్లాసంగా కబుర్లు జెబుతూ టీ చప్పరించే లలిత, అలా మౌనంగా వుండటం చూస్తున్న రవికి ఏమీ పాలుబోలేదు

'ఏమిటే, ముఖం అలా జేవురించింది—! కందిరీగలు కుట్టినట్లుగా? కాఫీ పట్టుకుంటే ఏ కుర్రకుంకయినా ఎదురు తిరిగాడా ఏమిటి?' నవ్వుతూ ప్రశ్నించాడు రవి

"అబ్బే ! అదేంలేదు నేనెలా వున్నాను ? మామూలుగానే ఉన్నానుగా ! ఆ కప్పు యిలా యివ్వండి లోపల బెట్టొస్తా" అని రెండు కప్పులూ తీసుకొని లోపలి కెళ్ళింది

లలిత స్తబ్ధతకు కారణ మేమిటో, ఎంతకూ అంతు బట్టలేదు రవికి 'స్కూలు నుంచి వచ్చినప్పటినుండి అలానే వుంది ఏమైందో మరి ? వాళ్ల నాన్నగారి దగ్గర నుండి వుత్తర మొచ్చింది అందులో మాత్ర మేముంది ?—సంక్రాంతి సెలవులకు తమను రమ్మని ఆహ్వానం తప్ప తామెలాగూ, ఈ సెలవులకు వెళ్లొద్దామనే అనుకుంటు న్నారు పిల్లలూ గొడవ పెడుతున్నారు— అమ్మమ్మగారింటికి పోదామంటూ మరిం దుకో ఈ మౌనముద్ర', అని మధన పడుతున్నాడు రవి

ఇంతకూ ఏమై వుంటుందనుకుంటూ స్కూలువైపుకు దారి దీశాడు

*   *   *

వంట జేస్తోందన్న మాటేగాని లలిత బుర్రలో ఆలోచనలు తేనెపట్టు చుట్టూ ఈగల్లా ముసురుకున్నాయి

చిక్కుడు పందిరి క్రింద రాలిన గొంగళి పురుగును పడకకుర్చీ కర్రతో చంపి ఆక్కడను వంటింట్లోకి తీసుకొచ్చి, "అమ్మా, బాము, బామూ, కరుత్తుంది" అంటూ పనికి అడ్డం వచ్చిన బిందు వీపుమీద ఒకటి వడ్డించింది ఇది చూచిన శ్యామ్ తల్లి దరిదాపుల్లోకి రాకుండా ఆటల్లో లీనమైపోయాడు లలిత మనస్సంతా చికాకుగా వుంది

వంట పూర్తిచేసి, పిల్లలకు స్నానాలు ముగించి, తానూ స్నానం జేసింది పిల్లలకు అన్నం తినిపించింది

బడినుండి యింటికొచ్చిన రవి, ముందుగా మంచినీళ్ల నెపంతో వంటింట్లో దూరి లలిత ముఖంవంక జూచాడు, మూడ్ మారిందేమో నని 'అబ్బే ! లాభంలేదు' అనుకొని మంచి నీళ్లతోనే బయటకొచ్చి స్నానాని కుపక్ర మించాడు

'ప్రతిరోజూ, మహా మీరే స్నానానికి నీళ్ళు తోడుకుంటున్నట్లు ఎందుకు వేషాలు ! నేనే బయట పెడతాను పదండి' కొంచెం ప్రసన్న

తుషార క్రీడ

దివినుండి అవనికి
అవతరించిన హిమ యవనిక
జగన్నాటక రంగంపై
జరిగే వింత ఏకాంకిక

బాలసూర్య కిరణాలను,
ప్రథమ సంధ్యా చరణాలను
అర్థ నిమీలిత నయనాలకు
అద్దుకుంటూ వచ్చిన హిమకామిని
పైన మాత్రమే కడు చల్లన,
లోన విరహాగ్నివలె వెచ్చన

ఈ హేమంత సీమంతినీ
సీమంతంలో
సంక్రాంతి సిందూర రేఖతీర్చి,
సిగలో అంగార మందార
మంజరిని కూర్చి,
చల్లదనంతో వెచ్చదనం వుందని
యెల్లరికీ తెలిపే రీతిని
కావ్య వీణాతంత్రులనుండి
క్రాంతి వహ్ని కురిపించి
శీతవాత ప్రకటానికి
కోతపడే హృదయానికి
అంగార ధావిక అందిస్తా
ఆనంద గీతిక వినిపిస్తా !

మంచు కుక్క కాటుకు
మనిషి చచ్చి పోవడమా !
సీతువు తీతువు కూతకు
జీవకోటి జడియడమా !

హిమవత్ పర్వతాన్ని
అగ్ని పర్వతం చేయగల
మహిమ నాలో వుండగా
చైతన్యాన్ని జడం కానిస్తానా !

నేనే భోగిమంటను ;
నేనే మాతావతా జ్వాలయంలో
అనుక్షణం మ్రోగే
కవోష్ణ కవితా ఘంటను ;

ఈ ఘంటారావం వినబడినంతదూరం
కట్ట బట్టలేని, ఉండ ఇల్లులేని
కటిక దరిద్ర మానవులను
చలి దాడికి చావను ;

పాటి మనిషిని ప్రతిఘటించుకోలేని
దమ్ము మనిషి ప్రతికి యుండును ?

ఈ తుషార యవనికను చించి
కృశాను కీలికగా రగిలించి
వణవణ వణికే అవ్వను
గజగజలాడే గువ్వను
రోగిని
బైరాగిని
నిరుపేదరాలిని
విశ్వశ్రామిక జనాళిని
కాపాడు కుంటాను
క్రాంతి గీతి పాడుకుంటాను

'అంతరాలు

వదన యవుతూ పలికింది లలిత

రవి ప్రక్కకు తప్పుకున్నాడు

ఏమైనా భోజన సమయంలో సయితం లలిత 'ఆ ఊఁ—' తప్ప పెద్దగా ఏమీ మాట్లాడలేదు అలా మౌనవ్రతం సాగించడం రవికి చిరాకు కలుగజేస్తోంది

'ఈ రోజు స్కూలునుండి వచ్చిన దగ్గర నుండి చూస్తున్నా, ఏమిటో, పుట్టిమునిగి పోయినట్లు, ముఖాన ఓ నవ్వూ లేదు, నోటి నుండి మాటాలేదు ఇంతకూ ఏమి జరిగిందని? నీ ఈ చిరాకూ, పరాకూ నామీద కాదు గదా!' మంచం మీద మేను వాలుస్తూ అన్నాడు రవి

"అబ్బే మీ మీద చిరాకు పడటం • మినహా నాకు పనేముంది! చీటికి మాటికి చిరాకు పడుతుంటే భరించే పరమ శాంత మూర్తులైతిరి!" అన్నది లలిత రవి ప్రక్కనే మంచంమీద కూర్చుంటూ

కొంచెం సేపు ఆగి, "ఏమండీ, సెలవులకు తప్పక వైజాగ్ వెళదామంటారా?" అని అడిగింది మళ్లీ

"ఓహో, ఇది మరీ బాగుంది! సెలవులింకా నెలరోజులున్నాయన్నప్పటినుండీ నువ్వేమొదలు బెట్టావు—ఈ సెలవులకు తప్పక వైజాగ్ వెళ్దామంటూ, తిరుమంత్రంలా పఠించావు పైగా పిల్లలను కూడా, అమమ్మ గారింటికి వెళ్దాం, రోజూ బీచ్‌కి పోదాం—అంటూ ఒకటే పూరించేశావు ఇప్పుడేమో నా కోసరం వస్తున్నట్టు మాట్లాడుతున్నావు! అందుకే అన్నారు 'క్షణ క్షణముల్ జవరాండ్ర చిత్తముల్' అని

'అబ్బ! మీకెప్పుడూ వేళాకోళమే నేను సీరియస్‌గా అడుగుతున్నాను వైజాగ్ వెళ్ళాల్సిందేనా?" నుదురు చిట్లిస్తూ పలికింది లలిత మరలా

"ఇప్పుడు హఠాత్తుగా ఏమయిందట! వెళ్దామా, వద్దా అన్న మీమాంస ఎందుకు తలెత్తినట్లు? సెలవులకు రమ్మని అమ్మమరీ మరీ కోరినట్లు వ్రాయమంది అనేగదా మీనాన్న వుత్తరంలో వ్రాశారు"

"అదికాదు నా బాధ, ఈ సెలవులకే మా అక్క, బావా, పిల్లలూ కూడా వైజాగ్ వస్తారట' సాలోచనగా మధ్యలోనే ఆగి పోయింది లలిత

"వాళ్ళూ వస్తే అందరం సరదాగా గడిపే

అంతరాలు

యెచ్చుగా! నీ బుర్రలోకి విడ్డూరపు ఆలోచన లొస్తుంటాయి! పిల్లలను వెలరోజులనుండి పూరిస్తూ వచ్చావు ఇప్పుడేమో ఏమిటో అంటున్నావు' అంటూ విసుగుకున్నాడు రవి

"సరేలెండి, అలాగే వెళ్దాం" అని అన్నదే గాని, లలితలో ఏదో సుభావం నిరుత్సాహం .. కొంచెం సేపలాగే కూర్చుంది, ప్రక్కనే మెమ్మదిగా చోటుజేసుకుని దుప్పటిమీదికి లాగుకొంది

*　*　*

సంక్రాంతి యింకా వారం రోజులుందనగా రవి, లలిత, పిల్లలూ వైజాగ్ చేరారు అప్పటికే లలిత అక్క హేమ, అమె పిల్లలూ వచ్చివున్నారు అంతా సందడిగా వుంది.

*　*　*

తాతయ్య గారింటివద్ద, ఎంచక్కా ఎప్పుడేది కావాలంటే అది చేసిపెట్టే అమ్మమ్మ, ఆడుకునేందుకు పెద్దమ్మగారి పిల్లలు, రోజూ సాయంకాలం బీచ్ షికార్లు— బిందూ, శ్యామ్‌లకు పట్టపగ్గాలు లేకుండా వున్నాయి సెలవులను పిల్లలావిధంగా ఆనందంగా అనుభవిస్తూవుంటే రవికి ఎంతో తృప్తిగా వుంది

కూతుళ్ళు, అల్లుళ్ళూ, మనవళ్ళూ అందరూ కిలకిలమంటూ, యింట తిరుగాడుతుంటే ఎంతో ముచ్చటగా మురిసి పోయారు కనకమ్మ, చలపతిరావు గార్లు రోజులట్టే గడిచి పోయాయి

తల్లీ కూతుళ్లు రోజూ ఏదో చోటికి వెళ్లి వచ్చే కార్యక్రమంతో తీరిక లేకుండావున్నారు

చలపతిరావుగారు ఇంజనీరుగా బాగా సంపాదించుతూన్న రోజుల్లో హేమ పెళ్లి జేశాడు ఆయన భార్య కనకమ్మకు కూడా పెద్దమ్మాయన్నా, వాళ్ల సిరిసంపదలన్నా ఎంతో యిష్టం హేమా వాళ్లది బాగా కలిగిన సంసారం బస్తీలో పెద్దమేడ, మంచి వ్యాపార కూడలి స్థలంలో అద్దెకిచ్చే కొట్లు, బంగారం వ్యాపారం

తన పెద్ద కూతురు ఆస్తిపాస్తులనూ, వాళ్ల సంపాదనను అందరూ గుర్తించాలని కనకమ్మకు ఒకటే ఆరాటం అన్నప్పుడల్లా రారుగదా, అంటూ, తమకు తెలిసిన వారి యిండ్లకు, బంధువుల యిండ్లకూ ఎడతెరిపి లేని కార్యక్రమం ఏర్పాటుజేసింది.

ఎవరింటికెళ్లినా, హేమ రవ్వలదుద్దులు, మెడలో రవ్వలనెక్లేసు, పెద్ద పెద్ద జరీ అంచుల పట్టు చీరలూ – ధరించి వెళ్లేది లలితకు అవన్నీ లేనూలేవు 'అందని ద్రాక్ష పళ్లు పులుపు' అన్న సామెతగా కాక నిజంగానే లలితకు అలాంటి ఆడంబరాల మీద మోజు లేనూలేదు

బంధువుల యిండ్లకూ, పరిచితుల యిండ్లకూ వెళ్లినప్పుడు, అక్కడ వాళ్లంతా అక్క నగలను అదేపనిగా పరికించి చూస్తూ, ఆమె అత్తమామలను గురించి, వారి ఆస్తి, అంతస్తులను గురించీ అదేపనిగా మాట్లాడుతూవుంటే, లలితకేమిటో ఒకటే చీమలు, జెర్రులు ప్రాకినట్లుండేది అక్కడ, తన వునికినే గమనించనట్లు వాళ్లు ప్రవర్తిస్తుండటంతో అభిమానం తెచ్చిన ఆవేదనకు గురయ్యేది ఇక, కనకమ్మ! పెద్ద కూతురు సంసారాన్ని గురించి, చిలవలు పలవలుగా వర్ణించి చెప్పేది వాళ్లతోకలిసి ఎక్కడికయినా వెళ్లాలంటే, ఎంతో బాధగావుండేది. రానంటే బాగుండదని అలాగే వెళ్లివస్తుండేది.

కనకమ్మగారి క్లబ్‌ఫ్రెండ్ ఒకామె ఆరోజున వారింటికి చూడవచ్చింది ఆమె రాకకు సన్నాహంగా కనకమ్మ ఒకటే హడావుడి చేసింది వియ్యాలవారు పెళ్లిచూపుల కొస్తున్నట్లుగా యిల్లంతా సర్ది వేసింది

అయినా, ఇద్దరు కూతుళ్ల పిల్లలూ అంతా చిన్నవాళ్లే ఎంత సర్దినా ఎక్కడివక్కడ వుంచుతారా? ఫ్లవర్ వాజ్ లో పూలొకరు లాగేస్తే, టేబిల్‌క్లాత్ లాగేయటమింకొకరి వంతయింది కనకమ్మ కంఠశోష తప్ప, పిల్లలు తమపని మానలేదు

"లలితా, నీపిల్లల కసలు బొత్తిగా భయం లేదే, ఎంతవాగినా లెక్కేమిటన్నట్లుంటారు" విసుగ్గా అన్నది కనకమ్మ

ఎవరు అల్లరి జేసినా, తల్లి తన బిడ్డలనే విదిలించటం, ఉదయం నుండి గమనిస్తూనే వుంది లలిత పిల్లల్ని కోపపడడం తప్పనీ కాదు అమ్మమ్మకామాత్రం అధికారం లేదనీ కాదు పిల్లలను కోపపడడం దగ్గర కూడా ఆస్తి, అంతస్తును పాటించటమేనా? లలిత హృదయం ఆవిధంగా బాధగా మూల్గింది తల్లి ఏమన్నా సరే మౌనంగానే వూరుకుంది

ఆ అతిథి రానూవచ్చింది, పెద్దకూతురి దగాసట్రా గురించి కనకమ్మ వర్ణనమూవిన్నది. అయితేనేం,ముద్దబంతి పూవులావున్న బిందుని

దగ్గరకు దీసుకుని, 'ఎవరిపాప'అని అడిగింది

'అది మా లలిత కూతురు హేమపిల్లలు బయటకు వెళ్లినట్లున్నారు హేమ రెండో కూతురు స్వర్ణ అచ్చం బంగారపు బొమ్మే ఎటు వెళ్లిందో'' చుట్టూ కలయజూస్తూ పలికింది కనకమ్మ

ఇక అక్కడ కూర్చుండలేకపోయింది లలిత ఏదో మిషపై లోపలికెళ్లి కూర్చుంది కొంచెం సేపుండి ఆ వచ్చిన ఆమె వెళ్లిపోయింది

*   *   *

పండుగ రెండు రోజులుంది తరువాత కుదరదని సినిమా ప్రోగ్రాం వేసుకున్నారు

సిరిపురం జంక్షన్‌కొచ్చి ఆటోరిక్షా ఎక్కారు హేమ పిల్లలు ముగ్గురూ, లలిత పిల్లలకంటె పెద్దవాళ్లే, అమ్మమ్మ ఒడిలో నేనంటే నేనని పోటీబడ్డారు—లలిత కూతురు బిందు, హేమ చిన్న కూతురూ, ఎంత సర్ది చెప్పినా ఎవ్వరూ వినిపించుకోలేదు చివరకు కనకమ్మ హేమ కూతుర్నే ఒళ్లో కూర్చో బెట్టుకుని, బిందూను ప్రక్కన కూర్చోమంది దానితో తల్లి ఒడిలో కెళ్లిపోయింది బిందు

తన ప్రాణాల్నెవరో పిండివట్లనిపించింది లలితకు

*   *   *

ఆడంబరంగా వుండే పెద్ద కూతురంటే మొదటినుండీ రవ్వంత పక్షపాతంతోనే వ్యవహరించేది దానికి తగ్గట్లు, లలిత తన మాట వినకుండా బడిపంతుల్ని పెండ్లాడిందని మరీ చిన్నచూపు లేనివాళ్లంటే అంతులేని ఉదాసీన భావం కనకమ్మకు

ఇంజనీరుగా బాగానే సంపాదించాడు చలపతిరావు అయితేనేం, వచ్చింది వచ్చినట్లు కనకమ్మ దర్జాలకే హారతి కర్పూరంలా హరించుకపోయింది పైపై డాబులతో పొంతనలేని అసలు సరుకేమిటో తెలిసిన లలిత పెద్ద పెద్ద కోర్కెలు పెంచుకోనే లేదు తనతోపాటే పనిజేసే మాథమేటిక్సు అసిస్టెంట్ రవిని భర్తగా ఎన్నిక చేసుకుంది కనకమ్మ సణుగుతున్నా, చలపతిరావు మాత్రం ఎంతో సంతోషించాడు మూడు ముళ్లూ వేయించాడు మోయలేని భారాన్ని నెత్తిమీది నుండి దించుకున్నట్లుగా నూపిరి పీల్చు కున్నాడు


*   *   *

ముళ్లమీద కూర్చునట్లుగా గడిపి ఎలాగో సినిమా చూశాననిపించింది లలిత అయితే మనసంతా తల్లి ప్రవర్తన మీదనే! బుర్రలో ఆలోచనలు సుళ్లు దిరుగుతూనే వున్నాయి

'తమ ఆర్థికపరిస్థితి ఎలాంటిదయినా, తామెప్పుడూ తలిదండ్రులను దేనికీ పీడించి ఎరుగరు పైగా, అడపా, దడపా తమ్ముడి చదువుకోసం ఆర్థికంగా తోడ్పాటునే యిస్తున్నారు అయినా, అమ్మకెందుకో తమ మీద చిన్నచూపు రిటైరయ్యాక తలదాచుకునేందుకో యింటినైనా కట్టుకోలేని పరిస్థితి కల్పించింది తన డాబు, దర్పాలతోనే అమ్మ ఇంక ఎప్పటికీ మారదు' ఈ విధమైన ఆలోచనా పరంపరతోనే లలిత బుర్ర వేడెక్కిపోయింది.

సినిమా అయిపోయింది అందరూయింటికి చేరారు ఎంత ప్రయత్నించినా కంటిమీద కునుకు పట్టలేదు లలితకు

'ఏమండీ, నిద్రబోతున్నారా?' అంటూ రవిని లేపింది



'ఊఁ, ఏమిటి?' అని మూలుగుతూ ప్రక్కకు ఒత్తిగిల్లాడు రవి

'పండుగ వెళ్లిన, మరునాడే వెళ్లిపోదాం ఏం?' అన్న లలితతో, 'అలాగేలే, పండుకుని నిద్రపో' చిరాకుగా ధ్వనించింది రవి కంఠం

'మీరు ప్రతి విషయంలోనూ యింతే! ఎంతో తేలికగా కొట్టిపారేస్తారు ఈ సెలవులకు వద్దండీ అంటే వినకుండా ఆ రోజు తయ్యమంటూ బయలుదేరారు!'సణుగుతుంటూ పలికింది లలిత

తాను సర్ది చెప్పకపోతే, లలిత ఇక ఈ రాత్రంతా పిచ్చి పిచ్చి ఆలోచనలతో జాగారమ్ చేస్తుందనుకుని నిద్రమత్తు వదిలించుకున్నాడు రవి

'ఇప్పుడేమయింది? ఏమిటంత అర్జంటు?' అన్నాడు లలితను పరీక్షగా చూస్తూ

''అసలు మీకేమీ తెలియదు నల్లనివన్నీ నీళ్లు—తెల్లనివన్నీ పాలనుకుంటారు పోనీనరీ మింక భరించలేను మా అమ్మ నన్నూ, అక్కనూ తేడాగా చూచినా భరించగలిగాను కాని, పిల్లల మధ్య వ్యత్యాసం చూపుతుంటే మాత్రం భరించటం నా శక్యం కాలేదండీ'' అంటూ వెక్కి వెక్కి ఏడ్వనారంభించింది.

మంచం మీద కూర్చుంది ఆమె నోదార్చటానికి ప్రయత్నించాడు రవి తాము ఈసారి సెలవులకు వైజాగ్ వచ్చినప్పటి నుండీ తన తల్లి వ్యవహరించిన తీరును గూర్చి పూస గ్రుచ్చినట్లు చెప్పింది, పెల్లుబికి వస్తున్న దుఃఖాన్ని దిగమ్రింగుకుంటూ

'పోనోయ్, మరీ యింత సెన్సిటివ్ అయితే ఎలా? నీకు నీ పిల్లలే లోకం అంతరూ వాళ్లనే నెత్తిన పెట్టుకోవాలని నీకుంటుంది ఏమోమరి, మా మగారు మాత్రం 'మా అల్లుడు, మేమేనాడో చేసుకున్న పుణ్యం కొద్దీ దొరికాడు, ఇంతటి యోగ్యులు నూటికొక్కరు కూడా వుండరు' అంటూ కనిపించిన వాళ్లందరి దగ్గిరా, నన్ను యిబ్బంది పెట్టేస్తుంటారు' అన్నాడు రవి

''సర్లెండి, మీకు చెప్పినా అర్థంకాదు. మా అమ్మకు నాపట్ల ప్రేమలేదని నేనటం లేదు అక్కనూ, నన్నూ సమదృష్టితో చూడకుండా, తేడా చూపటాన్నే నేను భరించలేకున్నాను ఇతరులెవరో మనల్ని ఎలాచూచినా లెక్కజేయను కన్నతల్లే యిలా వ్యత్యాసం చూపెడితే భరించటం కష్టంకాదూ?'' అంటూ కళ్లు తుడుచుకుంది లలిత

'సరేలే పడుకో ప్రొద్దుబోయింది. నాకు కళ్లు మంటలు బెడుతున్నాయి' అంటూ తన మంచంమీదికెళ్లిపోయాడు

మరునటిరోజే లలితా వాళ్ల ప్రయాణం.

*   *   *

చలపతిరావు లలితను ప్రక్కగదిలోకి పిలిచి పిచ్చాపాటీ మాట్లాడాడు ఆ తర్వాత నెమ్మదిగా కుటుంబ విషయాలలోకి వచ్చాడు

''తమ్ముడు ఛార్టర్డు అక్కౌంటెంట్ పరీక్షకు ట్రెయినింగ్ అవటానికి అప్రెంటిస్‌గా చేరటానికి ఓవెయ్యి రూపాయిలయినా అవసరమవుతాయి మీరేమయినా సర్దుతారేమోనంటే చేర్పిద్దామని .. ఆలోచిస్తున్నా'' అంటూ నీళ్లు నమిలాడు

'దీనికింత ఆలోచనదేనికి నాన్నా, చేర్పించేసెయ్యండి వెంటనే' అంది లలిత

'అది కాదమ్మా! నువ్వామాటే అంటావని తెలుసు కాని, అడగాలంటే నాకే బాధ—

కూతురి దగ్గర తీసుకోవాల్సొచ్చిందే అని మీ అమ్మ, ఆఫీసరు భార్యననే అహంకారంతో వ్యవహరించినతీరే నన్నీ పరిస్థితిలో పడేసింది'' అన్నారాయన కళ్లు మూసుకుంటూ

'గతించిన దానికెందుకులేగాని నాన్నా, ఈ

వెయ్యి రూపాయలు అవసరమనే విషయం అమ్మకు తెలుసా ?'అని అడిగింది

'తెలియకపోవటమేమిటి ? తెలియనట్లు

నటిస్తుంది—అంతే ఇప్పటికీ తన ఖర్చులో పైసా తగ్గించుకోదు' బాధగా ధ్వనించింది ఆయన కంఠం

'డబ్బువిషయం అక్కతో ప్రస్తావించమని అమ్మనలహా యివ్వలేదా నాన్నా ?' విషయం తెలుసుకోవాలన్న కుతూహలంతో అడిగింది లలిత

'అక్కని అడగటమే ? అమ్మో యింకా నయం! అదెలా యివ్వగలుగుతుంది ? కాక పోయినా, పెద్దింటి వియ్యాలవారు వాళ్ల దగ్గర మా పరువు పోదూ?'' హేళనంగా నవ్వుతూ అన్నాడాయన

'అక్కే, వూరికే అడిగాను నాన్నా ! మేము వెళ్లగానే వెయ్యి రూపాయలకు డ్రాఫ్టు తీసుకుని పంపిస్తాములే వాడిని చేర్పించి బాగా శ్రద్ధతో కృషిచేసేలా చూడండి చార్టర్డ్ అక్కౌంటెంట్ పరీక్షలో ప్యాసయ్యాడంటే మంచి భవిష్యత్తే వుంటుంది కాని అందులో ప్యాసయ్యే వాళ్లు చాలా తక్కువ శాతం మాత్రమే వున్నట్లు కనిపిస్తోంది చాలావరకు కృషిమీదనే ఆధారపడి వుంటుం దనుకుంటాను ' అని కాస్త నిస్పృహగా అంటుండగా, కనకమ్మ వచ్చి కేకేసింది, పిల్లలకు పాలు త్రాగించటానికని

లలిత లేచి వెళ్లిపోయింది !

* * *

హేమ, లలిత లిరుగు ప్రయాణానికి సిద్ధ మవుతున్నారు కూతుళ్లకు, మనుమలకు, మనుమరాండ్రకు బట్టలు తీసుకుంది కనకమ్మ


'లలితా- ఇదిగో నువ్వీ చీరె తీసుకో, స్కూలుకు కట్టుకుపోవటానికి నీకు ఫుల్ వాయిల్ చీరెలయితేనే బాగుంటాయని ఇది తీసుకున్నానే'

'ఇదిగో యిది హేమకు '

'హేమా, మీ అంతస్తుకు తగ్గట్లు పట్టు చీరెలు పెట్టే వోపికపోయింది ఇప్పటికి ఈ నైలెక్సు చీరె తీసుకో,' అంటూ ఆ చీరె పెద్ద కూతురి చేతి కందించింది

తిరిగి వెళ్లబోతున్న క్షణంలో కూడా లలిత మనస్సు బాధతో మూలిగింది

'ఆర్థిక స్థితిగతులు ఎంతటి అంతరాన్ని సృష్టిస్తాయి! ఒకే రక్తం పంచుకుని పుట్టిన వాళ్లయినా, తల్లి చేతుల్లో నయితం ఎంతటివివక్షతకు గురయ్యేట్లు చేస్తాయి''



డాల్ఫిన్ సమర్పించు

జీవితరంగము

దర్శకత్వం **పి.డి.ప్రసాద్**

నిర్మాత **గుళ్లపల్లి నాగేశ్వరరావు**


సంగీతం **ఎస్.రాజేశ్వరరావు**

రచన: **రాజశ్రీ**

కెమెరా **కె.సుఖదేవ్**

లక్ష్మీ ఫిలింస్

LAKSHMI PUBS



అంగర వెంకట శివప్రసాదరావు

"ఊఁ ... ఊఁ ... తొరగా వెళ్ళి చీర మార్చుకో ... నిక్కుతూ నీల్గుతూ తొమ్మిది గంటల కొస్తే ఏలాగనుకున్నావ్ కస్టమర్లు వచ్చేవేళైంది. నీ దేభ్యం మొహం చూచి గుమ్మంలోంచే వెళ్ళిపోతారు అమ్మా. సీతమ్మతల్లీ కాస్త ఆ అపరకాళికా రూపం మార్చి కాస్తంత బాజుగ్గా తయారవడం నేర్చుకో. ఊఁ ... తొరగావెళ్ళు" చేతిలో వెలిగించిన ఊదొత్తులు వెంకటేశ్వర మూర్తి పటం చుట్టూ తిప్పుతూ అన్నాడు జగన్నాథం

ఆవూళ్ళో జగన్నాధాన్ని ఎరగనివాళ్ళు లేరు షాపు చిన్నదైనా పేరు పెద్దదే. జగన్నాధానికి మంచి బిజినెస్సు వున్నా ఎక్కువమంది 'సేల్సుమన్'ని పెట్టలేదు సీతొక్కర్తే సేల్సుగర్ల్ ...

షాపుకి వెనగ్గా చిన్నగది వుంది గదిలో లువెత్తు అద్దం వుంది అద్దం ముందు త ముందు రోజా దిగిన నైలెక్స్ న్యూమోడల్ చెక్సు సారీ కట్టుకుంటోంది. ట్టు సరిగ్గా కుదరటంలేదు కుచ్చెళ్ళు జారితున్నాయి దానికితోడు 'పదినిముషాలు లస్యం అయ్యేసరికి దండకం వల్లించేడు ళ్ళంట నీళ్ళు తిరిగేయి చీరమీద కన్నీళ్ళ చుక్కలు రాలకుండా జాగ్రత్తపడింది

"అమ్మా తల్లీ కాలేదా నీ షోకింకా .. తెవులు వేగం." బైట్నించి గోల పెట్టేడు జగన్నాధం

ఎక్కడ లోపలికొచ్చేస్తాడో అని భయమేసింది సీతకి గబగబ తెమిలి బైటపడింది

జగన్నాధం ప్రసన్నుడయ్యాడు సీత మ్మాసి కాదు సీత కట్టుకున్న చీరచూసి

'ఈ చీర బావుంది బ్రహ్మాండమైన సేల్సుంటాయి' అని తనలో తనే అనుకున్నాడు అంతే కాని 'ఈ చీరలో నువ్వు బావున్నావన్న' కామెంటులేదు

సేల్సుమన్ సీతని రోజా కళ్లతోటే తాగేస్తుంటారు కస్టమర్లు సరేసరి జగన్నాధం బిజినెస్సు మనిషి సీతకి నెలకి నూర్రూపాయలిస్తాడు షాపులో సీతకి పెద్దగా పనుండదు రెండుమూడు రోజుల కొకసారి షో కేసులో బొమ్మకి చీరకట్టడం ఒకపని — తను రోజూ షాపుకి తన చీరతో వస్తుంది. షాపులో లేటెస్ట్ మాడల్ చీర కట్టుకుంటుంది అది జగన్నాధం ఆర్డర్. మడత నలగకుండా కదులుతున్న బొమ్మలా షాపంతా తిరగాలి కస్టమర్లని ఎట్రాక్ట్ చెయ్యాలి రాత్రి తొమ్మిద్దాటాక ఈ చీరవిప్పి తన చీర కట్టుకుని యింటికెళిపోతుంది

మొదట్లో సీతకి ఎంతో ఆనందంవేసింది ఆశ్చర్యంకూడా వేసింది రానురాను అందులో కష్టం కూడ తెలిసింది తనకన్నా షోకేసులో బొమ్మే నయమనుకుంది కోరికలుండవు కట్టుబొట్లుండవు కష్టాలుండవు

సీతక్కడచేరి ఎన్నో చీరలు కట్టింది కాని ఒక్కటి కూడా తన సొంతానికి కొనుక్కోలేకపోయింది జీతం వంద రూపాయలైనా అందులో కటింగులు కొన్ని మిగిలిన దాంతో యిల్లు గడవాలి

వాయిదా పద్ధతుల మీద వాళ్ళ షాపులోనే ఎంతోమంది చీరలు కొనుక్కొంటారు సీతకా అదృష్టం లేదు

'నీ బోడి జీతానికి చీరొకటా ఎన్నాళ్ళు కడుపు కట్టుకుంటే తీరుతుంది బాకీ' విసురుగా అంటాడు జగన్నాధం

షో కేసులో బొమ్మకి చీర కడుతోంది సీత

'ఇంకా అవలేదా చీ ... ం ..బొమ్మలా వుండి పోయావా ...న్నా ఆ బొమ్మనయిం పైసా ఖర్చులేదు నీలా ప్రతి నెలా జీతం పుచ్చుకోదు' జగన్నాధం దెప్పుతూ అన్నాడో సారి

అవున్నిజమే అనుకుంది సీత

'అటువంటి చీరలు లేవా' సీతనే చూపిస్తూ అడిగిందో వాలుకన్నుల వనజాక్షి

'వాటిలో వేరే రంగులు వున్నాయి ఆ రంగువి అయిపోయాయి' నసుగుతూ అన్నాడు జగన్నాధం

'అదే రంగు కావాలి' వనజాక్షి మంకుపట్టు

'మా తమ్ముడి షాపులో వుండొచ్చు మీరు సాయంత్రం వోసారి యిటు వచ్చినా సరే లేకపోతే డోర్ డెలివరీ చెయ్యమన్నా సరే మీరేదంటే అదే చేస్తాం' వినయంగా చేతులు కట్టుకు నిలబడ్డాడు జగన్నాధం

వనజాక్షి తన అడ్రస్సిచ్చింది చీర డబ్బు కూడా చెల్లించేసేసింది

సీతకి తెలిసినంతమటుకు జగన్నాధానికి తమ్ముళ్లెవరూ లేరు గుమ్మందిగి వెళిపోతున్న వనజాక్షినే చూస్తోంది సీత షాపులో ఎవరూ కస్టమర్లు లేరు

"సీతమ్మతల్లీ వేగరం వెళ్లి ఆచీర విప్పి

(56వ పేజీ చూడండి)

సంక్రాంతి : తెలుగు గుండెల పిలుపు

రచన : జె. విప్లవకుమార్

తెలుగోళ్ల చెల్లెళ్లు
ముంగిళ్ల ముగ్గెట్టి,
గొబ్బిళ్ల సిగలోన
బంతిపూలను జుట్టి
ఎదురెదురు చూచేరు!
కదలి కదలీ రావె
ఓ సంకురాత్రి!

నాతాని గొంతులో
రారాడు నాదాలు
వలి తెలుపు వెలుగులో
నికొలుకు వెదికేను
రాగిణీ! రావేమె!
జాగేల చేసేవె?

రావేమె! రావేమె!
ఓ సంకురాత్రి!

నీ కాలి అందియలు
ఘలు ఘల్లుమని మ్రోగ
మా గుండెలో కోర్కె
మారాకు తొడిగేను
పౌష్యలక్ష్మి! రావె
ధాన్యలక్ష్మిని తేవె
రావేమె! రావేమె!
ఓ సంకురాత్రి!

గ్రుడ్డి వెన్నెలలోన
మూర్ఖుళ్లు సాగేను
మా యింట వరిపంట
మల్లి గోరాడేను
పాలవెల్లి! రావె!
రంగవల్లి పొంగ
రావేమె! రావేమె!
ఓ సంకురాత్రి!

మా గుండె పరచుకొని
ముసిరినా చీకట్లు
భోగి మంటాలోన
భగ్గుమని మండాల
చలికాచుకుందాము
కదలి రావే క్రాంతి!
రావేమె! రావేమె!
ఓ సంకురాత్రి!



ప్రతిబింబాలు

శ్రీపురపు రామచంద్రం

పెద్దకథ



"... ... వచ్చింది బాబూ! —"

మాధవ్ నౌకరు చేతిలోంచి రెండు క... అందుకున్నాడు అందులో ఒకటి గు... లోవుంది కవరుమీది అడ్రస్ ము... కోవలాగ వుంది ఆత్రుతగా కవరు తెరిచాడు గులాబిరంగు కవరులోంచి నీలి రం... తం బయటపడింది అక్షరాల వెం... వ్ కళ్లు పరుగులుతీశాయి

'...

... క్షేమంగా వున్నావని తలుస్తాను ... అమ్మా, నాన్నా, నేనూ బాగానే వు...

... ఆదివారం మెయిల్లో వస్తున్నా ... ఎందుకో నీకు యిప్పుడు చెప్పను మిగి... విషయాలు సమక్షంలోనే

ఉత్తరం సకాలంలో అంది — నీకు రా... స్తే — ఆదివారం మెయిలుకి వచ్చి ... చేసుకో

ఇక ఉంటాను"

— వసంత

తన కళ్లను తానే నమ్మలేనట్లు మళ్లీ మళ్లీ ఉత్తరం చదవసాగాడు మాధవ్ చిట్ట చివరకి ఎలాగో నమ్మకానికి వచ్చాడు

'వసంత వస్తుంది ఐదారురోజులలో'

అలా అనుకునేసరికి అతనికి ఆనందం కలిగింది

హృదయంలో తీయని ఊహలు చెల రేగడం మొదలుపెట్టాయి

ఆశలు హఠాత్తుగా తీవెలు సాచుకో సాగాయి

రెండవ ఉత్తరం తెరవనేలేదు వసంత ఉత్తరంలో పడి సర్వమూ మరచిపోయాడు

వసంత చాలా అందమైన అమ్మాయి

ఎంత అందమైనదంటే — మొట్టమొదట ఆమెను చూడగానే ప్రేమించకుండా వుండ లేకపోయాడు మాధవ్

ఐస్‌క్రీమ్ స్టాల్ దగ్గర ఐన పరిచయం— గ్రీటింగ్స్ పంపుకోడం వరకూ పెరిగింది తరువాత — యిద్దరూ బీచ్‌కీ, షికార్లకీ — సినిమాలకీ తిరిగేవారు అలా యిద్దరూ దగ్గిర దగ్గరయ్యారు

వసంతవి విశాల నేత్రాలు!

ఆమె కనుపాపలలో తన ప్రతిబింబం చూసుకుంటూ — శాశ్వతంగా అలాగే వుండి పోవాలని ఆశలు పెంచుకున్నాడు మాధవ్ వసంత తనని ప్రేమిస్తూందన్న నిండు నమ్మకంలోనే గడిపాడు ఆమె ప్రవర్తన కూడా అతని ఊహలను బలపరిచేటట్లే వుండేది

చిలిపి అల్లరి సినిమాలకి రావడం షికార్లు యివన్నీ ఒక అబ్బాయీ మరో అమ్మాయీ—వీళ్లమధ్య జరిగితే— ఆ తతంగం అంతా ప్రేమ అనుకోడంలో తప్పు ఏముంటుంది? అందులోనూ — యిద్దరూ పెళ్లి

కాని పిల్లలు వాళ్ళమధ్య ప్రేమ పుట్టకుండా ఎలా వుండగలదు ?

మాధవ్‌కి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ వచ్చాయి— శాపంలాగ

ఉద్యోగానికి రాజీనామా యిచ్చేద్దామన్నంత ఉద్రేకమూ కోపమూ వచ్చాయి కాని — అంతలోనే వివేకం అడ్డుపడింది

"డియర్ మాధవ్ ఈ రోజుల్లో ఉద్యోగం వదిలెయ్యడం చాలా సులభమైన పనే కాదనను రాజీనామా కాగితం సంతకం చేసెయ్యడానికి క్షణం చాలు కాని — మళ్ళీ ఇటువంటి హోదాకల ఉద్యోగం లభించాలంటే ఎంత ఘోర తపస్సు చెయ్యాలో తెలుసా ? ఉత్తరాయణం దక్షిణాయనం అబ్బో! నీతరంకాదు నీ క్వాలిఫికేషన్స్‌కి యిప్పుడు ఎల్ డి క్లర్కు పోస్టుకూడా రాదు చేదుగా వున్నా యిదే నిజం కనుక ఉద్యోగం వదిలేసి — జీవితాంతమూ పశ్చాత్తాపపడే ఒవసరం కల్పించుకోకు నీకు వెనక పెద్ద ఆస్తికూడా ఏమీలేదు ఇది జీవితం తెలుగు సినిమా కాదు ఇలా ఉద్యోగానికి రాజీనామా యిచ్చెయ్యగానే మరో ఉద్యోగం— ఇంతకంటె అద్భుతమైనది నిన్ను వెతుక్కుంటూ వచ్చి నీ మెడలో పూలహారం వేసెయ్యడానికి ఇది కనీసం తెలుగు నవలయినా కాదు బొత్తిగా జీవితం అందుచేత తెలివిగా ప్రవర్తించు తెలుగు సినిమా హీరో వేషాలు మానెయ్ బుద్ధికి పని కల్పించు"

"నేను వసంతని వదలలేను ఆమెని చాలా ప్రేమించాను"

'నీ ప్రేమ ఎంతో చెప్పమనలేదు వసంతని ప్రేమించవద్దనీ అనలేదు"

"వసంతని వదిలి నేనుండలేను—"

"ఉద్యోగం వదిలి అసలే ఉండలేవు ఇది తెలుసుకోమనే నేను మొత్తుకుంటున్నది ఉద్యోగం లేని అబ్బాయిని ఏ వసంతా ప్రేమించదు తెలుసుకో"

మాధవ్‌కి 'వివేకం' మీద పట్టలేనంత కోపం వచ్చింది

కోపం — అవధిమీరితే మనిషి బలహీనుడైపోతాడు సదరు బలహీనతలో "వివేకం, నీకు హాట్సాఫ్ నన్నేం చెయ్యమంటావో చెప్పు" అని సరండరయిపోయాడు

వివేకం ఆ శాల్తీవంక జాలిగా చూసి — భారంగా నవ్వి — బాధగా అంది "ప్రేమలో పడి మతి పూర్తిగా పోగొట్టేసుకున్నావు ఇప్పుడు నిన్ను చూస్తూంటే మతిలేని

ప్రారంభం!

మాధవ్ అనిపిస్తోందంటే నమ్మ సరే ఉడుక్కోకు తారకమంత్రం చెబుతాను—" అని — సస్పెన్స్‌కోసం కొంచం సైలెన్స్ పాటించి — ఆనక వివేకం మెల్లగా అంది "మై డియర్ మాధవ్ ప్రేమ తాలూకు దశలు తెలుసా ?"

"అంటే ?"

"ప్రేమతాలూకు వివిధ దశలు అంటే అది పుట్టడం పెరగడం వగైరాలు"

"గ్రుడ్డు, లార్వా, ప్యూపా యిమగో అలాగా ?"

"ఆఁ అవన్నీ సీతాకోకచిలుక పాఠంలోవి మరి — ప్రేమదశలు ?"

> 1848లో జరిగిన ఫ్రెంచి 'విప్లవం' రోజుల మాట వీధిలో ఆవేశంగా అరుచుకుంటూ ఒక గుంపు వెళ్ళిపోతోంది, ఎంతో వేగంగా జెండార్మ్‌లు (రక్షక భటులు) వెనకపరుగెడుతున్న వ్యక్తిని పట్టుకున్నారు
>
> "వదలండి! వదలండి!" అని అరిచాడు వె ప వ్య
>
> "ఎవర్నువ్వు? అది చెప్పు ముందు!" అన్నారు రక్షక భటులు
>
> "నేను వాళ్ళనాయకుడినండీ! వాళ్ల వెంట లేకపోతే ఎట్లా? వదలండి!" అని మొర పెట్టుకున్నాడు ఆవ్యక్తి

"ప్రేమ — సినిమాహాలులోనో, కాలేజీ కాంపస్‌లోనో, ఐస్ పార్లర్‌లోనో అలాగ పుడుతుంది అనంతరం — కాఫీ హోటళ్ల లోనూ, బీచిల్లోనూ, సినిమాల్లోనూ తిరిగి తిరిగి పెద్దదౌతుంది"

"తరువాత ?"

బుర్ర గోక్కున్నాడు మాధవ్ జుట్టు పీక్కునేవాడేకాని—హిప్పీస్టయిలు చెదిరిపోతుందేమో అని మానేశాడు

"పోనీ — నేను చెప్పేదా ?"

"ఊఁ" పాఠం రాని మొద్దబ్బాయిలా ఊకొట్టాడు

"పెరిగిన ప్రేమ — విరిగిపోతుంది అంటే — ప్రేమ రూపాంతరం చెందుతుందన్నమాట ప్రేమ — పెళ్ళిగా అయినా కావొచ్చు లేదా భగ్నప్రేమ—వురపు పిచ్చి అలాగ అయినా ఐపోతుంది."

"అయ్యో !"

"భయపడకు ప్రేమగతి అంతే, పెరిగిన ప్రేమ పెళ్ళిగానో, పిచ్చిగానో పరిణమించక తప్పదు"

"ఐతే — నేను వసంతని పెళ్ళి చేసుకుంటాను"

"వెల్ సెడ్! అదీ తక్షణ కర్తవ్యం చేతనయితే వసంతని నీదాన్ని చేసుకో అంతే కాని నీ ఉద్యోగాన్ని పరాయిదాన్ని చేసుకుని పశ్చాత్తాప పడకు ఇదే నేను చెప్పే మాట"

"థాంక్యూ ఇక నిష్క్రమించు"

వివేకం వెళ్ళిపోగానే ముఖం కడుక్కుని — ట్రిమ్‌గా తయారై — వాచీ చూసుకున్నాడు మాధవ్

ఐదుకి—పదినిముషాలు మాత్రమే తక్కువ టాక్సీలో 'లవర్స్ కార్నర్' చేరుకున్నాడు

అక్కడ — వసంత తనకోసం ఎదురు చూడటంలేదని తెలుసుకునేసరికి ఒక్కసారి కొంచం కోపం వచ్చి అంతలోనే అంతర్ధానం ఐపోయింది

ప్రేమించుకున్నాక వంతులేమిటి ?

ఇద్దరిలో ఎవరో ఒకరు రెండవవారికోసం నిరీక్షించాలికదా ? వసంత తనకోసం ఎన్ని సార్లు నిరీక్షించిందో? (వట్టిదే నువ్వెప్పుడూ ఆమె కటువంటి పరిస్థితి కలిగించలేదు చెప్పిన టైముకి ముందే వచ్చేవాడివి — అని అంతరాత్మ అన్న మాటలు వినిపించుకోలేదు) ఈసారి తను వసంత కోసం నిరీక్షిస్తూ — విరహంలోని మాధుర్యం అనుభవిస్తాడు మేక్ హే వైల్ ద సన్ షైన్స్ వసంత యిచ్చిన యీ అవకాశాన్నిప్పుడే వినియోగించుకోవాలి రేపు — అంటే — వసంతతో పెళ్ళి అయ్యాక యిటువంటి నిరీక్షణలూ, విరహాలూ — వాటి మాధుర్యమూ లభించవు కదా ?

పది నిముషాల అనంతరం — వసంత వచ్చింది

ఎలా ?

దివినుండి భువికి దిగివచ్చిన దేవతలా

మాధవ్ చేయి అందించాడు

అతని ప్రక్కన — యిసుకలో కూర్చుంది

"మిరపకాయబజ్జీలు రాలేదూ యింకా ?"

మాధవ్ మనస్సు కష్టపడింది అది దాచుకుని — వెర్రి నవ్వొకటి నవ్వేసి —

"రాలేదు వసంతా నేనే వచ్చా"

"మిరపకాయబజ్జీలు " గొణిగింది వసంత

"ఇంకెంతకాలం వసంతా ? మనం రోజూ మిరపకాయబజ్జీలు తింటూ కాలం గడిపే తరుణం ఆట్టే దూరంలో లేదు "

ప్రతిబింబాలు

"బార్ నుంచి వచ్చావా ?"

"ఉహూఁ నేను నిజమే చెబుతున్నాను వసంతా ! నే న్నిన్ను ప్రేమించాను పెళ్లి చేసేసుకుంటానంతే "

వసంత ఆశ్చర్యంగా చూసింది

మెల్లగా నవ్వేసింది "మా అక్కయ్య "

"ప్లీజ్ ఇప్పుడింకెవరిగురించీ మాట్లాడకు " బ్రతిమాలాడు మాధవ్

"మరి — మా డాడీ మమ్మీ—"

"ప్లీస్, ప్లీస్ "

"నోనో అమ్మా నాన్నల అనుమతి లేనిదే — ఐ కాంట్ "

"మరి — మన ప్రేమకు వాళ్ల కన్సెంట్ తీసుకున్నావా ?"

"ప్రేమ వేరు, పెళ్లి వేరు "

"మనది ప్రేమేనా ?"

"నేను నాగురించే చెప్పగలను నీగురించి నేను చెప్పలేను "

"బలేగా మాట్లాడతావ్ వసంతా ! పోన్లే నేను నిన్ను ప్రేమిస్తున్నాను

"నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా ?"

"సారీ ప్రేమంటే నాకు తెలీదు "

"నిజంగా ?"

"బోలెడు నిజంగా "

"మరి నీకేం తెలుసు ?"

"సరదాగా తిరగడం స్నేహం చెయ్యడం అంతే "

"ప్రేమ గురించి ఒక యించి అయినా తెలియదూ ?"

"మిల్లీమీటరయినా తెలియదు "

హతవిధీ అనుకున్నాడు మాధవ్

ఈ వసంత అందమైన బంగారుబొమ్మే కాని — వొట్టి అల్లరిపిల్ల గడుసుపిల్ల ముళ్లపూడి కథల్లోదివి — గడుసుమీరిపోయిన అమ్మాయి ప్రేమించక ప్రేమించక యిటువంటి అమ్మాయిని ప్రేమించాడేం తను ? ఇంతకీ వసంత డైలాగుల వెనుక భావం — అమాయకత్వమా ? అతి గడుసుతనమా ? ఎందుకిలా ఐంది ?

తేరుకుని అడిగాడు మాధవ్ "ఒకటి చెప్పు వసంతా ! నేన్నిన్ను పెళ్లిచేసుకుంటాననుకో "

"నేన్నిన్ను చేసుకోనుగా ?" నవ్వేసింది వసంత

బుజ్జగించాడు మాధవ్ "కొంచెంసేపు పెంకితనం మానేసి బుద్ధిగా వుండవూ వసంతా ? నాకు ట్రాన్స్ఫర్ ఐపోయింది అందుచేత నేను వెళ్లిపోవాలి—"

"వెళ్లు నిన్నెవరు వొద్దన్నారు ?"

"నీమీది ప్రేమ నన్ను వెళ్లొద్దం

ట్రూంది అందుచేత నేనేం చేద్దామనుకుంటున్నానో తెలుసా ''

''ఉహుం తెలియదు—''

''నిన్ను పెళ్లిచేసుకుని నాతో తీసుకుపోతాను—''

''డాడీ ఒప్పుకోరుగా ''

''నేను ఒప్పిస్తానుగా ''

''సరే ''

''రేపు సాయంత్రం మీ యింటికివచ్చి నేను మీ డాడీతో అన్నీ మాట్లాడతాను ''

''నాతో ఏం మాట్లాడవా ?''

''ఉహుం నువ్వొట్టి అల్లరమ్మాయివి ''

వసంత — మూతి సున్నాలాచుట్టి వెక్కిరించింది

మర్నాడు మాధవ్ వసంత యింటికి వెళ్లాడు

''రావోయ్ నీగురించి వసంత అంతా చెప్పింది ''

సిగ్గుపడిపోయాడు మాధవ్

''సారీ వసంతకు ఓ అక్కయ్య ఉంది పేరు అరుణ ఉండు పరిచయం చేస్తాను అమ్మా అరుణా !'' పిలిచారు రంగస్వామి

అరుణ వచ్చింది

మాధవ్ తన కళ్లని నమ్మలేకపోయాడు

అక్కచెల్లెళ్లలో అంత దగ్గరి పోలిక యింటాయని అంత త్వరగా నమ్మలేకపోయాడు

తరువాత కొంచం మాటలు జరిగాయి వాటి సారాంశం ఏమిటంటే వసంతకి ఇప్పుడప్పుడే పెళ్లి చెయ్యరు ముందు అరుణ వివాహం జరగాలి అరుణకి సంబంధాలు చూస్తున్నారు మాధవ్‌కి యిష్టమయితే అరుణని చేసుకోవచ్చు

''వసంతనయితే కానీ కట్నంలేకుండా చేసుకుంటాను '' అన్నాడు మాధవ్

''కట్నం తీసుకుని అరుణనే చేసుకో—'' నవ్వారు రంగస్వామి ''వసంతమీద చాలా ఆశలున్నాయి మాకు దానికి చదువు బాగా వస్తుంది తెలివైన అమ్మాయి పెళ్లిచేసి దాని భవిష్యత్తు భగ్నంచేయడం ఇష్టం లేదు ''

''పెళ్లి చెయ్యడం — భవిష్యత్తు భగ్నం చెయ్యడమా ?''

''ప్రస్తుత పరిస్థితుల్లో అది చాలా నిజం ''

''మరి—వసంతకి ఏనాటికీ పెళ్లిచేయరా?''

''వసంత పెళ్లి మేము చెయ్యం అదే చేసుకుంటుంది అంతవరకూ చదివిస్తాం అరుణ తరహా వేరు వైవాహిక వ్యవస్థలో యిముడగిలదు వసంత ఇంకా ఎదగని అమ్మాయి ''

''ఒకవేళ వసంతే ఇప్పుడు నన్ను పెళ్లి చేసుకుంటానని అంటే ?''

''అనదు ''

''అంటే ?''

''దాని మాటే నెగ్గుతుంది ''

హుషారులో ఈల వెయ్యబోయి — ఆగి— నాలిక కరిచేసుకున్నాడు మాధవ్ వసంతతో మాట్లాడే అవకాశం యిమ్మని ఆయన నడిగేటంతలో రంగస్వామే అన్నారు ''మేడమీదకు వెళ్లు అక్కడ వసంత వుంది '' ఆయన



''మా తాతగారు గుర్రప్పుస్వారీ, కత్తి యుద్ధం చేసేవారట''

''ఎందుకూ''

''ఎందుకేవిటి—ఆయన మాళవదేశపు మహారాజు''

నోటినుంచి ఆమాట రావడం తడవుగా — తడవకి రెండేసి మెట్లెక్కుతూ మేడమీద వసంత గది చేరుకున్నాడు మాధవ్

ఐదునిముషాలు

సరిగ్గా ఐదు నిముషాలలో — మాధవ్ డైలమాలో పడిపోయాడు టుబి ఆర్ నాట్ టుబి అన్న క్లిష్ట పరిస్థితి నిర్దయగా ఎదురైంది

ఐదు నిముషాల మాటలు ఏం చెప్పాయంటే — వసంతతో తన పెళ్లి జరగదు వసంత ఎమ్మే పూర్తిచేశాకకాని పెళ్లిగురించి ఆలోచించదు ఇంతవరకు మాధవ్‌తో — స్నేహంతప్ప ప్రేమ ఎంతమాత్రమూ కాదు చేసుకోదల్చుకుంటే అరుణని చేసుకోడం, లేదా గుడ్‌బై చెప్పి విశాఖపట్నం వెళ్లిపోవడం అంతే

అరుణని చేసుకోవడమా ? మానడమా ?

టు బి ఆర్ నాట్ టు బి ?

అరుణని చేసుకోడంవల్ల కలిగే లాభనష్టాలను బేరీజు వేసుకోవాలనిపించి — వివేకాన్ని శరణువేడాడు మాధవ్

వివేకం అతనికిలా చెప్పింది

''చూడు మాధవ్, నువ్వు వసంతని ప్రేమించావు వసంత నిన్ను ప్రేమించలేదు— అది ట్రాజెడీ అరుణ — వసంతలాగే ఉంటుంది పైగా అరుణని నువ్వు పెళ్లి చేసుకుందుకు అవకాశం ఉంది ఇది — గుడ్డిలో మెల్ల వసంతే కావాలనుకుంటే నువ్వు నిరీక్షించాలి ఎంతకాలం అన్నది ఎవరూ చెప్పలేరు ఆ నిరీక్షణలో జీవితం అంతా గడచిపోయినా గడచిపోవచ్చు వసంత నిన్ను ప్రేమించలేదు భవిష్యత్తులో ప్రేమిస్తుందన్న భరోసా ఏ కోశానా లేదు ఇక పోతే — అరుణ నిన్ను ప్రేమించకపోయినా — పెళ్లికి అంగీకరించింది ఈ అంటే నీదౌతుంది అరుణ ప్లస్ ఐదువేల కట్నం — వసంత కోసం అంతులేని నిరీక్షణ రెండింటిలో ఏది అన్నది తేల్చుకోవాలి పరుగెత్తి పాలు తాగేకన్నా నిలబడి నీళ్లు తాగడం మేలంటారు పెద్దలు పరుగెత్తినా పాలు దొరుకుతాయన్న గ్యారంటీలేదు తరువాత — అరుణ, వసంత దాదాపు ఒక్కలాగే ఉంటారు అరుణ ప్లస్ ఐదువేలు నిశ్చయంగా వసంత కంటె బెటరే నేను ఆదర్శాలు మాట్లాడ్డం లేదు లౌకికం చెప్తున్నాను ముఖం చిట్లించకు

మరొక్కమాట ప్రేమ అనేది జీవితంలో ఉండేదికాదు జీవితంలో యిమడదు కూడా పంజరంలో చిలకలాగ — ప్రేమ అనేది నవలలలోనూ, సినిమాల్లోనూ బంధించబడి ఉంది అది జీవితంలోకి రావడం అతి కష్టం తాజ్‌మహల్‌ని పెరట్లో ఉంచడం ఏమంత సమంజసం ?

అందుచేత — ప్రేమని మరచిపో పెళ్లి అనేదానిలో ఆకర్షణ లేకపోవచ్చునేమోకాని సుఖాలు చాలా ఉన్నాయి కొన్ని సుఖాలు ఏకరువు పెడతాను — నువ్వు ఆలోచించి ఉండవలి ఆఫీసుకి పోయేటప్పుడూ, వచ్చేటప్పుడూ తాళాల బాధ ఉండదు తాళాల గుత్తి బరువుకి జేబులు చిరిగిపోవు పెళ్లామనేది ఒకటుంటే ఊడిపోయిన బొత్తా

ములు కుట్టిపెడుతుంది నీ దగ్గరకి కాఫీ వస్తుంది — నువ్వు కాఫీ దగ్గరకి పోనవసరం లేకుండా కాస్త మంచి భోజనం దొరుకు తుంది — ఏ వేళకి యిల్లు చేరినా

చెప్పనివీ — చెప్పకూడనివీ యింకా చాలా ఉన్నాయనుకో లవి — అనుభవంమీద తెలుసు కుందువుగాని

మరొక్క నిజంగా — ఒక్కటే విష యంలే భయపడకు బోరుతున్నానని పెళ్లి చేసుకున్నంత మాత్రాన ప్రేమించకూడదని ఎక్కడాలేదు పెళ్లి చేసుకుని ప్రేమించడం మజాగా ఉంటుంది రిస్క్‌లేని వ్యవహారం ఒందుచేత — నా సలహా ఏమిటంటే—అరుణని ముందు పెళ్లి చేసుకుని — తరవాత ప్రేమిం చడం ప్రారంభించు వసంతని ప్రేమించి — పెళ్లి చేసుకోలేకపోయావు అరుణని పెళ్లి చేసుకుని ప్రేమించు పెళ్లి చేసేసుకుంటే ప్రేమించలేకపోయినా ఆట్టే చింతలేదు అసలు — పెళ్ళాన్ని ప్రేమించడంలో చాలా థ్రిల్ ఉంటుందట

నేను చెప్పవలసిన మాట చెప్పాను ఇక ని యిష్టం ''

ప్ర తి బిం బా లు

వివేకం వెళ్లిపోయింది

టెలిఫోన్ రింగయింది

ఆలోచనల నుంచి బయటపడి — వెళ్లి రిసీవర్ తీసుకున్నాడు మాధవ్

''హలో మాధవ్ ?''

''యస్ —''

''నేను రావ్‌ని ఏమిటి విశేషాలు ?''

''చాలా పెద్ద విశేషం ''

''ఏమిటి ?''

''వసంత వస్తూంది ఉహూఁ రాబో తూంది ''

''ఎప్పుడు ?''

''ఐదారు రోజుల్లో —''

''గుడ్ న్యూస్ ఉండు నేను బయలు దేరి వస్తున్నాను —''

పది నిముషాలలో వచ్చాడు రావ్

వస్తూనే మాధవ్ భుజం తట్టి — ''కంగ్రాట్యులేషన్స్ గుడ్‌లక్ '' అన్నాడు

మాధవ్ ప్రశ్నార్థకంగా చూశాడు

''షేక్స్పియరు ముఖం వెయ్యకు నిజంగా నువ్వు లక్కీ ఫెలోవి మనం కొంచం సెల బ్రేట్ చేసుకుందాం '' అంటు లేచి కప్ బోర్డు తెరచి — బాటిలూ గ్లాసులూ పైకి తీశాడు

ఒక రౌండ్ అయ్యాక — అప్పుడన్నాడు రావ్ ''వసంత ఎందుకు వస్తూందో తెలుసా మాధవ్ ?''

''ఉహూఁ ''

''ఉత్తరంలో వ్రాయలేదూ ?''

''లేదు ''

''ఏదీ ఉత్తరం ? సీక్రెట్స్ ఏమీ లేకపోతే ''

''వసంతకీ నాకూ మధ్య సీక్రెట్స్ వుంటే—నా జీవితం ఇలా ఎందుకుంటుంది ?''

''ఫర్‌గెటిట్ మాధవ్ ఫర్‌గెటిట్ ''

మాధవ్ అందించిన లెటర్ తీసుకుని చదివాడు రావ్

ఉత్తరం చదివిన మరుక్షణం అతని ముఖం వికసించింది

''గుడ్‌లక్ నిజంగా నువ్వు అదృష్ట వంతుడివే ''

"నాకేమీ అర్థంకావటంలేదు"

"వసంత నిన్ను ప్రేమిస్తూంది!"

త్రుళ్ళిపడ్డాడు మాధవ్ "నిజంగా? నిజమేనా?" ఆశగా, ఆరాటంగా అడిగాడు "ఆ ఉత్తరంలో ఆ మాట ఎక్కడా లేదే? నాలుగుసార్లు చదివాను"

"ఎన్నిసార్లు చదివినా వుండదు మై డియర్ మాధవ్ పంక్తులు చదివితే చాలదు పంక్తుల మధ్యకూడా చదవాలి ఐమీన్ రీడింగ్ బిట్వీన్ ద లైన్స్ అప్పుడే ఎదుటిమనిషి హృదయం అర్థం ఔతుంది"

"ప్లీజ్ సూటిగా చెప్పు"

"నిజం ఎప్పుడూ చెప్పబడదు అర్థం చేసుకోబడుతుందంతే వసంత తెలివైనది పోస్టుగ్రాడ్యుయేట్ కదా?"

"ఔను"

"అందుకే నువ్వు చాలా జాగ్రత్తగా ప్రవర్తించాలి మొదట వసంత విషయంలో చాలా తప్పు చేశావు"

"తప్పు చేశానా!"

"తప్పే చేశావ్ డేర్ చెయ్యనిదే డయమండ్స్ దొరకవు రిస్క్ చెయ్యనిదే లైఫ్ వుండదు ఆనాడు నువ్వు అరుణని కాదని వసంతకోసం నిరీక్షించివుంటే—"

"ఇలా జరిగేదికాదు—" బారంగా అన్నాడు మాధవ్

"ఫర్ గెటిట్ మాధవ్ ఫర్ గెటిట్ వసంత అమ్మాయే అయినా సెంటిమెంట్లంటే కిట్టవు"

"ఎలా మరచిపోయేది రావ్? ఎలా మరచిపోయేది? గతం అంతా నాకు కళ్ల ముందు కట్టినట్లు కనిపిస్తూంటే ఎలా మరచిపోమంటావు? నాతరంకాదు—"

రెండవ రౌండ్ పూర్తయింది

చీకటిపడి కొంచంసేపే ఐనా — ఆ గదిలో లైటు వేసుకోకపోవడాన అర్ధరాత్రిలాగే వుంది

కుర్చీ వెనక్కి జేరబడి — కిటికీలోంచి బయటకు చూస్తున్నాడు మాధవ్ అతని కంటికి కనిపిస్తున్న దృశ్యం అస్పష్టంగా అలికేసినట్లుంది స్కాచ్ విస్కీ అతని మెదడుని కలవరపెడుతూ పాత సంగతులని పైకి తెస్తూంటే — కళ్లు మూసుకున్నాడు మాధవ్

(ఇంకా వుంది)

డాక్టర్ సలహాలు!

డా॥ కె. వెంకటేశ్వరరావు

వి సీతారామమ్మ—మదరాసు 1

నాకు చాలా నం లుగా తలనెప్పి వస్తున్నది ఇది ఒక వైపువనే ఉంటున్నది నొప్పి ఎక్కువ అయినప్పుడు చేతులు కాళ్ళు కొంకర్లు పోతాయి ఇప్పుడు కీళ్ళవాతం కూడా వచ్చింది

* ఈ లక్షణాలు రువుటాయిడ్ "ఆర్త్రైటిస్"ను సూచిస్తున్నాయి ఈ లక్షణములు వున్నప్పుడు "మిల్లికార్టిన్"— 5' మిల్లిగ్రాములు మాత్రలు రోజుకి రెండు, 'ట్రయాక్టిన్'మాత్రలు రోజుకి రెండు వాడితే గుణంకనపడ వచ్చును ఈలా కొంతకాలం విడువకుండా వాడాలి మధ్యమధ్యలో వైద్యులకు చూపించ కోవటం అవసరం

పి రాజశేఖర్—కొండాపురం

నా వయస్సు 19 నం లు చాలా బలహీనముగా వున్నాను ముఖము మీద వెంట్రుకలు రాలేదు నా తోటి వారందరికీ గడ్డము వచ్చింది

* కొందరికి స్త్రీ, పురుష లక్షణాలు సరి అయిన వ్యవధిలోగాక, ఆలస్యంగా రావటం జరుగుతుంది అయినా మీరు, ఇంజక్షన్ డ్యూరాబోలిన్ 25 మి గ్రా 15 రోజులకొకసారిగా రెండు నెలలు వేయించుకొంటే ఫలితం కనిపిస్తుంది

ఈ ఇంజక్షను తీసుకున్నంతకాలం, పాలు గుడ్లు తీసుకోవటం వ్యాయామం చేయటం అవసరం

వి మల్లిఖార్జునరావు—మంగళూరు—3

మా అబ్బాయికి 8 నం లు 4 నం ల క్రితం పోలియోవచ్చి ఎడమ చేయి సన్నబడింది 2 నం లుగా ఆహారం తిన్న గంటకి వాంతి చేసుకుంటున్నాడు

* పోలియో వచ్చిన భాగానికి "ఫిజియోథెరపీ" చేయించాలి పోలియో రావటానికి ప్రస్తుతపు వాంతులకి సంబంధము లేదు

ఆహారం ఇచ్చే అరగంటముందు— "ఎమిడాక్సిన్" ఒక మాత్రయివ్వండి ఆహారం ముందర కొన్ని రోజులు ద్రవరూపంలో యిచ్చి కొంచెం కొంచెంగా ఘన పదార్థాలు ఇవ్వండి

ఇ గోపీనాథ్—పెరవలి

నా వయస్సు 26 నం లు వివాహమై 4న లు అయినది నోటవెంట రక్తము పడుతుంటే డాక్టర్లకి చూపించాను "టి బి" అన్నారు నాకు పోతుతులేదు ఏదో విధంగా నా భార్యపై నిందలు మోపి, నా బారి నుంచి విముక్తి చెయ్యాలనుకుంటున్నాను మీ సలహా ఏమిటి?

* నా సలహా వెంటనే "మెంటల్ హాస్పటల్‌కు వెళ్ళమని" లేక పోతే ఏమిటి? టి బి వచ్చినప్పుడు— దాచవలసిన అవసరం ఎందుకు? ప్రస్తుతం మనదేశంలో నూటికి ఇద్దరికి ఈరోగం వున్నది మీలోని లోపం కప్పిపుచ్చి మీ భార్యమీద నిందమోపవెంచటం మీలో పిరికి తనాన్ని సూచిస్తున్నది

టి బి వచ్చినప్పుడు ఆర్థిక సో మతుతో పనిలేదు ఈ వ్యాధి వున్నవారికి వుచిత వైద్య సౌకర్యం అన్ని కేంద్రాలలోను దొరుకుతుంది ఇది గవర్నమెంటు ఆర్డర్ మీరు దీమాగా అడిగి వైద్యసౌకర్యం పొందవచ్చును (నోట్లో నాలుక వుంటే!)

కె శ్యామలీల—చిన ఓగిరాల

మా అమ్మమ్మగారికి 5 నెలల నుంచి భోజనము చేసిన తర్వాత కడుపు వుబ్బరించి తెరలు తెరలుగా నెప్పివస్తున్నది ఒకపూట మాత్రమే తిన్నా కూడా అరుగుట లేద

* రోగి మీ అమ్మమ్మగారు అంటున్నారు గనుక వయస్సు వూహించుకోవాల్సి వస్తున్నది ఆ పెద్ద వయస్సులో— ఇలాంటి లక్షణాలు వున్న వారికి "కేన్సర్"వున్నదా లేదా అని తీర్మానించాలి ఒకవేళ వున్నాగూడా అనవసరంగా వైద్యం చేసి ఆమెను బాధపెట్టడంవినహా, ఇతరత్రా మళ్ళీ మామూలుగా ఎలా వుండగలరు? నా అభిప్రాయం ప్రకారం, తాత్కాలిక వుపశమనం మాత్రం సరిపోతుంది అంతగా కవాలనుకుంటే బేరియమ్‌మీల్ ఎక్సరే— చెస్ట్ ఎక్స్‌రేతీయించి వైద్యులకు చూపించి వారి సలహా ప్రకారం చెయ్యండి

కడియాల శకుంతల—గుడివాడ

'కాంటాక్టు లెన్సు" గురించి తెలుపగోరుతున్నాను

* దృష్టిలోపంవున్నవారికి కళ్ళజోడు వాడటానికి బదులుగా (వాడటానికి ఇష్టంలేని మకుమారులకు) ఈ కాంటాక్టు లెన్సులు కంటి గుడ్డు ముందరభాగంలో అమరుస్తారు

కొన్ని రోజులు అలవాటుపడ్డ తర్వాత తమంతట తామే వీటి అమర్చుకో గలుగుతారు ఇది ద్రవరూపంలో వుంటుంది కాటుక పెట్టుకున్నట్లుగా పెట్టుకోవాలి

ఇది వాడటం వల్ల కొందరికి కళ్ళమంటలు, నీళ్ళు కారటం జరుగుతుంది అయినా దృష్టి లోపంవున్నవారు కళ్ళజోడు మరి ముఖానికి తగినట్లుగా అమర్చుకుంటే—సిగ్గు పడాల్సిన అవసరం ఏమున్నది?

కలిసొచ్చిన చీకటి

అరుణ

"చూశావుగా నాయనా, ఇది మీ భాగం ఈ మధ్యలో అడ్డు పెట్టుకుంటే రెండు గదులవుతయి ముందు గది వంట గది పక్కనే స్నానాల గది ఉన్నది"

ఇల్లుగల బామ్మగారు చెప్పుకుపోతున్నది

అద్దెకు వచ్చిన లక్ష్మణరావు వింటున్నాడు

"మొన్ననే సున్నము అదీ కొట్టించాము దొడ్లో పంపు వుంది మీకు కావలసిన నీళ్లు ఒకసారే పట్టుకుని లోపల పెట్టుకోవాలి వేరే ఏంలేదు, ఇక్కడ పదికాపరాలున్నయ్యా— వాళ్లకి ఇబ్బంది కలుగకుండా — ఇకపోతే కరెంటుకి వేరే మీటరుంది"

లక్ష్మణరావు ఒక చెవితో వింటున్నాడు అతని కళ్లు ఇంటిని పరీక్షగా చూస్తున్నాయి

"ఇంటికేం? శుభ్రమైన ఇల్లు ముందు అచ్చొచ్చిన యిల్లు అవును, ఎంతమంద న్నావు?"

"నేను, నా భార్యేనండి ఇద్దరం"

"అలాగా, ఎన్నాళ్లయింది పెళ్లయి?"

"ఎన్నాళ్ళేనా? మొన్ననేనండి ఇంకా నెలకాలేదు"

బామ్మగారు ఆపట్టున భళ్లున నవ్వేసింది

"అయితే అమ్మాయి కాపరానికి రాలేదన్న మాట?"

"లేదండి, నాకీ వూరు కొత్త ఇల్లు చూశాక తీసుకొస్తాను"

"శుభం చూడు నాయనా, నీ పేరేమి టన్నావు?"

"లక్ష్మణరావండి"

"అమ్మాయి పేరూ?"

అతనికి చిరాకేసింది ఈ ఆరాలన్నీ ఎందుకో?

"అంత సిగ్గెందుకు నాయనా? రేప ట్నించి పిలుస్తుంటే వినకపోతానా?"

"లబ్బే, అదేంలేదండి ఊర్మిళ"

"సరిగ్గా అతికిపోయింది నా ఇల్లని నేను చెప్పుకోటం కాదుగాని, ఈ యింట్లోకి వచ్చినవాళ్లు ఏడాది తిరక్కుండానే కొడుకు నెత్తుకుంటారు, ప్రమోషను వస్తుంది"

అన్నది బామ్మగారు నిండుగా నవ్వుతూ

"అవునుగాని బామ్మగారు, ఈ ఇంట్లోకి గాలి వెలుతురు ఏమైనా వస్తయ్యా?"

"అయ్యోరామ, ఎందుకు రావు? ఈ యింట్లో వెనుక తాశీల్దారున్నాడు ఆయన్ని అదేదో వూరు, పెద్దదాన్ని మతిమరుపు వచ్చింది, అక్కడికి బదిలీచేశారు వెళ్లి పోతున్నప్పుడు నాదగ్గరకి వచ్చి ఎంత ఏడ్చా డనుకున్నావు? బామ్మగారు మీ యింటిని విడిచి వెళ్లాలంటే బాధగా వుందండి — అని ఒకటే ఇదయినాడు అతని భార్య అచ్చు శ్రీమహాలక్ష్మే ననుకో అత్తయ్యగారు, మేము మళ్లీ వస్తే మీ ఇల్లే మాకివ్వాలన్నది నలుగురాడపిల్లల తరువాత ఈ ఇంట్లోకి వచ్చాక పుట్టాడు మగపిల్లవాడు"

"అలాగా, మీరొక పని చేయవలసింది బామ్మగారు పిల్లలు లేనివాళ్లకి మీ ఇల్లు అద్దెకిచ్చి ఇంత అని వసూలుచేస్తే మీకింకా డబ్బు వచ్చేది మీ ఇల్లు పెద్ద యాత్రా స్థలమైపోయేది"

బామ్మగారి ముఖంలో నవ్వు మాయ మైంది అయితే అంత తొందరగా ఓటమి నంగీకరించే మనస్తత్వం కాదామెది

"నిజమో కాదో వుండిచూడు తెలు స్తుంది అయితే అమ్మా నాన్నా ఎక్కడ వున్నారు?"

"వాళ్లంతా అన్నయ్య దగ్గరున్నారు"

"మంచిది నాయనా"

"ఇంతకు అద్దె ఎంతో చెప్పారుకారు?"

"యాభయిరూపాయలు"

"యాభయిరూపాయలే!"

"అన్నమాటేగాని ఈ రోజుల్లో ఏం వస్తున్నయి? కొనబోతే కొరివి అమ్మబోతే అడివి మొన్న సున్నం కొట్టిస్తే వంద రూపాయలైంది"

"అంతయితే నేను భరించలేను"

బామ్మగారు నలభై అయిదుకు తగ్గింది ఇక తగ్గనంది పర్సు తీసి మాట్లాడకుండా డబ్బు ఇచ్చాడు —

"వస్తా బామ్మగారు, మంచిరోజు చూసి గృహప్రవేశం చేస్తా"

"శుభం"

* * *

ఇంట్లో దిగాకా

"నాకీ ఇల్లు ఏమీ బాగలేదు"

అన్నాడు లక్ష్మణరావు

అప్పటికి ఊర్మిళ వచ్చి పదిరోజులయింది ఈ పదిరోజులలో ఊర్మిళ బామ్మగారి కూతు రయిపోయింది

"ఎందుకు బాగలేదు? మీరేకదా కుది ర్చింది?"

అంది ఊర్మిళ

"ఎందుకేమిటి నీ మొఖం? చూడు గాలి, వెలుతురు ఏమైనా వస్తున్నయ్యా? పగలు కూడా లైటు వేసుకోవాలి రాత్రిళ్ళు సరేసరి"

"నిన్న పైకివెళ్ళి పడుకుంటిరిగా" అంది కొంటెగా

"రోజూ అలా పడుకోమనా తమరి సలహా"

ఊర్మిళ బలవంతాన నవ్వు ఆపుకుంది

"ఇంట్లోకి గాలి రాదు విపరీతమైన చెమట దోమలు వాటికి నా రక్తం అంత ఇష్టంకాబోలు ఒక పౌను తాగేసినయి"

ఊర్మిళ నవ్వు ఆపుకోలేకపోయింది

"కప్పుకోండి"

"అసలే చెమటంటుంటే"

"మరేం చేస్తారు?"

"నువ్వు పైకి రా"

"వచ్చానుగా" అంది హేళనగా

"అవును వచ్చావు వచ్చీరాగానే పన్నెండు జతల కళ్ళు మనమీదికి తిరిగినయి ఏమి టమ్మా పబ్లీకుగా సరసాలు అని విమర్శలు సరిగా వీధి దీపం అక్కడే వేశారు డాబా అంతా వెలుగు పైగా వాళ్ళందరు నిన్ను చూస్తుంటే నాకు తేళ్ళు, జెర్రులు పాకి నట్లుంటుంది"

ఊర్మిళకీ ధోరణికి నవ్వు వస్తున్నది

లక్ష్మణరావుకి ఆగ్రహం కట్టలు తెంచు కుంది

"ఏమైనాసరే తేల్చేస్తాను" అన్నాడు జుట్టు పీక్కుంటూ

"అయ్యోయ్యో, ఆ జుట్టునేం చేయకండి ముందు కాఫీ త్రాగండి ఆ జుట్టుని చూసి నేను మిమ్మల్ని ప్రేమించాను"

"చస్తే తాగను ఇప్పుడు నేను విన కూడని మాట విన్నాను ముందామాటని

ఉపసంహరించుకో నా జుట్టుని చూసి ప్రేమించావా ? అయితే ఈ జుట్టునే గొరిగించి దగ్గర పెట్టుకో ఇక నేనెందుకు ?''

''అదా మీ కోపం ?'' అని వెనకవించి వచ్చి మెడచుట్టూ చేతులువేసి వీపులో ముఖం దాచుకుంటూ, ''ఆ జుట్టువలన మీ ముఖాని కెంత అందము వచ్చిందో తెలుసా?'' అంది సిగ్గుతో సగం మాటలు మింగుతూ

లక్ష్మణరావు నిలువునా కరిగిపోయాడు చప్పున చెయ్యిపట్టి లాక్కున్నాడు ఆమె జాజిపూలమాలలా అతని ఒళ్ళోపడింది

''ఊర్మిళా, ఆఫీసులో ఏ పని చేస్తున్నా నీ మీదకేపోతుంది మనసు ఎప్పుడు అయిదవుతుందా ? ఎప్పుడు రెక్కలు కట్టుకుని ఇక్కడ వాల్దామా అని ఆరాటం తెలుసా?''

ఊర్మిళ తెలియదన్నట్లు కళ్ళు మూసుకుని తల ఆడించింది

''నీకేం తెలుసు మగవాడి బాధ ?'' అన్నాడు జాలిగా ముఖంపెట్టి

''అవునవును, మహా బాధపడిపోతున్నారు పాపం !'' అంది నవ్వుతూ

లక్ష్మణరావు ముగ్ధుడై ఊర్మిళవంక తదేకంగా చూస్తూ కూర్చున్నాడు

''ఏమిటలా చూస్తున్నారు ?'' అంది సిగ్గుగా

''ఊర్మిళా నన్ను ఇలా పరవశింపచేయటానికి నేనేం పుణ్యం చేశాను ''

''ఇలా నన్ను మీ గుండెలో దాచుకోటానికి మీకన్నా ఎక్కువ పుణ్యమే చేశాను నేను ''

నాలుగు పెదవులు విడిపోయాక, ''వదలండిబాబు, మళ్ళీ వంట కాలేదని విసుక్కుంటారు '' అంటూ లేచింది

లక్ష్మణరావు ఊర్మిళని వదిలేశాడు వదిలేసి వెనక్కి తిరిగిచూసి ఉలిక్కిపడ్డాడు అక్కడ ఆరోకాపరవు పిన్నిగారు నిల్చొనిఉంది!

ఎంతసేపట్నించి ఉందో ?

''ఏంలేదమ్మా, కాస్త కాఫీపొడి ఇస్తావేమోనని—''

''రాత్రిళ్ళే ననుకున్నా పగలు కూడా మమ్మల్ని సుఖపడనీయరు ఏమైనాసరే, ఈ దోమల్లో, ఈ ఉక్కలో పడుకోటం కష్టం తేల్చాలి '' అనుకున్నాడు పళ్ళు కొరుకుతూ

* * *

రాత్రి ఎనిమిదయింది !

లక్ష్మణరావు ముందుగదిలో కుర్చీ వేసుకుని కూర్చున్నాడు అతని మెదడు మహా వేగంతో ఆలోచిస్తున్నది

అతని ఆలోచనలని చెదరగొడుతూ వచ్చింది విద్యార్థుల ఊరేగింపు

''ప్రిన్సిపాల్''

''డౌన్ డౌన్''

''నిరంకుశత్వం ''

''నశించాలి ''

''స్టూడెంట్ లీడర్ కాశ్యప్''

''జిందాబాద్ ''

''ప్రిన్సిపాల్''

''డౌన్ డౌన్''

ఎంతమంది! పదులు వందలు, వందలు బారులుగా పోతున్నారు ఆప్రాంతమంతా కేకలతో, అరుపులతో మార్మోగిపోతున్నది లక్ష్మణరావు ముఖంలో రంగులు మారినయి అతనికి ఆ రాత్రి సుఖంగా నిద్ర పట్టింది


* * *


''చూశారా లక్ష్మణరావుగారు, మనింటి ముందు బల్బుని ఎవరో పగలగొట్టారు చక్కగా లైటుంది చదువుకోవచ్చుగదా అనుకున్నా '' అన్నాడో వాటాదారు

''ఎవరు ? పగులగొట్టారంటారూ ?''

''ఎవరేమిటండీ, విద్యార్థులే రాత్రి చూశారుగా ఎంతమందో ? వాళ్ళ పనే ఇది అబ్బబ్బ ! ఒక్కళ్ళకి ఇది మనది దీంట్లో

(౫౮ వ పేజీ చూడండి)





సినీ విలేఖరి నమస్కారమండీ — వోణీ కుమారిగారూ!

తార వోణీకుమారి నమస్కారమండీ మీరూ సినీమా

వి నేనూ "సినీ శ్రేయస్సు" పత్రికకు సినీ రిపోర్టర్‌ని మీవంటి ప్రసిద్ధ సినిమా నటిని మినీ యింటర్‌వ్యూ చేయటం నాకు ఆనందంగా వుంది! మీనుండి కొన్ని మాటలు విని — లవి మా పాఠకులకు ప్రీతిగలగి అంద చేయాలనుకుంటున్నాను

వో "నాకు ఆభ్యంతరం లేదు ఎందుకంటే నేను ప్రిపేర్ అయివున్నాను" అన్నది వోణీకుమారి వోణీ సర్దుకుంటూ

వి ప్రిపేర్ అవడం అంటే — యీ సినీ లేదా మినీ యింటర్‌వ్యూ కా

వో అదేనండి యింటర్‌వ్యూకి కాదు — ప్రజా శ్రేయస్సుకొరకు! ప్రజాసేవయేనాధర్మం

వి వోణీ కుమారి గారూ! మీ పేరులో ఏదో ప్రత్యేకత వుందని చాలా మందిభావన నా భావన కూడా అదేదో తెలియ చేస్తారా ?

వో ఓ — అదా! మరే — నేను సినిమాల్లో ఎల్లపుడూ వోణీలు వేసుకుంటుంటాను [అంటే లంగాలు గూడా ధరించి] కదండీ — అదీ కాక నేను వేసిన మొదటి సినిమాలో వోణీ లమ్ముతూ పాట పాడతాను అన్నమాట! అందుకు ఆ పేరు స్థిరపడింది నా లసలు పేరు నవ్వులకుమారి

వి ఆ పేరూ మీరే పెట్టుకున్నారా ?

వో ఏముందండి — మా తల్లిదండ్రుల కష్టదశలో నేను పుట్టానట! వాళ్ళ జీవితాలు నవ్వులమయం కావాలని నాకు ఆ పేరు పెట్టారు

వి సరే నవ్వుల వోణీల కుమారిగారు — మీ కిష్టమైన నటులు ఎవరో తెలుపుతారా ?

వో నేను ఎపుడూ నా సినిమాలే చూస్తుంటాను అందువల్ల వేరే యిష్టమైనవాళ్ళు నాకు లేరు నాకు వేరే సినిమాలూ చూసే తీరిక లేదు ట్వంటీఫోరవర్స్ షూటింగులే కదా

వి అలాగా! కుమారిగారు — మీరు సినిమాల్లో చేరకపోయివుంటే ఏం చేసుండే వారు ?

వో గడ్డి కోసేదాన్ని! ఈ వోణీలకు బదులు చీరెలు కట్టేదాన్ని

వి అదేమిటి ? గడ్డి కోయటం అంటే

వో అవునండీ — యింట్లో గార్డినింగ్ చేసుకుంటూండేదాన్ని

వి మరి మీరు డాక్టరయివుండేవారని యిదివరకు ఎక్కడో అన్నారట!

వో అవునవును గుర్తొచ్చింది అన్నానుకాబోలు

వి అంటే మీరు ఇంటర్మీడియట్‌లో బయాలజీ గ్రూపు తీసుకున్నారా ?

వో లేదండీ — ప్రయివేటుగా ఆరోక్లాసు దాకా చదివాను

వి మరి డాక్టర్ అవడంమాట

వో అవునండి—చిన్నపుడు మా బామ్మకి వంట్లో బావుండకపోతే — నేను దగ్గరుండి — వేళకి మందు పట్టేదాన్ని — ఆవిడంటూ వుండేది — "నువ్వు తప్పకుండా డాక్టర్ అవుతావే" అని

వి ఓహో! ఆవిధంగా డాక్టర్ అయి వుండేవారా ?

వో అవును — కాని యిపుడు మా బామ్మగారు లేరు

వి మీ బామ్మగారి మరణానికి మా సానుభూతి!

వో అది మాకు ఒక తెలియని అనుభూతి! ఎందుకంటే అంగడిలో అన్నీ దొరుకుతాయి కాని బామ్మలు మాత్రం దొరకరు కదండీ!

వి అలాగా! కుమారిగారు — యీ పండుగ శుభ సమయంలో ప్రజలకు మీరిచ్చే సందేశం ఏమిటి ?

వో ప్రతీవాళ్ళూ నవ్వుతూ — కళకళలాడుతూ పండుగ జరుపుకోవాలి నావి నాలుగు సినిమాలు రిలీజ్ అవుతాయి అవి చూడాలి

వి కరువు కాటకాలతో బాధపడుతున్న ప్రజలకు అది సాధ్యం కాదేమో ?

వో చూడండి— ఈ పండుగ చాలా ముఖ్యమైనది లేని వాళ్ళకు — జాతీయం చేయబడిన బ్యాంకులు భారీగా ఋణాలు యివ్వాలి అపుడే అందరూ పండుగ జరుపుకోవచ్చు

వి మీకు బ్యాంకుల గురించి కూడా తెలుసన్నమాట —

వో ఓ—యస్! నాకు బ్యాంకు ఎకౌంట్ వుందిగా!

వి చాలా సంతోషం వోణీకుమారిగారు— మీవల్ల మాకు చాలా విషయాలు తెలిసాయి మీరు చేస్తున్న ప్రజాసేవ గణనీయం! మీరు ఎల్లప్పుడు ఎవర్‌గ్రీన్‌గా వోణీలలో వుండాలని కోరుతాను

వో నమస్కారమండీ!

వి నమస్కారమండీ!



గడియారం ఏడు గంటలు కొట్టింది !

జానకమ్మ ఉలికిపడి మేడమీది గదివైపు ఆతృతగా చూసింది!

గది తలుపులు తెరుచుకునే సూచనలు కనబడలేదు.

ఉదయం వెంకటేశ్వర సుప్రభాతం అయిపోగానే, దండకం ప్రారంభించింది దుర్గమ్మ! హద్దూపద్దూలేని ఆవిడ నోటిదాటికి ఆగలేక, అప్పటికి రెండు మూడు సార్లు, మేడమీదికివెళ్లి గది తలుపులు బాదేద్దామనుకుని, అతికష్టంమీద ఆ ప్రయత్నంనుండి విరమించుకొని, వియ్యపురాలి నణుగుడు భరిస్తూకూర్చుంది.

''బారెడు పొద్దెక్కినా ఇంకా బయటకు రాదేమమ్మా చోద్యం! ఏమిటో పెంపకాలు ఆడపిల్లల్ని కనగానే సరిపోయిందా!'' అంటోంది, దుర్గమ్మ, విధవ ఆడపడుచు సావిత్రితో

''అవును మరి ఇలా అని కలగన్నామా ఎక్కడయినా? చేతులు కాలినతరువాత చేసేదేముంది!'' అందావిడ, నేరకపోయి ఈ సంబంధాన్ని చేసుకున్నట్లు!

ఇక జానకమ్మ ఒక్క క్షణంకూడా కూర్చోలేకపోయింది

'ఏమయితే అయింది వెళ్లి లేపేస్తాను' అనుకొని లేవబోయేలోగా, ఆమె పాలిట దేముడు కరుణించినట్లు, గది తలుపులు తెరుచుకుని అరుణ బయటకు వచ్చింది


చెదరిన ముంగురుల్ని సవరించుకొని, బద్ధకంగా ఒక్కసారి ఆవులించి, అడుగులు లెక్కపెడుతున్నట్లు ఒక్కొక్క మెట్టే దిగి వచ్చింది కూతురి ఒబ్బ అందిపుచ్చుకొని, బరబరా ఒక మూలకు లాక్కొనిపోయింది జానకమ్మ

''ఏమిటమ్మా ఇది ఉదయాన్నే'' అంటూ చిరాకు మేళవించిన కోపంతో అడిగింది అరుణ

''ఉదయమా? బారెడు పొద్దెక్కితే ఇంకా మొద్దునిద్రేమిటే! పెండ్లివాడే లేవాలని చెప్పలేదూ!'' అంటూ నిలదీసింది జానకమ్మ

''ఎంతయిందేమిటి?'' అంటూ గోడ గడియారంవైపు చూసి ''ఓస్ ఇంకా ఏడేనా!'' అని ఆవులించి, తల్లివైపు చూసి ''ఎన్ని గంటలకు లేవాలేం? మరి?'' అంటూ నిలదీసింది

కూతురికి తొమ్మిది గంటలకు ముందు లేవడం అలవాటు లేదని, ఈరోజు ఏడింటికే లేచి రికార్డుబ్రేక్ చేసిందని, జానకమ్మకు తెలిసినా, ఆమె కోపం తగ్గలేదు



చాల్లే ఇంకా మాటలు చెప్తున్నావ్! ఇక్కడున్న ఈ నాల్గు రోజులైనా చీకటినే లేవడం నేర్చుకో! చూడబోతే నలుగురిలో మాట తెచ్చేలా ఉన్నావు!" అంటూ చిన్నగా కసిరింది

అరుణ, మాట్లాడకుండా బాత్‌రూం వైపు దారితీసింది

జానకమ్మ, హాల్లోనికి వచ్చేసరికి దుర్గమ్మ ఎదురైంది

"పిల్ల లేచింది వదినా! క్రొత్తకదూ నాలుగురోజులుపోతే దానికే తెలుస్తుంది " అంది నవ్వే ప్రయత్నంచేసి

దుర్గమ్మ, మూతి మూడుసార్లు త్రిప్పి "దానికేముందిలే వదినా అది లేచి చేసే రాచకార్యా లేమున్నాయి గనుక! అయినా మన ఇండ్లలో ఆడపిల్లల్ని జాగ్రత్తగా పెంచుకోవాలి!" అంటూ చిన్న సలహాలాంటి ఎత్తిపొడుపొకటి పారేసి, విసవిసా అక్కడినుండి వెళ్లిపోయింది దుర్గమ్మ! వియ్యపురాలు అంత మాట విసిరేసరికి, ఆ విసురు భరించలేక దిగాలుపడిపోయింది జానకమ్మ!

* * *

అరుణ, సుధాకర్‌ల వివాహం అనుకోకుండా, విచిత్రంగా జరిగింది ఆఫీసు పని మీద విశాఖపట్టణం నుండి హైదరాబాదు వెళ్లిన సుధాకర్, ఒకరోజు సాయంత్రం ఒక మంచి ప్రోగ్రాముందని తెలిసి, చూడటానికి రవీంద్ర భారతికి వెళ్లాడు

అక్కడ, ఒకనాటి సహాధ్యాయి అయిన రామారావు కనిపించాడు, భార్యతో సహా చాలాకాలానికి కలుసుకున్న ఆనందంలో, మిత్రులిద్దరూ పరిసరాలు మరిచి బాతాఖానీ కొట్టేస్తున్న సమయంలో, ఒక అమ్మాయి వచ్చి ముందు రామారావు భార్యను పలకరించి తరువాత, అనర్గళంగా మాట్లాడేస్తున్న రామారావు వాక్ప్రవాహానికి అడ్డుపడింది "అన్నయ్య నన్ను మర్చిపోయినట్లున్నాడు " అంటూ

రామారావు కంగారుపడి ప్రక్కకుచూసి "అరే! అరుణా నువ్వా?!" అన్నాడు ఆశ్చర్యంగా!

"నేనే అయితే గుర్తున్నానన్న మాట!" అంది నిష్ఠూరంగా


"నువ్వే కాదు లేవమ్మా! మీ అన్నయ్య గారికి ప్రక్కనే వున్న నేనుకూడాగుర్తులేను! చూస్తున్నాగా, ఇందాకటి నుండి ఒకటే కబుర్లు!" అంటూ నవ్వింది రామారావు భార్య ఆమె మాటలకు రామారావు సీరియస్‌గా చూడబోయి, ఆ పని కాస్తా ఆమే ముందు చేయడంతో, చేసేది లేక నవ్వటం లాంటి పనిచేసి

"వీడు నా ఫ్రెండ్ సుధాకర్! చాలా కాలం తరువాత కనిపించాడు అందుకనీ " అంటూ మాట నాన్చేశాడు!

అంతలోనే తెలివి తెచ్చుకున్నట్లుయి "ఒరే సుధా! ఈవిడగారు నా భార్య అని ఈపాటికి, ఆమె 'జులుం' చూసయినా గ్రహించే వుంటావు పేరు సరస్వతిరా" అన్నాడు

సరస్వతి నమస్కారం చేసింది

'ఇహపోతే ఈ పిల్ల మా ఇంటి పోరు



గున వున్న రాజారావుగారి అమ్మాయి అరుణ వివేకానంద కాలేజీలో ఫైనల్ బి ఏ చదువు తూంది !'' అంటూ పరిచయం చేశాడు !

పరస్పర నమస్కారాలు ముగిశాయి !

''మావాడు వట్టి తొందరమనిషిలెండి ! మొదటి పని వెనుకా, తరువాత పని ముందూ చేస్తుంటాడు బహుశ, ఈపాటికి మా చెల్లాయి గ్రహించేవుంటుంది ఏమంటారు ?'' అన్నాడు సుధాకర్, సరస్వతితో

''బాగా చెప్పారు నిజాన్ని కాచి వడబోసి నట్లు '' అంటూ ఒప్పేసుకుంది సరస్వతి

''రాబోయ్ ! అప్పుడే అన్నాచెల్లెలూ, ఏకమైపోయారు ! ఇంకేందారి '' అన్నాడు రామారావు

అందరూ నవ్వేశారు

''అది సరేగాని, మకాం ఎక్కడ ?'' — లడిగాడు రామారావు

''హోటల్లో ''

''సరే నేనిక్కడ వుంటున్నట్లు నీకు తెలీదుకనుక, ఈసారికి క్షమించి వదిలేస్తున్నాను రేపు ఆదివారం కాబట్టి మా ఇంటికి భోజనానికి రావాలి '' అంటూ భార్యవైపు తిరిగి ''ఏమంటావ్ !'' అన్నాడు

''తప్పకుండా వస్తారు '' అంది సరస్వతి నవ్వుతూ

సుధాకర్ కూడా నవ్వేశాడు ''నువ్వే



ఏటిలోని కెరటాలు

అడిగితే తప్పకుండా రాకపోయేవాడినే ! చెల్లెమ్మ మాట కాదనలేక వస్తున్నాను !'' అన్నాడు

''బ్రతికించావ్ !'' అన్నాడు రామారావు

''నువ్వుకూడా రావాలి లరుణా !'' అంది సరస్వతి, అరుణవైపు చూసి !

''అబ్బే నేనెందుకూ !'' అరుణ తడబడింది

''నీది చాదస్తం కాకపోతే, అరుణను వేరే పిలవాలా ? పిలిస్తే రాననే అంటుంది అందుకని ఆ సమయానికి లాక్కొని వచ్చేయటమే !'' అన్నాడు రామారావు

అప్పుడే, సుధాకర్ అరుణవైపు పరిశీలనగా చూశాడు తెల్లగా, నాజూగ్గా, కుందనపు బొమ్మలా వుంది నీలిరంగు జపాన్ జార్జెటుమీద, అదేరంగు 'బ్లౌజు' వేసుకుంది వదులుగా వేసుకున్న జడలో ఒకే ఒక గులాబి ముడిచింది

'ఎంత బావుందీ పాప ! ఇంతసేపూ చూసుకోనేలేదు ' అనుకున్నాడు ఆశ్చర్యంగా !

మర్నాడు, అనుకున్న వేళకు ఎడ్రసు వెతుక్కుంటూ రామారావు ఇంటిని చేరుకున్నాడు

''రా రా ! ఇంకా రాలేదేమా ? అని చూస్తున్నాను ఈ విశాల హైదరాబాదులో ఏమూలనైనా తప్పిపోయావేమోనని మీ చెల్లాయి వకటే కంగారు ! ఆపద్బాంధవుడిలా సమయానికి వచ్చి రక్షించావు ! లేకుంటే, నన్ను బయటకు తరిమేదే '' అన్నాడు రామారావు

''అరెరె అలా అని తెలిస్తే నేను కాస్త లేటు చేసేవాడినే '' అన్నాడు సుధాకర్ నవ్వుతూ

ఇంతలో సరస్వతి వచ్చి పలకరించింది !

''మీరు మాట్లాడుతూ ఉండండి వంట అయిపొవచ్చింది ఈలోగా కాఫీలు యిస్తాను !'' అంది

మిత్రులిద్దరూ కాఫీలు త్రాగి, లోకాభిరామాయణంలో పడ్డారు

'అరుణ రాలేదా ?' అని అడగాలను కొని, బాగుండదని అడగడం మానేసి, ఎక్కడయినా కనబడుతుందేమోనని దొంగతనంగా గమనించసాగాడు సుధాకర్

ఏదో చెప్తూ, సుధాకర్ అన్యమనస్కత గ్రహించి ఆశ్చర్యంగా చూశాడు రామారావు !

''నా మాటలు వింటున్నావా ?'' అన్నాడు నుదురు చిట్లించి

ఓ వింటున్నాగా చెప్పు చెప్పు!''

''ఏం చెప్పనూ ''

''నువ్వేదో చెప్తున్నావుగా అదే ''

రామారావు నవ్వాడు ముందుకు వంగి

''లరుణేనా ? వచ్చిందిలే ! వంటింట్లో మా ఆవిడ దగ్గరుంది పిలవనా !'' అన్నాడు మెల్లగా, గొంతు తగ్గించి

సుధాకర్ కంగారుపడ్డాడు ''వద్దు వద్దు ఆ పిల్లకోసం నేనేం చూడ్డంలేదు!'' అన్నాడు

''గ్యాస్ కొట్టకోయ్ అగ్గిరాముడా ! ఇందాకటినుండి నీ వాలకం కనిపెడుతున్నాలే!'' అన్నాడు రామారావు నవ్వుతూ

''అయినా, ఘటికుడివే మొత్తంమీద ! అయినదగ్గరే కన్నువేశావ్ ! మనలో మన మాట వాళ్లుకూడా మనవాళ్లే !'' అన్నాడు మళ్లీ

''మనవాళ్లేనా ?'' సుధాకర్ సంబరంగా అన్నాడు

రామారావు గట్టిగా నవ్వేశాడు ''చూశావా ! దొరికిపోయావ్ ! చిన్నప్పుడు దొంగాటలోకూడా ఇట్టే దొరికిపోయేవాడివి వట్టి అర్భకపు వెధవ్వి '' అంటూ ఆప్యాయంగా తిట్టి ''అమ్మాయ్ అరుణా '' అంటు కేక వేశాడు

''వస్తున్నా '' అంటు బదులిచ్చి, ఆ వెనుకనే వచ్చింది అరుణ !

''ఇలా కూర్చో నీతో పనుంది !'' అన్నాడు రామారావు

అరుణ కూర్చుంది

''మీ కాలేజి విషయాలు అడగాలని సుధాకర్ అంటేనూ నిన్ను పిల్చాను !'' అని, సుధాకర్‌వైపు తిరిగి ''అడగరా పక్షిరాజా ! ఇంతసేపూ నా ప్రాణాలు తీశావ్‌గా ! తనే వచ్చింది అడుగు !'' అన్నాడు విసుగ్గా ఫోజుపెట్టి

''నేనా '' లని ఆశ్చర్యపోయి ''అంతా వట్టిదే '' అన్నాడు సుధాకర్ కంగారుగా !

''హర్నీ '' అంటూ ఆశ్చర్యం అభినయించి ''మొత్తానికి గడుసుపిండానివిరా ! ఇంతసేపు 'అరుణ అరుణ' అంటూ కలవరిస్తే, ఆ పిల్లతో మాట్లాడే పనుందేమో

అనుకొని తనను పిల్చాను !'' అన్నాడు రామారావు, అమాయకంగా

పెదాలు బిగించి, చిన్నగా నవ్వుకుంది, అరుణ

''ఆహా విడీవిడని లేత గులాబిలా ఉంది చేపట్టే అదృష్టవంతుడెవడో ?'' అనుకున్నాడు సుధాకర్, తన్మయంగా చూస్తూ

సరస్వతి వచ్చి పిలవడంతో అందరూ భోజనాలకు లేచారు భోజనాల దగ్గరకూడా అరుణ ఎక్కువగా మాట్లాడలేదు

'మాట్లాడకపోతేనేం దొంగచాటుగా నన్నే చూస్తున్నాది చాలు !' అనుకున్నాడు, ఆమెవైపు వీలయినంత ధైర్యంగా చూస్తూ, సుధాకర్

భోజనాల తరువాత అరుణ వెళ్లిపోయింది

మరి కాస్సేపు కూర్చుని ''నేనూ వస్తా(నా రేపే ప్రయాణం కొద్దిగా పనుంది చూసుకోవాలి '' అన్నాడు సుధాకర్, లేవబోతూ

''కూర్చోవోయ్ ! పూర్తిగా వినకుండా వెళ్లిపోతావేం ? రాజారావుగారు పేరుమోసిన లాయరు ఇప్పుడు ప్రాక్టీసు మానుకున్నా, చిత్తుగా సంపాదించి ఉంచారు అరుణ కాక, ఇంకొక అబ్బాయి, అమ్మాయి ఉన్నారు వాళ్లు కూడా ఈవాళ రావలసిందే ! కానీ ఊళ్లో లేరు వరంగల్లులో వాళ్ల చిన్నాన్న గారున్నార్లే అక్కడికి వెళ్లారు ఇహపోతే అరుణ చదువు ఈ ఏడాదితో పూర్తి అయిపోతుంది బి ఏ పూర్తికాగానే నీవంటివాడ్ని చూసి పెళ్లి చేసేద్దామని, అప్పుడెపుడో రాజారావుగారు అన్నట్లు జ్ఞాపకం!'' అన్నాడు రామారావు సరస్వతి కళ్లు పెద్దవి చేసి భర్తవైపు ఆశ్చర్యంగా చూసి, తరువాత ఏదో అర్థమయినట్లు తల ఊపింది

''నీ కబుర్లకేంగాని నేవెళ్లొస్తా! వస్తానండి '' అంటూ భార్యాభర్త లిద్దరికీ విడివిడిగాచెప్పి బయటకు నడిచాడు సుధాకర్

రామారావు వీధి గుమ్మంవరకూ కూడా వెళ్లి ''వైజాగ్ వెళ్లగానే లెటర్ వ్రాయి '' అన్నాడు

''ఏమిటండీ ఇది '' సుధాకర్ వెళ్లగానే నిలదీసి అడిగింది సరస్వతి

''ఏముంది ? కళ్యాణఘడియ వస్తే అన్నీ ఇలానే జరుగుతాయట మీ అరుణ పెళ్లి ఖాయంచేశాను '' అన్నాడు రామారావు

''మీరా !'' అంటూ ఆశ్చర్యపోయి

''ఇంతకూ అరుణ నాన్నగారు అంగీకరిస్తారా? అసలు ఆ పిల్ల అభిప్రాయం ఏమిటో '' అంటూ ఏదో చెప్పబోయింది సరస్వతి

''అదంతా నీకెందుకోయ్ బుల్లెమ్మా ! చూస్తూండు ! ఈ వేసవిలో అరుణ పెళ్లి జరిగితీరుతుంది నా మాటంటే మాటే, తిరుగులేదు '' అన్నాడు రామారావు

రామారావు మాటలో వున్న గొప్పతనం సంగతి ఎలావున్నా సుధాకర్ విశాఖ వెళ్లిన తరువాత, అరుణ విషయం ప్రస్తావిస్తూ, హైదరాబాదు వెళ్లి రాజారావుగారితో మాట్లాడవలసిందని బరంపురంలో వున్న తండ్రి శివరావుగారికి వ్రాయడం, అబ్బాయి పెళ్లికి అంగీకరించాడని సంబరంగా ఆయన హైదరాబాదు వెళ్లి, కానీ కట్నంలేకుండా అంతా సెటిల్‌చేసుకు రావడం ఇట్టే జరిగిపోయాయి

''కట్నంలేకుండా పెళ్లేమిటి ? మంచి నిర్వాకమే, వాడికి మతిపోతే, మీ మతే మయింది !'' అంటూ దుర్గమ్మ గోల పెట్టింది

''సర్లే ఊరుకో మనకు లేదా ఏమిటి? వాళ్లను దేవురించటానికి ఉన్నది ఒక్కడే నాయె !'' అంటూ సర్దిచెప్పబోయారు శివరావుగారు

''లేదనే అందరూ తీసుకుంటున్నారా ? అది ఆచారం అంతే !'' మొండికేసింది దుర్గమ్మ


ఇక వేరే గత్యంతరంలేక ''నువ్విలా అడ్డుపెడితే ఈ పెళ్లి ఆగిపోతుంది వాడిక పెళ్లే చేసుకోడు '' అని ఆగ్నేయాస్త్రిన్ని ఉపయోగించారాయన

దానితో దుర్గమ్మ నోరు కట్టుబడినా, కట్నంలేకుండా పెళ్లేమిటని, ఆవిడ ధుమ ధుమ లాడుతూనే వుంది

ఇది, ఇటువంటి బాలారిష్టాలు మరికొన్ని దాటి, మొత్తంమీద పెళ్లికాస్త దిగ్విజయంగా, అట్టహాసంగా అయిపోయింది తరువాత, అమ్మాయిని కాపురానికి పంపిస్తూ, తోడు వచ్చింది జానకమ్మ

కోడలు కట్నం తేలేదనే అసంతృప్తి వున్నా ఆ పిల్ల తెచ్చిన సారె చూసి కొంత తృప్తిపడింది దుర్గమ్మ

అయినా, కోడలు ఆలస్యంగా లేవడం తలవంచుకొని, ఇంటిలో పకమూల అందరు కొత్తకోడళ్లా చేసేట్లు కూర్చోక పోవడం, అస్తమానం కొడుకు గదిలోనే



కూర్చోవడంవంటి పనులు దుర్గమ్మకు బొత్తిగా నచ్చలేదు

దానికితోడు, ఆడపడుచు సావిత్రికూడా, కోడలుపిల్ల ప్రవర్తనపట్ల నిరసన ప్రకటించేసింది

భర్తకు, కొడుక్కు జడిసి వూరుకుంది దుర్గమ్మ

అయినా, మనసులోని కసి కక్కేయాలి కాబట్టి, చిన్న చిన్న విసుర్లు, వియ్యపురాలికి వినపడేలా ప్రారంభించింది

అరుణ అలవాట్లు జానకమ్మకు బాగా తెలుసు అందుకే అత్తవారింటికి బయల్దేరబోయే ముందే, అక్కడ ఎలాఉండాలో, అంతా నూరిపోసి ''కాస్త సర్దుకుపోవాలే తల్లీ !'' అంటూ బోధించింది

''అలాగేలేవే '' తేలిగ్గా కొట్టిపారేసింది అరుణ

అరుణకు కాలేజి పదిగంటలకు అందుకని తాపీగా తొమ్మిదింటికి లేచి, ఆదరాబాదరా అన్ని పనులూ ముగించుకొని, కాలేజీకి వెళ్లేది

ఎవరైనా ఏమైనా అంటే, ముఖంమీదే ఈడ్చికొట్టినట్లు సమాధానం యిచ్చేది

అనవసరంగా మాట్లాడదు కథలన్నా, కవిత్వమన్నా చెవికోసుకుంటుంది

స్థూలంగా ఇవీ అరుణ హాబీలు !

"ఏమిటా పొగరు ? ఆడపిల్లవుకావూ ? కొంచెం అణకువ నేర్చుకో !" అంటూ కోప్పేది జానకమ్మ

"అబ్బ ! ప్రతిదానికి ఆంక్షలు పెట్టకు ! ఆడపిల్లయితే మాత్రం మనిషి కాదా ? అన్నిటికి నువ్వు భయపడిపోయి, నన్నూ భయపెట్టకు నాకసలే చిరాకు " అంటూ తల్లిని గదమాయించేది

చేసేదిలేక, చెప్పి ప్రయోజనం లేక, చివరకు కూతురి విషయాల్లో జోక్యం కలిగించుకోవడం మానేసింది జానకమ్మ రాజారావు గారుకూడా అన్నింటిలో కూతురిపక్షమే

"అమ్మాయి విషయం పట్టదేం మీకు ?" అని నోరుజారి, ఆవిడ ఎప్పుడైనా అడిగితే, ఆయన నవ్వేసేవారు

"పోనిద్దూ చిన్నపిల్ల ! రేపు పెళ్లయితే ఈ సర్దాలు ఎలానూ ఉండవు ! ఇప్పుడే, ఏం తీర్చుకున్నా !" అనేవారు

'అయినా అత్తవారింట్లో మన యిష్టమంటే, ఎలా సాగుతుంది ' అనుకుంది జానకమ్మ

ఇంతలో స్నానాదులు ముగించుకొని వచ్చింది అరుణ

"చూడమ్మా మీ అత్తగారు కోప్పడుతున్నారు ! అంటున్నానని మరోలా అనుకోకు అస్తమానం మీఆయన గదిలోనికి వెళ్లకు ! నువ్వూ అతనూ చిలకా గోరింకల్లా ఉండాలనే నేను కోరేది కానీ, ఈ నాలుగు రోజులయినా కాస్త సర్దుకుపోవాలి " అంది జానకమ్మ

అరుణ విచిత్రంగా చూసింది "అదేమిటమ్మా ! ఆయన, వచ్చి కూర్చోమంటే వెళ్లకుండా ఎలా ఉండను ? బాగుంటుందా ?" అంది కొంచెం కోపంగా

జానకమ్మ ఏదో చెప్పబోయేలోగా దుర్గమ్మ వచ్చింది

"ఏమమ్మా లేచావా ? కాస్త ముస్తాబవు పక్కింటి మామ్మగారు నిన్ను చూడ్డానికి వస్తామన్నారు " అంది, తెచ్చిపెట్టుకున్న నవ్వుతో

"ముస్తాబయే ఉన్నానండి !" అరుణ, చాలా సాధారణంగా అంది

దుర్గమ్మ, ముఖం చిట్లించి అదోలా చూస్తూ వెళ్లిపోయింది

"అలాగేనటే సమాధానం చెప్పడం ?" అంటూ కోపంగా విరుచుకుపడింది జానకమ్మ, ఆవిడ అటు వెళ్లంగానే

"నేనేమన్నానే ! అయినా, ఎవరో చూడ్డానికి వస్తే ఈ సింగారం చాలదూ ! గంగిరెద్దులా తయారుకాకపోతే, ఆ వచ్చేవాళ్లకు కనిపించనా, ఏమిటి ?" — అరుణ కోపంగా అని, మేడమీదకు వెళ్లిపోయింది

ఏటిలోని కెరటాలు

జానకమ్మ, చేసేదేంలేక చిన్నగా నిట్టూర్చింది

సరిగ్గా, పదిగంటలకు వచ్చింది పక్కింటి మామ్మగారు

"రండి, పిన్నిగారూ, రండి కూర్చోండి " అంటూ ఆవిడను సోఫాలో ఆశీనురాలినిచేసి, జానకమ్మవైపు చూసి "అమ్మాయిని కాస్త పిలవండి, వదినా !" అంది దుర్గమ్మ

తరువాత, మామ్మగారివైపు తిరిగి "కోడలు అబ్బాయిదగ్గర ఉందండి, పిన్నిగారూ ! క్షణంలో వచ్చేస్తుంది " అంది కాస్త కసిగా

"అవ్వ ఇదేం చోద్యమే " అంది మామ్మగారు వింతగా !

ఆమెగారు వచ్చేముందే, ఇక్కడి వ్యవహారం కాస్త, దుర్గమ్మ వెళ్లబోసుకుందని జానకమ్మ గ్రహించింది

ఇంతలో అరుణ కిందికి దిగివచ్చింది

"మామ్మగారికి నమస్కారంచెయ్యమ్మా" అంది దుర్గమ్మ

"నమస్కారమండి !' అంటూ, ఆవిడ ఎదురుగా కుర్చీలో కూర్చుంది అరుణ

"కాళ్లకు నమస్కారంచెయ్యి " అని జానకమ్మ వకవైపునుండి సైగ చేస్తున్నా, అరుణ చూడలేదు

దుర్గమ్మ ముఖం కందగడ్డలా అయిపోయింది

మామ్మగారు ఇబ్బందిగా కదిలి, కళ్లు చిట్లించి అరుణవైపు పరీక్షగా చూసింది

"ఏం చదువుకున్నావే, పిల్లా !" అంటూ ఇంటర్వ్యూ ప్రారంభించింది

"బి ఏ పరీక్ష వ్రాశాను ఇంకా రిజల్ట్సు రాలేదు " అరుణ బింకంగా చెప్పింది

పై వారమే

గాలిపటాలు

నాటకం ప్రారంభం !

"ఎంత చదివినా ఏం లాభం లే ! ఆడది చదివి ఉద్యోగాలు చేయాలా ఊళ్లేలాలా ? భర్తకు వండిపెట్టి, పిల్లలకు సంరక్షణ చేయడమేగా ఆ మాత్రందానికి బి ఏ ఎందుకే !"

మామ్మగారి మాటలకు అరుణకు కోపం వచ్చింది

అయినా మాట్లాడకుండా వూరుకుంది

"అమ్మయ్య " అనుకుంది జానకమ్మ, గండం గడిచినట్లు

అంతటితో మామ్మగారు వూరుకోలేదు

"చదువుకున్న పిల్లల్తో ఇదే చిక్కమ్మా ! మారోజుల్లో భర్త ముఖం ఏ అర్థరాత్రపుడో చూసేవాళ్లం ఈ రోజులే వేరు !" అంది, సాగదీస్తూ

"అర్థరాత్రి వరకూ, భర్తముఖం తప్ప అందరి ముఖాలూ చూసేవాళ్లన్నమాట !" రపీమని అనేసింది అరుణ విసురుగా

మామ్మగారు బిత్తరపోయింది

దుర్గమ్మ, జానకమ్మవైపు మింగేసేలా చూసింది

జానకమ్మ గుండెలు దడదడలాడాయి

"ఏమిటది ? పెద్దవాళ్లతో అలాగేనా మాట్లాడ్డం !" అంటూ కోప్పడింది

అరుణ చర్రున లేచి నిలబడింది "పెద్దవాళ్లేమిటమ్మా ! పెద్దవాళ్ల తీరే ఇదా ? నా వ్యక్తిగత విషయాలు మాట్లాడే అవసరం ఈవిడకేముంది ? నేనెలా వుండాలో నాకు బాగా తెలుసు !" అంటూ విసవిసా వెళ్లిపోయింది

మామ్మగారు నిర్ఘాంతపోయి, అంతలోనే తేరుకుని "వస్తానే దుర్గా ! ఏదో పెద్దముండను చూసిపోదామని సర్దాపడి వచ్చాను నీ కోడలు తగిన మర్యాదే చేసింది " నిష్ఠూరంగా అని, వెళ్లిపోయింది

"ఏమయినా అనుకోగాని వదినా, పిల్ల వరసేం బాగాలేదు పరువుగా బ్రతుకుతున్నాం మా పరువు దక్కనిచ్చేలాలేదు మీ అమ్మాయి " అంది కోపంగా దుర్గమ్మ

కళ్లనీళ్ల పర్యంతమే అయింది జానకమ్మకు

'దాని కాపురంలో ఏ కలతలూ లేకుండా చూడు స్వామీ ! చిన్నపిల్ల, పెడసరతనం! తెలుసుకునే వయసూ, చెప్తే వినేపాటి జ్ఞానం లేవు అంతా నీదే భారం ' అంటూ మొక్కుకుంది ఏడుకొండలవాడిని

(ఇంకా వుంది)

తారాపథానికి విజయం చేస్తున్న వై. విజయ



విరిసిన విజయ!

"తల్లిదండ్రులు" చిత్రంలో తళుక్కున మెరుపులా మెరిసింది ఓ నూతన తార. చంద్ర బింబంలాంటి ముఖవర్చస్సు, చెమక్, చెమక్‌మని మెరిసే మేని అందం, తేనె పలుకులు చిలికే గళము, చిరునవ్వులొలికే చిరుపెదవులు, మీనంలాంటి కను పాపలు, ఆ తారకు దేవుడిచ్చిన వరాలు. ఇంతకీ ఎవరా తార! "తల్లీ కూతుళ్ళు" చిత్రంలో మూగ పిల్లగా నటించి, "భేష్" అనిపించుకున్న వై. విజయ.

అభినయం, అభిలాష

విజయ కడపలో 1956 ఫిబ్రవరి 8 న జ్ఞానయ్య, బాలమ్మలకు జనించింది. స్కూలు ఫైనల్ వరకు కర్నూలులో చదివింది. చిరుప్రాయం నుండి నటి కావాలన్న అభిప్రాయం లేకపోయినా, శాస్త్రీయ నాట్యం నేర్చుకోవాలన్న అభిలాష వుండేదట విజయకు. రేడియో ప్రక్కన కూర్చొని పాటలను వింటూ, తదనుగుణంగా తనకు తోచిన రీతిలో రకరకాల అభినయాలు చేసేదట. "పాఠశాలలలో అయితేనేమి, పురప్రముఖుల కోరికపై అయితేనేమి, కళాశాల ఉపాధ్యాయులిచ్చే ప్రోత్సాహంవల్ల అయితే నేమి, సినిమా రికార్డులకు తగినట్టు నాట్యాభినయం చేయడం నాకెంతో ఆనందంగా వుండేది" అంటోంది అందమైన విజయ.

1967 లో "లవకుమార్" అనే ఏకపాత్రాభినయం నెప్జా (నెల్లూరు) వారు మద్రాసులో జరిపిన నాటక పోటీల్లో ప్రదర్శించి, ప్రశంసావర్షం అందుకొంది, భవిష్యత్తును ఆశించే విజయ. అదే తరుణంలో విజయ కన్ను వెంపటి చినసత్యంగారి నృత్య నికేతన్‌పై బడింది. ఆదినుంచి డాన్సు అభ్యసించాలని అభిలషించే విజయ రెండు వత్సరాలు నాట్యంలోని ముఖ్య రకాలను క్షుణ్ణంగా నేర్చుకుంది.

"ఓ శుభముహూర్తాన రామవిజేత బాబూరావుగారు తమ "తల్లిదండ్రులు" చిత్రంలో చక్కటి పాత్రనిచ్చారు. అలా ఆరంభమైంది నా తెర జీవితం. మరుగున పడివున్న నాలోని కళాపిపాసను వెలికితెచ్చిన బాబూరావుగారికి నేనెప్పుడూ ఋణపడివుంటాను" అంది విజయ.

"తెరకు పరిచయం చేసింది వారైతే, పరిశ్రమలో నన్ను స్థిరపరచింది ఎన్. టి. రామారావు గారు. వేషం దొరక్క నిరాశతో స్వగ్రామం తిరిగి వెళ్లిపోదామని అనుకొంటున్న సమయంలో, వారి చిత్రమైన "శ్రీకృష్ణ సత్య"లో జాంబవతి పాత్ర నిచ్చి, చేయూతనిచ్చారు. షూటింగు సమయానికి వూర్లో లేకపోయినా, నా పాత్రను మరొకరికి ఇవ్వకుండా, నాకే యిచ్చి, వారి ప్రక్క నటించే భాగ్యం కల్గించిన వారి హృదయ విశాలతను ఎన్నటికీ మరువలేను" అంటోంది "గంగ-మంగ"లో వాణిశ్రీ చెల్లెలు వేషధారి విజయ.

ప్ర: అడుగుపెట్టడం తేలికే అయినా, అడుగు ముందుకు వేయడం కష్టం అని తెల్సిగూడా సినిమా లోకంలోకి రావాలని వుబలాటపడడానికి కారణం? ఏమిటో అంతటి ఆకర్షణ అందులో?

జ: కారణాలు చాలా వున్నాయి. కళాతృష్ణ, కళాభిమానం, కళాసేవ ఇవి కొంతమందిని చిత్ర పరిశ్రమవైపు పురికొల్పవచ్చు. పేరులోవున్న తారలను చూచినపుడల్లా, తాముగూడా తమ నేర్పును చూపించి, ఎందుకలా గొప్పవారు కాకూడదు అన్న నమ్మకంతో, ఆశతో ముందుకురుకుతారు కొందరు. ఆకర్షణీయమైన డ్రస్సులను, హేర్ డ్రస్సులను అలంకరించుకోవాలని, సుందర ప్రదేశాలలో ప్రమోదంతో గడపాలని, వివిధరకాల మనస్తత్వంగల మనుషులమధ్య మసలాలని, వువ్విళ్లూరేవారు మరి కొందరు. "క్రొత్తవాళ్లు కావాలి" అన్న ప్రకటనలను చూచి పరుగెత్తుకొచ్చేవారు ఇంకొందరు.

ప్ర: నటనకు భాష అర్థమౌతుందా? ఒకే భాషలో నటించిన తార మరొక భాషలో నటించినపుడు ఏదో విభేదం కన్పడుతుంది కారణం?

జ: భాషా విభేదమే ప్రథమ కారణం. ఒక్కొక్క భాషలో ఒక్కొక్క విధంగా అభినయం చెయ్యాలి. తమిళ భాషలో నటించేపుడు, వాక్కులోనూ, భావ ప్రకటనలోనూ కాస్త మోతాదు మించుతుంది. అదే హిందీ రంగంలో అయితే చాలా తేలికగా, హాయిగా, ఈజీగా వుంటుంది. నటనగానీ, భావ ప్రకటనగానీ. నటిగానీ, నటుడుగానీ లోపాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించినా, ఏదో వెలితి కన్పడుతుంటుంది (భాష మారినపుడు). కానీ నటనకు భాష ఎలాంటి పరిస్థితుల్లోనూ అడ్డంకాదు. మాతృ భాషలో కాకుండా మరొక భాషలో నటించేపుడు, సాధ్యమైనంతవరకు తప్పు దొర్లకుండా మాటను వుచ్చరించాలని, దర్శకుని సూచనను క్రమబద్ధంగా అనుసరించాలన్న భయం, బాధ్యత ప్రతి తారకు వుంటుంది.

ప్ర: వ్యాంపు లేక విక్ష్ణీ పాత్రలు వేసి, సాత్విక పాత్రలను వేయడంవల్ల ఆర్టిస్టు పేరుకు హానికలిగే ప్రమాదం వుందా?

జ: ఏకధాటిగా వ్యాంపు పాత్రలలో కనిపించి వెనువెంటనే సాత్విక పాత్రలు చేపట్టడంవల్ల, రెండు రకాల పాత్రలను సైమల్‌టేనియస్‌గా వేయడం వల్ల, ఆర్టిస్టు పేరుకు నష్టం కలగకపోయినా, విమర్శలకు గురికావల్సివస్తుందేమో! సాత్విక పాత్రలలోకి నటులు చొచ్చుకుపోయినా, ప్రజలు మెచ్చుకొనే సరికి కొంతకాలం పడుతుంది. వ్యాంపు నుంచి సాత్విక పాత్రలలోకి వెళ్లి పేరు సంపాదించడానికి కొంత గ్యాపు పట్టినప్పటికీ ఫరవాలేదు. కానీ సాత్విక పాత్రలను వేస్తూ, వ్యాంపు పాత్రలను వేయడం మొదలిడితే నానా రభస పాలౌతారు తారలు.

ప్ర: క్రొత్తగా వచ్చే ప్రతి తార అక్కినేని సరసన నటించాలని అనుకోవడానికి కారణం?

జ: పువ్వుకున్న వాసనవుబట్టే దారానికికూడా ఆ వాసన వస్తుంది. అడవిలోని గంధపుచెట్టు వాసన, చుట్టుప్రక్కల చెట్లన్నింటికి సోకుతుంది. అక్కినేని నాగేశ్వరరావుగారి ప్రక్క నటిస్తే, నటనలో ఏదో కొంత నేర్చుకోగలమని, తమలో అంతర్గతమైయున్న నటనాపటిమను ప్రదర్శించే అవకాశం కల్గుతుందని అందరి భావన. ఆ నిజాన్ని ప్రజలెప్పుడో గుర్తించారు. ఆ మహానటుడి ప్రక్క నటించేపుడు, మామూలుగా కనిపించే నటుడుగానీ, నటిగానీ, నటనలో ఏదో క్రొత్త పుంతలు త్రొక్కినట్టు స్ఫురిస్తుంది. పరిశ్రమను చూచి ఆనందించే వారే అక్కినేనిగారి సరసన నటించాలని ఆశపడుతున్నపుడు, ఆ పరిశ్రమలో వుంటున్న మాలాంటి వారికి ఆ ఆశయం వుండడం తప్పుకాదనుకుంటా.

ప్ర: "ఛైర్మన్ చలమయ్య" లో మీకా పాత్ర ఎలా లభించింది? అది ఎలాంటి పాత్ర?

జ: "కాకతాళీయంగా ఎప్పుడో ఒకసారి చూచారు నన్ను దర్శకులు రామినీడుగారు. అప్పుడే చెప్పారు నేను తీసే చిత్రంలో ఓ మంచి పాత్ర నిస్తానని. ఇచ్చిన మాటప్రకారం నన్ను మరచిపోకుండా వారి "ఛైర్మన్ చలమయ్య" చిత్రంలో నాకు వేష మిచ్చారు. ఇంతవరకు నేను నటించిన పాత్రలన్నింటిలోకి ఈ పాత్ర నాకు చాలా బాగా నచ్చింది. ఇక ఎలా చేశానన్న విషయం ప్రజలకు, పాత్రికేయులకు వదలివేయడం సమంజసం.

మగవాడి మాయ మాటలకు లొంగి మోసపోయిన మగువ కన్నీటి కథ నాది. అమాయకత్వాన్ని ఆసరా తీసుకొని ఎంతమంది, అబలల జీవితాన్ని అమానుషంగా నాశనం చేస్తున్నారో నా పాత్ర ఋజువుపరుస్తుంది. పదుగురి పరితాపానికి నోచుకునేట్టు నా పాత్రను మలిచిన దర్శకులు రామినీడు గారికి నేను సర్వదా కృతజ్ఞురాలను" అని పలికింది విజయాన్ని ఆశించే విజయ. — **శ్రీనివాస్**

చిన్నారి చిలిపి చేష్టలు



ఆడపిల్లలు లేని మా అత్తగారికి బుజ్జి అంటే ప్రాణం.

మా బుజ్జికి మూడేండ్లు వచ్చాయి. నా కపుడు రెండో పాప బేబీ పుట్టింది. చంటిపాప అయిన బేబీకి ప్రతిరోజూ నలుగుపెట్టి స్నానం చేయించి, పౌడరు రాసి, బొట్టు, కాటుక పెట్టడమూ, బేబీకి జోల పాట పాడి నిద్రపుచ్చుడమూ అంతా బుజ్జి ఆసక్తితో గమనించేది.

ఒక రోజున బుజ్జివాళ్ళ నాన్నమ్మ గారి దగ్గరికెళ్ళి, అమ్మకు పాపాయి ఉంది నాకేమో లేదు. "నాకూ పాపాయి కావా"లంటూ పేచీ పెట్టింది. ఎంత చెప్పినా వినకపోయేసరికి మా అత్తగారు, కొండపల్లి బొమ్మను

"పాపతల్లి!"

బుజ్జి చేతికిచ్చి, ఇదిగోనమ్మా నీ పాప అన్నారు. బొమ్మను చూసిన పాపాయి ఆనందానికి అవధులు లేవు. ఆ రోజు మొదలుకొని బుజ్జి నన్ను అనుసరిస్తూ, బేబీకి చేసిన పనులన్నీ తు. చ. తప్పకుండా బొమ్మకు చేసేది! బొమ్మకు చన్నీళ్ళు పొయ్యవచ్చును బుజ్జీ! అంటే; "తప్పు బొమ్మ అన కూడదు. పాపాయికి కోపం వస్తే ఏడుస్తుంది, చన్నీళ్ళు పోస్తే పాపాయికి జలుబు చేస్తుంది" అనేది.

మా అత్తగారు బుజ్జికి వంత పలికేవారు. అత్త[illegible]తో బిందెడు వేడినీళ్ళు పెట్టించుకొని, రెండు పీటలు వేసికొని, బేబీకి తోమే సబ్బు బొమ్మకు రాసి అరగదీసేది బుజ్జి. అలా కూడదంటే, "మా పాపాయి వల్లగావుంది, తెల్లగారావద్దూ" అనేది. బొమ్మ పాపాయికి పౌడరు రాసి, బొట్టూ, కాటుకా పెట్టి, గౌను క్రింద పెట్టుకొని పాలిచ్చి, జోల పాటలు పాడి, వాళ్ళ నాన్నమ్మగారు బుజ్జికి నేర్పిన కథలు, పాటలూ బొమ్మ పాపాయికి వినిపించేది బుజ్జి. బొమ్మ పాపాయిని మెత్తటి పక్క మీద పండుకోబెట్టేది. ప్రతీ విషయంలోనూ బేబీకి బొమ్మ పాపాయిని పోటీ పెట్టేది.

బొమ్మ పాపాయే సర్వం అని తలంచే బుజ్జిధోరణి ఎలా మారుతుందా? అని చాల బాధపడినాము. అందులకుగాను అత్తగారూ నేనూ



ఒక ఉపాయం ఆలోచించాము.

ఒక రోజు మా అత్తగారు బుజ్జి

పులి ! పులి ! !

మా అమ్మాయి జ్యోతి ఏడాదిన్నర వున్నప్పుడు జరిగిన సంగతిది దానికి అప్పుడప్పుడే మాటలొస్తున్నాయి కాని అన్నీ జ్ఞాపకం వుండేవి, అన్నీ అర్థం అయ్యేవి

ఒకరోజు నేను దొడ్లో ఆరవేసిన బట్టలు తీస్తున్నాను, బాగా వర్షం వచ్చేలాగుంటే మా జ్యోతి మా పక్కవాళ్ల బాబు (మా పాప ఈడు వాడే) వాకిట్లో ఆడుకుంటున్నారు ఇంతలోకి బాబు గట్టిగా ఏడవటం, 'పులొచ్చి పులొచ్చి అమ్మా పులొచ్చి' అని మా పాప అరుపులు వినిపించాయి వాకిట్లో మొక్కలు అవీ వున్నాయి! ఏ గొడ్లు వచ్చాయో పిల్లల్నికూడ కుమ్మేస్తాయని నేను హడావిడిగా పరిగెత్తుకుంటూ వెళ్లాను కాని ఏ గొడ్లూ లేవు

మా జ్యోతి యింకా గంతులేస్తూ



'పులి పులి' అని అరుస్తోంది నాకేం అర్థంకాలేదు "ఏమిటే?" అని అడిగాను దాన్నిపట్టుకుని

అది ఆకాశంవంక చూపిస్తూ 'పులమ్మా పులి'అని'గాండ్రు గాండ్రు' అని, అరవసాగింది

తెల్లబోయి చూస్తున్న నేను దాని మాట లర్థంచేసుకొని నవ్వుకున్నాను ఆకాశం అంతా మబ్బుపట్టి మేఘాలు భయంకరంగా గర్జిస్తున్నాయి

పది పదిహేనురోజుల క్రితం నేను మాపక్కవిడ మాకు తెల్సినవాళ్లింటికి వెళ్లాం మా పాప బాగా అల్లరి చేస్తుంటే ఆవిడో పులి బొమ్మ ఇచ్చి 'ఇది చూశావా? గాండ్రు గాండ్రు మంటుంది' అని చెప్పారు ఇంటికివచ్చిన తర్వాత కూడ వాళ్ల నాన్నగార్కి చెప్పి 'డాడి! పులి పులి' అని అరుస్తూ ఆడుకుంది పదిహేను రోజుల తర్వాత మేఘ గర్జన వింటే పులి జ్ఞాపకం రావటం, రెండింటికి అది తెచ్చిన పోలిక చూసి నవ్వుకుంటాము

వి. శ్యామసుందరి

మన ఇంటర్వ్యూ

సినిమా హాల్లోంచి విసుగ్గా చిరాగ్గా చరచరా వస్తోంది నలుగు రమ్మాయిలతోకలసి ఓఅమ్మాయి

'అబ్బ! తలనొప్పి' అంది

'సినిమా బాగోలేదా?'

'సినిమా చూడనిస్తేగా!'

'ఎవరూ!'

'కొందరు అబ్బాయిలు సినిమాకి వచ్చారండీ! ఒహటే గోల! అల్లరి! చదువుకుంటున్న అబ్బాయిలే కానీ, మరీ పిచ్చిగోల చేశారు!' అంది ఆఅమ్మాయి



కాలేజీలో చేరి జూనియర్ ఇంటర్ చదువుకుంటున్న ఆ అమ్మాయి పేరు సి పూర్ణిమా నాయుడు

కొ ఎడ్యుకేషన్ మంచిదేకానీ — క్రమశిక్షణ లేకపోతే ప్రమాదం అంది

'అమ్మాయిలందరూ బుద్ధిమంతులూ కారు!' అని ఒప్పుకుంది 'అంతేకాదు, అబ్బాయిలందరూ అల్లరి వారు కాదు! సరదాగా వుండడం మంచిదేకానీ — హద్దులు దాటకుండా వుంటే బావుంటుంది' అని వివరించింది

పెద్ద చదువులు చదవాలనే ఆశయంగల పూర్ణిమకు గేమ్స్ అంటే చాలా యిష్టం! కారమ్స్, బాడ్మింటన్ అవీ ఆడుతుంది తెలుగు సినిమాలు బోర్! హిందీ సినిమాలు సరదాగా వుంటాయి అంటుంది! 'స్మోకింగ్' యిష్టంలేదు

శారదా, జయాభాదురి అభిమాన తారలు! ఫాషన్లంటే సరదా ఉంది! చీరె కట్టుకోడం అంటేనే ఎక్కువ యిష్టం!

(గీతా ఫీచర్స్)

చేతికి 'భగవద్గీత' పుస్తకం ఇచ్చి, ఇది చదువు బుజ్జీ! అన్నారు చిన్నారి బుజ్జి పుస్తకంలోని పేజీలు తిరుగవేసి, నాన్నమ్మగారూ నాకు చదువడం రాదుగా అంది బుజ్జి మాటలకు అత్తగారు వ్యంగ్యంగా నవ్వి, ఇంతేనా నీ గొప్ప బేబీవాళ్ళ అమ్మచూడు ఎలా చదువుతుందో, అని భగవద్గీత నా చేతికిచ్చారు

నేను పుస్తకం తెరచి, రెండు శ్లోకాలు చదివాను నేను శ్లోకాలు చదువుతుంటే బుజ్జి నా వంక ఆశ్చర్యంతోనూ, రోషంగానూ చూస్తోంది అలా బుజ్జిని చూస్తోంటే నాకు నవ్వు ఆగలేదు చటుక్కున బుజ్జిని ఒడిలోనికి తీసికొని ఏమ్మా! నీకు చదవడం రాదుకదూ! నేను నీకు చదువు నేర్పనా? అన్నాను బుజ్జి తలూపింది అప్పటి నుంచి బుజ్జి బొమ్మపాపాయిని మరచి, కాస్త చదువుమీదకి ధ్యాస మళ్లించింది

గుడివాడ శ్రీ వాణీదేవి

* "చిన్నారి చిలిపిచేష్టలు" పంపే వనితా మణులు తమ పాపలకు సంబంధించి మరుపురాని సంఘటన ఒక్కటి రాస్తేనే బాగుంటుంది అన్ని చేష్టలు రాయ నక్కరలేదు
* ఇన్లాండ్ కవరుపై స్పష్టంగా శీర్షిక పేరురాయాలి సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–3 అన్న చిరునామాకు పంపాలి వ్యక్తుల పేర పంపరాదు

సినిమా విశేషాలు

"అందరూ చూడదగిన చిత్రం!"

పల్లవి ప్రొడక్షన్స్‌వారి రంగుల చిత్రం "అందరూ దొంగలే" రషస్ చూశాను నేను చూచినది 13 రీళ్ల చిత్రం మాత్రమే చిత్రం ఆరంభమైనది మొదలు అంతము అయ్యేవరకు గిలిగింతలు పెట్టిన సన్నివేశాలు, మైమరపించిన దృశ్యాలు, జిల్ జిల్ అనిపించిన శృంగార క్రీడలు, ఒళ్లు జలదరింప చేసిన ఫయిట్ల ఫీట్లు, వీనుల విందొనర్చిన పాటల మధురిమలు, మధురమైన మాటలు నన్ను ఆనందపారవశ్యంలో ఓలలాడించాయి అన్ని తరగతుల ప్రేక్షకులకు కావలసిన తిను బండారాలు యీ చిత్రంలో వున్నాయి

దర్శకత్వం

"అందరూ దొంగలే" చిత్రానికి వి బి రాజేంద్రప్రసాద్ దర్శకుడు పాటల చిత్రీకరణలో స్పెషలిస్టు అనిపించింది కామెడీ దృశ్యాల చిత్రీకరణలో ఎక్స్‌పర్ట్ అనిపించింది ఈ చిత్రానికి ఎస్ వెంకటరత్నం, కె వి మహదేవన్, సంజీవి, కృష్ణారావు లాంటి వుద్దండులు సాంకేతిక శాఖలను చేపట్టి, ఆ శాఖల విశిష్టతను గూర్చి వేరే వ్రాయాలా?

"శోభన్-లక్ష్మి"

ఈ చిత్రంలో శోభన్, లక్ష్మి శృంగార జంటగా నటించారు ముఖ్యపాత్రలను రంగారావు, నాగభూషణం, రాజబాబు, సత్యనారాయణ, నాగేష్ పోషించారు అన్నపూర్ణా రిలీజ్

అమెరికాలో తెలుగు చిత్రం

నేను కథానాయికగా నటించే తెలుగు చిత్రం అమెరికాలో నిర్మిత మవుతుంది, అని చెప్పింది గ్లామర్ గరల్ మంజుల ఎవరి చిత్రమో చెప్పగలరా అని ప్రశ్నించాను జగపతి రాజేంద్రప్రసాద్‌గారి "బంగారు బొమ్మలు" చిత్రం అన్నదే ఆమె సమాధానం

"మరపురాని పాత్ర"

"అమెరికాలో చిత్రీకరణ జరపడం మాత్రమేకాదు 'బంగారు బొమ్మలు' చిత్రం లోని ప్రత్యేకత, ఆ చిత్రంలో నేను ధరించే పాత్ర మరపురానిది, నాకు ఎప్పటికి లభించనది" అన్నది మంజుల ఆ చిత్రంలో 'నటసామ్రాట్' నాగేశ్వరరావు కథానాయకుడు, కథకుడు, దర్శకుడు వి బి రాజేంద్రప్రసాద్‌గారే

జగపతి నిర్మించే చిత్రాలలో ఏదేని ప్రత్యేకత వుంటుంది అన్న నిజం ప్రజలకు తెలియనిదికాదు బంగారుబాబులో హెలికాప్టర్ ఫైటింగ్ ప్రత్యేకతకాదా? 'బంగారు బొమ్మలు' అమెరికాలో తయారుగావడం ప్రత్యేకత కాదా? అమెరికాలో నిర్మితమయ్యే మొదటి తెలుగు చిత్రం యిదే నేమో! హ్యాట్స్ ఆఫ్ టు ది ప్రొడ్యూసర్!



డిసెంబరు 7వ తేదీన న్యూఢిల్లీ విజ్ఞానభవనంలో రాష్ట్రపతి శ్రీ వి వి గిరి చేతిమీదుగా ఊర్వశి అవార్డు అందుకున్న మళయాళ స్వయంవరం తెనుగుతార 'ఊర్వశి శారద'

"దొరబాబుగా బంగారుబాబు"

1973లో బంగారుబాబుగా సాక్షాత్కరించిన నాగేశ్వరరావు 1974లో దొర బాబుగా ప్రత్యక్షం గాబోతున్నారు

ఫణిమాధవీ కంబైన్స్ ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మిస్తున్న చిత్రంలో అక్కినేని ధరిస్తున్న పాత్ర యిది ఈ పాత్ర చాలా గ్లామరస్‌గా వుంటుంది అని, మొత్తం 38 రకాల దుస్తులు ఆయన ధరిస్తారని నిర్మాతలు చెప్పారు ప్రాణప్రదమైన చెల్లెలికోసం, ఏం చెయ్యటానికి వెనుకాడని వుదాత్తమైన పాత్ర అక్కినేనిది యువతీ యువకుల గుండెల్లో పన్నీటి జల్లును కురిపించే శృంగార నాయకుడి పాత్ర నాగేశ్వరరావుది ఆయన చెల్లెలిపాత్రను చంద్రకళ పోషిస్తున్నది ఆయన వలపుల రాణిగా మంజుల నటిస్తున్నది సహాయ భూమికలను రాజబాబు, సత్యనారాయణ, గిరిబాబు జగ్గయ్య, గుమ్మడి ధరిస్తున్నారు ఈ చిత్రం నెగెటివ్ షుమారు 20 లక్షలు దాటగలదని అంచనా వెయ్యబడింది

'దొరబాబు' కథను గొల్లపూడి మాటలను మహారథి వ్రాశారు సంగీతాన్ని రాఘవులు, ఛాయను వి ఎస్ ఆర్ స్వామి, కళను జి వి సుబ్బారావు, కూర్పును మార్తాండ్ నిర్వహిస్తున్నారు దర్శకత్వాన్ని తాతినేని రామారావుకు అప్పగించారు నిర్మాతలు రాజేంద్రప్రసాద్ సుబ్బారావు గార్లు లక్ష్మీ ఫిలింస్ విడుదల

సంవత్సరానికి మూడు మాత్రమే చెయ్యదలచినట్టు, హీరో నాగేశ్వరరావు చెప్పారు ఇప్పుడాయన చేస్తున్న మూడు చిత్రాలు అన్నపూర్ణా పిక్చర్స్, ఫణిమాధవీ కంబైన్స్, జగపతి ఆర్టు పిక్చర్స్

నెలకు పక్షంరోజులు మాత్రమే షూటింగులో పాల్గొంటారట వెరైటీ వేషాలను మాత్రమే వేస్తారట ప్రేక్షకులకు నచ్చే పాత్రలను పోషించగలరట తన్ను పెంచి పెద్దవాణ్ని చేసిన పరిశ్రమకు, యింత వున్నత స్థితికి కారకులయిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు



"ముగ్గురమ్మాయిలు"లో భారతి

దూరం అయ్యే అభిప్రాయమే లేదట

మీరు యింకా హీరోగా నటించడం చిత్ర పరిశ్రమలో కొందరికి యిబ్బందిగా వున్నట్టు తెలుస్తోంది దీనిపై మీ వ్యాఖ్య అని ప్రశ్నించాను "నేను నటించేది మూడు మాత్రమే 70 చిత్రాలు నిర్మితమవుతున్న యీ రంగంలో నేను ఎవరికీ పోటీ కాదేమో" అన్నారు అక్కినేని

"మార్చికల్లా అన్నపూర్ణా పిక్చర్స్ పూర్తవుతుంది జూన్‌కల్లా ఫణి మాధవీ కంబైన్స్ వారిది పూర్తవుతుంది జులై నుండి జగపతి రాజేంద్ర పసాద్‌గారి షూటింగ్ ఆరంభమవుతుంది తరువాత మా ఇద్దరికథ ప్రారంభం", అన్నారు నాగేశ్వరరావు

రాముడిగా, కృష్ణుడిగా నాగేశ్వరరావు

నటసామ్రాట్‌కి బాగానచ్చిన పాత్రలు రాముడు, కృష్ణుడు అని ఆయన చెప్పగా తెలిసింది ఈ రెండు పాత్రలను ఆయన ఒక చిత్రంలో పోషించ బోతున్నారు రాముడు, కృష్ణుడు అనగానే పురాణ పురుషులు అనుకునేరుసుమా, అదేమి కాదు

గోపాలకృష్ణా ప్రొడక్షన్స్ తల పెట్టిన "మా ఇద్దరి కథ"లో అక్కినేని ద్విపాత్రాభినయం చేస్తున్నారు. రాముడు, కృష్ణుడుపాత్రల స్వభావం



"అందరూ దొంగలే"లో శోభన్, జయకుమారి

యీ పాత్రలది అని ఆయన ద్వారా తెలుసుకొన్నాను "రేజర్స్ ఎడ్జ్ క్యారెక్టర్" లాంటివి అన్నారాయన

నటరత్న చెప్పిన విషయాలు

అక్కినేనితో అరగంటసేపు గడిపిన నేను వాహినీ స్టుడియోలో తన స్వంత చిత్రం కలిశాను నేను వెళ్ళినప్పుడు మహానటి భానుమతి పండు వృద్ధురాలి గెటప్‌లో వున్నది ఆమె చూపిన హావభావ ప్రకటన గూర్చి వ్రాయాలంటే ఒక పేజీ చాలదు ఆమె ప్రక్కన ఒక అబ్బాయి మనవడిగా నటించాడు అతగాడి ముఖంలో ఎంత వర్చస్సు అతడి చిరునవ్వులో ఎంత తేజస్సు ఎవరా అందగాడు అని రామారావును అడిగాను

"మా అబ్బాయి చిరంజీవి బాలకృష్ణ" అని చెప్పారు "మీరు ఒక మహానటుడ్ని కన్నారు మీ అంతటివాడు అయ్యే యోగం అతనిలో కనిపిస్తున్నది" అని బాలకృష్ణను అభినందించాను

"తాతమ్మకల"

మీ చిత్రానికి ఈ పేరు పెట్టడానికి కారణం అన్న నా ప్రశ్నకు నటరత్న నవ్వి తాతమ్మ జీవిత ధ్యేయం ఏమిటి? అది ఏ తరంలో సఫలీకృతమైనది అన్నదానిపై అల్లబడిన కథ గాబట్టి తాతమ్మకల పేరు పెట్టడం జరిగింది, అన్నారు

రామకృష్ణా సినీ స్టుడియోస్ నిర్మిస్తున్న 'తాతమ్మకల' చిత్రంలో రామారావు రెండు పాత్రలను పోషిస్తున్నట్టు ఆయన ద్వారా తెలుసుకొన్నాను బైరాగులలో కలిసిన భర్త పాత్ర ఒకటి తాతమ్మ మనవడిగా ఒకటి

"నాలుగు తరాల కథ"

'తాతమ్మకల' నాలుగు తరాలకు సంబంధించిన కథ ఎన్టీ ఆర్ భార్యగా భానుమతి నటిస్తున్నది తాతమ్మగా ఆమె సాక్షాత్కరిస్తుంది రామారావు ధరించే మనవడి పాత్రకుకాంచన అర్ధాంగిగా నటిస్తున్నది

"మానవ జీవిత సార్ధకతను తన మనుగడగా పెట్టుకొన్న ఒక స్త్రీ మూర్తి కథ యిది" అన్నారు నటరత్న ఈ చిత్రంలో రామారావుగారి పెద్దకుమారుడిగా ప్రసాద్, రెండవ వాడుగా రాజబాబు, మూడవ వాడుగా హరికృష్ణ, నాలగవ అమ్మాయిగా రోజారమణి, అయిదవ అబ్బాయిగా బాలకృష్ణ నటిస్తున్నారు ఆయన కోడలుగా శుభ, గెస్టుగా విజయలలిత నటిస్తున్నారు ఈ చిత్రానికి కథ, చిత్రానుకరణ, దర్శకత్వంను ఎన్టీ రామారావు చేపట్టారు ఈ

చిత్రంలో రామారావు, భానుమతి పాల్గొనే ఒక పాట మాత్రం ఈస్ట్‌మన్ కలర్‌లో చిత్రీకరించబడుతుంది తాతమ్మకల చిత్రానికి సత్యనారాయణ ఛాయను, రాజేశ్వరరావు సంగీతాన్ని, గోఖలే కళను, డి వి నరసరాజు సంభాషణలను నిర్వహిస్తున్నారు

రామవిజేతా ఫిలింస్

'నటరత్న' చెప్పిన విషయాలను తెలుసుకున్న తరువాత రామవిజేతా ఫిలింస్‌వారి ఆఫీసుకు వెళ్లాను దర్శకుడు బాబూరావు అప్పుడే ఎడిటింగు నుంచి వచ్చినట్టు తెలుసుకొన్నాను మీ పిక్చరు ఎంతవరకు వచ్చింది అన్నాను పది రోజులకు ఆరు రీళ్ళు వచ్చింది అంటూ తను చిత్రీకరించిన దృశ్యాల తాలూకూ వివరాలను వెల్లడించారు

''కల్పనకు కాంప్లిమెంటు ''

కన్నడనటి కల్పన 'తులసి'గా నటిస్తున్నదని లోగడపాఠకులకు తెలిపాను ఆమె ఆ పాత్రను ఎలా పోషిస్తున్నదో దర్శకుడు బాబూరావుచేత చెప్పించాను ''భాషలో కొంత తికమక పడుతూ వుంది కానీ, భావ ప్రకటనలో అద్భుతమైన ఫలితాలను యిస్తున్నది మన తెలుగు తారలకు ఏ మాత్రం తీసిపోని విధంగా కల్పన నటిస్తున్నది'' అని ఆమెను కాంప్లిమెంటు చేశారు



''మల్లెమనసులు''లో అంజలీదేవి

'తులసి' కథను హిందీ రచయిత గుల్షాన్ నందా వ్రాశారు తెలుగు కథలు బోలెడు వుండ, హిందీ రచయిత కథను కొననేల అన్న నా ప్రశ్నకు నిర్మాత ప్రభాకర్ చెప్పిన సమాధానం తెలుగుదనం వున్న కథ గావడం వల్ల కొనడం జరిగింది అన్నారు ఈ చిత్రానికి పినిశెట్టి మాటలను, ఘంటసాల సంగీతాన్ని, అన్నయ్య ఛాయను నిర్వహిస్తున్నారు సహాయ దర్శకుడిగా వయోధికుడు, అనుభవజ్ఞుడు అయిన సి ఎం గేశ్వరరావు పనిచేస్తున్నారు

ప్రధాన పాత్రలను జగ్గయ్య, కృష్ణంరాజు, గుమ్మడి, రాజనాల, రావు గోపాలరావు, భారతి, సావిత్రి, జి వరలక్ష్మి పోషిస్తున్నారు

డి. వి. ఎస్. లో రామారావు, శోభన్

డి వి ఎస్ ప్రొడక్షన్స్ నిర్మించిన 'చిన్ననాటి స్నేహితులు' చిత్రంలో రామారావు, శోభన్‌బాబు నటించారు ఆ యిద్దరూ డి వి ఎస్ రాజు నిర్మించే చిత్రంలో నటించబోతున్నారు ఈసారి కలిసి కాదు ఇద్దరూ వేర్వేరు చిత్రాలలో నటిస్తారు రెండింటి షూటింగు మేలో ఆరంభం గావచ్చు

వి ఎస్ రావ్ దర్శకత్వం

'నటరత్న' నటించే చిత్రానికి సి ఎస్ రావు దర్శకుడు ప్రస్తుతం స్క్రిప్టు పని జరుగుతూ వుంది

విశ్వనాధ్ చేసే చిత్రం !

శోభన్‌బాబు నటించే చిత్రానికి కాశీనాధుని విశ్వనాధ్ దర్శకుడు కథను కె రామలక్ష్మి వ్రాశారు మాటలను సముద్రాల, సంగీతాన్ని కె వి మహదేవన్



ARMS-HC-012-143-TEL



"స్త్రీ గౌరవం"లో నిర్మల, ప్రభాకరరెడ్డి

సమకూర్చగలరు, అన్నారు నిర్మాత డి.వి.ఎస్. రాజు. కథానాయికగా వాణిశ్రీ నటిస్తున్నది. రామలక్ష్మి విరచితమైన 'ఆడది' కథ ఆధారంగా యీ చిత్రం నిర్మితమవుతుంది. ఈ చిత్రం షూటింగు మేలో ప్రారంభం అవుతుంది.

"మనుషుల్లో దేవుడు"

నిర్మాత పుండరీకాక్షయ్య రాసిన కథను శ్రీ భాస్కర చిత్ర చలన చిత్రంగా నిర్మించింది. చిత్రానికి 'మనుషుల్లో దేవుడు' అని పేరు పెట్టడం జరిగింది.

దేవుడు ఎక్కడున్నాడు? ఆయన్ను చూడగలమా? ఆయనతో మాట్లాడగలమా? అన్న సంశయం వున్నవాళ్లు ఎందరో వున్నారు. దివినుండి దేవుడు దిగిరాడు. మనుషుల్లో దేవుడు వున్నాడు. మంచి మనస్సు, పరోపకారం చేసే మనస్సు వున్న వ్యక్తులలోదేవుడిని చూడవచ్చు అనేది నిజాన్ని చెప్పే కథగాబట్టే యీ చిత్రానికి ఈపేరు సరైనది, అన్నారు నిర్మాత పుండరీకాక్షయ్య. మనుషుల్లోదేవుడు ఎవరయ్యా అంటే ఎన్నో దేవుళ్ల వేషాలను అద్వితీయంగా నటించిన నటరత్న రామారావే. ఈ చిత్రానికి గొల్లపూడి రచనను, హనుమంతరావు సంగీతాన్ని, గోఖలే కళను, సత్యనారాయణ ఛాయను నిర్వహించారు. బి. వి. ప్రసాద్ దర్శకుడు.

'మనుషుల్లో దేవుడు' చిత్రంలో వాణిశ్రీ, విజయలలిత, అంజలీదేవి, సరోజాదేవి, ఆర్. వరలక్ష్మి, గుమ్మడి, కృష్ణంరాజు, రాజబాబు, ధూళిపాళ, నాగరత్న ముఖ్య పాత్రధారులు. చిన్ని రామారావుగా చిన్ని తివిక్రమరావు (ఫణి చక్రవర్తి) నటించారు. రాధగా రమాప్రభ, కృష్ణుడిగా చిరంజీవి. భువనేశ్వరి నటించారు.

అన్నపూర్ణా విడుదల చేసే రామారావు గారి మొదటి చిత్రం యిది.

రవిశంకర్ ఆర్ట్స్ పిక్చర్స్!

"మేనకోడలు" చిత్ర నిర్మాత సునీల్ చౌదరిని యిటీవల కలిశాను. మీ బలిపీఠం ఎప్పుడు అని ప్రశ్నించాను. ఇప్పట్లో లేదు. కాస్త ఆలస్యం అయ్యేట్టు వుంది అన్నారు.

"ఉత్తమ ఇల్లాలు"లో కృష్ణ చంద్రకళ



(ఆరునెలలు అవుతుందట). అంతవరకు ఖాళీగా వుంటారా ? నా ప్రశ్న.

"మార్చిలో ఒక బడ్జెట్ చిత్రాన్ని ప్రారంభిస్తున్నాను. కథ, మాటలు, చిత్రానుకరణ దాసరి నారాయణరావు వ్రాసి పెడతానన్నారు. ఇన్నిచేసే మీరే డైరెక్ట్‌చేసి పెట్టండి అని అడిగాను. ఆయన అంగీకరించారు. ఈ చిత్రంలో సత్యనారాయణ, రాజబాబు, శారద, రోజారమణి, బేబీ శ్రీదేవి ప్రధాన పాత్రలను పోషిస్తారు. చక్రవర్తిని సంగీత దర్శకునిగా పెట్టుకొన్నాను." అన్నారు సునీల్ చౌదరి.

బలిపీఠం ఎప్పుడు ?

ప్రసిద్ధ నవలా రచయిత్రి ముప్పాళ రంగనాయకమ్మ విరచితమైన "బలిపీఠం" షూటింగు హీరో కృష్ణ యిచ్చే కాల్‌షీట్లను బట్టి ప్రారంభిస్తాను. ఈ చిత్రంలో శారద, రాజబాబు ముఖ్య భూమికలను ధరిస్తారు". అని చెప్పారు రవిశంకర్ అధినేత.

నాగేశ్వరరావు, రామారావు, శోభన్ లేని చిత్రం

హీరో కృష్ణ సమర్పించు "అల్లూరి సీతారామరాజు" కలర్ సినిమా స్కోపు చిత్రంలో తెలుగు చిత్రరంగానికి చెందిన అతిరథ, మహారథ, అర్ధరథులందరూ వున్నారు. ఈ చిత్రంలో నాగేశ్వరరావు, రామారావు, శోభన్‌బాబులు తప్ప మిగతా

వాళ్ళందరూ ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు

సీతారామరాజుగా కృష్ణ, అగ్గిరాజుగా ఎస్వీరంగారావు నటిస్తున్న ఈ చిత్రంలో జగ్గయ్య, కాంతారావు, గుమ్మడి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, పేకేటి, విజయనిర్మల, జయంతి, మంజుల, రాజశ్రీ, భారతి, మంజుభార్గవి ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు ఇంతవరకు తెలుగు చిత్ర రంగంలో యింతమంది బిజీ ఆర్టిస్టులను పెట్టగలిగిన ఘనత కృష్ణ తమ్ముడు ఆది శేషగిరిరావుకు చెందుతుంది. ఈ చిత్రానికి మహారథి, వి ఎస్ ఆర్ స్వామి, గోపాలరావు, ఆదినారాయణరావు సాంకేతిక శాఖలకు సారథ్యం వహిస్తున్నారు గాబట్టి ఆ శాఖల విజృంభణగూర్చి ప్రత్యేకంగా వ్రాయాలా ? ఇక దర్శకత్వం అంటారా, సీతారామరాజు జీవిత విశేషాలనుగూర్చి అమూలాగ్రంగా తెలిసిన రామచంద్రరావు చేపట్టారు గాబట్టి 'అల్లూరి సీతారామరాజు' చిత్రం ఒక మరపురాని మధుర (చిత్ర) కావ్యంగా రూపొందవచ్చు

రాజ్యమేలిన రాజనాల !


విలన్ సామ్రాజ్యానికి మకుటంలేని మహారాజుగా వెలిగిన రాజనాలను చిత్ర పరిశ్రమ మరచిపోయిందా ? అయితేండ్ల మంచి

విచిత్రమైనది నీ లోకం
విడ్డూరం నీ నిర్వాకం !
సర్వం నీ కొక వినోదం— జగాన్ని
శాసించడమే ఆనందం!!
నీ పరిపాలన ఘన తంత్రం
నీ ధ్యానం పావన మంత్రం
ఈ ప్రపంచమే సెను సత్రం— ఇది
యెవరికీ చెందదే మాత్రం!
ఎందరెందరో వచ్చారు
ఎందరెందరో వెళ్ళారు!— ఇం
కెందరెందరో వస్తారు— నీ
సందేశం వివరిస్తారు!
నరులు నీ క్రాంతి కిరణాలు
న్యాయధర్మాలు చరణాలు
సమస్త విశ్వం నీ దేహం
సమత్వ సదనం నీ హృదయం!
అణువణువున నీ వున్నావు—'' నే
నందరి వాణ్ణని'' అన్నావు!— మా
కనులకేల కనిపించవు ?— మా
అనుమానమేల తెంచవు?
కోరికలెందుకు పుట్టిస్తావు— మా
గుండెలనెందుకు మండిస్తావు ?
పాపాలెందుకు చేయిస్తావు ?— నీ
పాపలనెందుకు దండిస్తావు?
కోర్కెలు జయించమంటావు
కోపం త్యజించమంటావు
కోపం నీకూ వస్తుంది
శాపం కూడా యిస్తుంది!
నీకూ వుందొక కోరిక—
నీవే దానికి బానిస!
బానిసకాగా, యేలిక—
మానవమాత్రుల కే దెస?
దానంలోగల సంతోషం— భగ
వానుడ! నీవే యెరుగుదువు!
దీనత్వంలో గల సంతాపం
దేవా! నీవే మెరుగుదువు ?
''నీ దాసులు నిన్నడగాలి
నిన్ను ప్రతిక్షణం పొగడాలి! పలు
ముడుపులు చెల్లిస్తూండాలి— నీ
ముచ్చట తీరుస్తూండాలి!
మా చెయ్యి,కింద వుండాలి
నీ చెయ్యి, పైన వుండాలి!— అది
వరాల విస్తూ వుండాలి— నీ
కరుణ కురుస్తూ వుండాలి!!''
ఇదేకదా, నీ కోరిక!
ఇక నీకెక్కడి తీరిక?
ఈ కోరికతో జగత్తుని
నిడిపిస్తావు పట్టుకుని!
ఇది జననమరణాల విష్ణవలయం
సాగిస్తూండడమెన్నాళ్ళు? — నీ
యెద చూస్తే కరుణానిలయం!—మా
కెందుకిస్తావు కన్నీళ్ళు?
మనిషి విజృంభణ నీకు ప్రమాదం
మనిషిఅనేదే అంతే వేదం
కలిగించగలదు నీ కుప్మాదం!
కర్త కర్మలకి వుండదు భేదం!
నాటి దానవుడి ప్రవర్తనే
నేటి మానవుడి కబ్బింది!
నీ జగతి ప్రగతి గతి చెరిచే
నీచప్రవృత్తి హెచ్చింది!
భజన కర్మమే మారింది
భక్తి రక్తిలో మునిగింది
నీవే నీ ఒక కోరికని
నిర్మించలేక నిలిచేవు!
ఆశలన్నిటిని గెలవమని
మా శక్తినేల కొలిచేవు?
పూర్ణత్వాన్ని ప్రసాదించి
పోటీకి నరుని పిలిచేవా?
సకలమూ నరుడుసాధించి— నిన్ను
వెక్కిరించేస్తే నిలిచేవా?
వృథా బాధ నీకెందుకిలా?— నీ
సృష్టి విధానం ఇక మార్చు!
కూపోక పత్మి శిలాప్రతిమలా !
కుమతుల అహాన్ని హతమార్చు!
బద్ధకించతిక కొత్త పద్ధతులు
బుద్ధి పెచ్చించి కని పెట్టు!
మనిషిని నిన్నే మించనీయకు
కనికట్టు చేసి వని పెట్టు!
నీతికి చోటే లేకుంది
నిజాయితీ కథ ముగిసింది!
నీవు లేవనే నినాదాలతో
నేరనివారిని నమ్మించి
పొట్టకూటికై పెడ్డదారిలో
పోయాడు నరుడు మితిమించి!
క్షణకాలంలో నరుని పశువుగా
కామోద్రేకం మార్చేస్తోంది!
అత్యాశ, మారి పరశువుగా
ఐకమత్యాన్ని కూల్చేస్తోంది!
నేలను నిలవని దుడుకు మానవుడు
నీ నింగి పైకి దండెత్తాడు!
''ఉంటే గింటే దేవుడు గీముడు
వాడిపని''వని మొండెత్తాడు!
ప్రకృతి సృష్టికి ప్రతి సృష్టి
వికృతంగా సాగిస్తున్నాడు
నీకే లేదని సమ దృష్టి
నీ పైనే నింద వేస్తున్నాడు!
దెబ్బ తగిలితే ''అబ్బా'' అంటూ
తిట్టిన నిన్నే స్మరిస్తాడు!
లేకుంటే తనే దేవుణ్ణంటూ
నీ కరుణ విస్మరిస్తాడు!
నిద్రలేవకుంటే ఇలాంటి మనిషిని
విడిచేవా! నీ పని మన్నే! నిందుమన్నే!
నీవు వినకపోతే నా మాటని
నీ నోట్లో కూడా మన్నే!ఇంకమన్నే!
నిద్రకాని నీ నిద్ర చాలించి— జగతి
భద్రతకోసం మేలుకో
నీతిని అవీతి పైన గెలించి
నీ ప్రతిష్ఠ కాపాడుకో!
నిన్ను నమ్ముకుని కష్టాలొచ్చే
నిరపరాధులని యేలుకో!
నీవే కాదని, నీకే తోస్తే
నీవే మనిషివి నేడుకో!
ప్రజలే తమ ప్రతినిధుల నెన్నుకుని
పాలించుకునే రోజులివి
ప్రతి భక్తుడూ భగవంతుడినని
ప్రకటించుకునే నాజూలివి!
భక్తులకి నేను దాసుడినంటూ
ప్రగల్భాలు పలికావు కదా!
దాసులకి నేడు ''చిత్తం'' అంటూ
దండాలు పెట్టు నీవు సదా!!
నిన్నూ పట్టాడిన్నాళ్ళకి 'అని'
కొన్నాల్కోపిక పట్టాలి!
స్వర్గ సౌఖ్యాన్ని కొంత వదులుకుని
త్వరలో ధరలో పుట్టాలి!
కొలిచేవారిని రక్షిస్తావని
తెలిపే పూచీ వహించినావు
నీవు సహించే అవమానాలని
నేనిక సుతరాం సహించలేను !
దిగజారుతున్న నీ పలుకు బడిని
ఓరి తెలివిగా, నిడించుకో!
ఆగిన వరాలు యిచ్చి వెంబడిని
ఆ సరిచే సాగించుకో!!
ఇవే నీకు నా సలహాలు
ఇవి వింటే, నీకే మేలు!—
కోరిన వరాల వరవడి— నిజం
కొలిచే పూజా కుసుమాలు!!!

ఆయనకు సరైన అవకాశాలు రావడం లేదు అన్న విజం అందరికీ తెలుసు. ఆయనకేం తక్కువ?

నటన లోపమా? వాయిస్ లోపమా? పర్సనాలిటీ లోపమా? కానప్పుడు ఆయన్ను ఈ పరిశ్రమ ఎందుకు ఆదరించడం లేదు.

జానపదాలు, చారిత్రాత్మకాలు, సాంఘికాలు, పౌరాణికాలు ఎన్నో వచ్చాయి. వాటిలో రాజనాల నటించిన పాత్రలు ఎన్నో వున్నాయి. ఇంతవరకు ఆయన పాడుచేసిన వేషం ఏదైనా వున్నదా? ఇచ్చిన వేషానికి న్యాయం చెయ్యడమే ఆయన చేసిన నేరమేమో? లేకపోతే ఆయన కెందుకీ శిక్ష? ఆయన దగ్గిర సహాయం పొందిన వాళ్లు ఎందరోవున్నారు. వాళ్లందరూ



''ధనవంతులు–గుణవంతులు'' చిత్రం షూటింగు 29–10–73 వ వీనస్ స్టూడియోలో ప్రారంభం అయింది. ఎల్. వి. ప్రసాద్‌గారి కుమారుడు ఆనంద్‌బాబు నటులు కృష్ణ, విజయనిర్మలలపై క్లాప్ కొడుతున్న దృశ్యం.

ఆయన్ను వదిలేశారు. ఇటీవల ఆయనచేత సేటు వేషం వేయించారు, రామవిజేత సోదరులు. ఎంతో బాగా చేశారు.

క్వాలిటీని కాంక్షించే నిర్మాతలు ఎందరో వున్నారు. అలాంటివాళ్లు కొందరైనా రాజనాలను వుపయోగించుకోవచ్చుగా.

ఆత్మాభిమానం వున్న మనిషి, బాగా బ్రతిగిన మనిషి గాబట్టి ఆయన ఎవరినీ వెళ్లి వేషం అడగలేరు. ఆయన వర్తును కనిపెట్టి తాతినేని ప్రకాశరావు, కె. బాబూరావు వేషాలు యిచ్చారు.

* * *

దర్శకుడు వి. మధుసూదనరావును 'విక్టరీ' అనిసంబోధించడానికి నేను అలవాటుపడ్డాను. ఇలా అనడానికి కూడా కారణం వుంది. ఆయన దర్శకత్వం నెరపిన చిత్రాలలో ఎనభై శాతము విజయవంతమై వున్నాయి గనకనే 'విక్టరీ' బిరుదు నిచ్చాను.

మనకున్న నల్గురయిదుగురిలో (దర్శకులలో) మధుసూధనరావు ఒకరు. ఆయన మూడు మంచి చిత్రాలను వొప్పుకున్నారు.

సురేష్ రామానాయుడు ఈస్టుమన్ కలర్‌లో నిర్మించే ''చక్రవాకం'' ఒకటి. ఇందులో శోభన్, వాణిశ్రీ ముఖ్యపాత్రధారులు. గోపీకృష్ణమూవీస్ నిర్మించే చిత్రం రెండవది. ఇందులో వాణిశ్రీ, కృష్ణంరాజు ప్రధాన తారాగణం.

'జీవితం' చిత్రనిర్మాత సూర్యచంద్రరావు తలపెట్టిన చిత్రం మూడవది. ఇందులో శోభన్ కధానాయకుడు. ఆయన దర్శకత్వం నెరపిన 'మంచివాడు' కలర్ చిత్రం త్వరలో రాబోతూంది. ఇందులో అక్కినేని, వాణిశ్రీ, కాంచన ప్రధాన పాత్రధారులు.

మధుమూవీస్ !

కళ్యాణ మంటపం... అందించిన మధు మూవీస్ త్వరలో మరొక కొత్తరకం కధను చలన చిత్రంగా నిర్మించబోతూంది. శోభన్ యిచ్చే కాల్ షీట్లనుబట్టి చిత్ర నిర్మాణం ఆరంభం అవుతుంది, అన్నారు విక్టరీ మధు సూదనరావు. ఈసంస్థ ఆయనకు స్వంతం.

దాశరధి వ్రాసిన ఆరునిమిషాల పాట

లావణ్యపిక్చర్స్‌వారి 'అనగనగా ఒకతండ్రి' షూటింగు రాకెట్ స్పీడులో జరుగుతూ వుంది. ఈ చిత్రాన్ని ప్రసిద్ధ వ్యంగ్య రచయిత మహేష్ నిర్మిస్తున్నారు. కధను ఆయనే వ్రాశారు. లోగడ ఆంధ్రసచిత్రవార పత్రికలో సీరియల్‌గా వచ్చివుంది. మాటలను దాసం గోపాలకృష్ణ, సంగీతాన్ని చక్రవర్తి సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి గాను దాశరధి ఆరునిమిషాల పాట వొకదానిని వ్రాశారు.

''తల్లీ తండ్రుల చల్లని హృదయం
ఎల్లవేళలా ప్రేమ మయం
ఆ హృదయానికి తగిలిన గాయం''—

ఈ పాటను ఎస్. పి. బాలసుబ్రమణ్యం, ఎస్. జానకి పాడారు. చిత్రంలో నాలుగు చోట్ల ఈ పాట చిత్రీకరించ బడుతుంది అన్నారు నిర్మాత మహేష్. పిల్లల చిన్నతనం మొదలు పెరిగి పెద్దయ్యేవరకు, తల్లిదండ్రులపట్ల కన్నబిడ్డలు ఎలా ప్రవర్తిస్తారు అన్నంతవరకు ఈ పాట మారుమ్రోగుతుంది అన్నారు కధకుడు. ఈ పాటను గుమ్మడి, సావిత్రిలపై పిక్చరైజు చేస్తారట.

ఇద్దరు కుమారులు ఒక కుమార్తె

గుమ్మడి, సావిత్రికి యిద్దరు కుమారులు, ఒక కుమార్తె. గిరిబాబు, రాజబాబు కుమారులుగా, రోజారమణి కుమార్తెగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి జి. కె. రాము ఛాయను, హనుమంతరావు కూర్పును చేపట్టారు. ముఖ్యపాత్రలను నాగభూషణం, అల్లు రామలింగయ్య, భారతి, సూర్యకాంతం విజయలలిత, రమాప్రభ పోషిస్తున్నారు.

చిత్రకారుడిగా కృష్ణంరాజు !

''అనగనగా ఒక తండ్రి'' చిత్రంలో కృష్ణంరాజు చిత్రకారుడి పాత్రను పోషిస్తున్నారు. గుమ్మడి, సావిత్రి పెంచిన కొడుకు కృష్ణంరాజు. కన్నబిడ్డలు, అప్రయోజకులయ్యారు. పెంచిన కొడుకు సంసారాన్ని తీర్చిదిద్ది, మంచిని, మమతను పంచి పెడతాడు.

పి. ఏ. పి. కి ఆదివిష్ణు కధ

ప్రజల హార్టుకు నచ్చే చిత్రాలను నిర్మించే ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌కి ఆదివిష్ణు రాసిన కధ నచ్చింది. కధపేరు నీలాంటి ఒకరు. అనుమోలు వెంకటసుబ్బారావు నిర్మించే పదునాలుగవ చిత్రం యిది. దీనికి కె. ప్రత్యగాత్మ దర్శకుడు.

—శ్రీనివాస్

1973 లో విడుదలయిన సినిమాల జాబితా

1. 'డబ్బుకు లోకం దాసోహం'— ఎన్. వి. ఎస్. ఫిలింస్, దర్శకత్వం— డి. యోగానంద్, సంగీతం— కె. వి. మహాదేవన్, నటీనటులు— ఎన్. టి. రామారావు, జమున, పద్మనాభం, రేలంగి, ఎస్వీరంగారావు, ముక్కామల, సాక్షిరంగారావు, సత్యనారాయణ, రమాప్రభ, అల్లు రామలింగయ్య.

2. 'మంచివాళ్లకు మంచివాడు'— శ్రీ వెంకటేశ్వర ఆర్ట్ పిక్చర్స్, దర్శకత్వం— కె. ఎస్. ఆర్. దాస్, సంగీతం— సత్యం, నటీనటులు— కృష్ణ, విజయనిర్మల, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, జ్యోతిలక్ష్మి, నాగభూషణం.

3. 'పంజరంలో పసిపాప'— లక్ష్మీ ఆర్ట్స్, దర్శకత్వం— గిడుతూరి సూర్యం, సంగీతం— ఎస్. హనుమంతరావు, నటీనటులు— జ్యోతిలక్ష్మి, రామకృష్ణ, నాగయ్య, రాజబాల, త్యాగరాజు, కె. వి. చలం, మీనాకుమారి.

4. 'బాలమిత్రుల కథ'— గౌరీశంకర్ కంబైన్స్ దర్శకత్వం— వరప్రసాదరావు, సంగీతం— సత్యం, నటీనటులు— నాగభూషణం, జగ్గయ్య, గుమ్మడి, కృష్ణంరాజు, రాజబాబు, సంధ్యారాణి, జ్యోతిలక్ష్మి, అల్లు రామలింగయ్య, సూర్యకాంతం, శేషగిరిరావు.

5. 'అజన్మ బ్రహ్మచారి'— రేఖా అండ్ మురళి ప్రొడక్షన్స్, దర్శకత్వం— పద్మనాభం, సంగీతం — కోదండపాణి, నటీనటులు— పద్మనాభం, లీలారాణి, గీతాంజలి, రామకృష్ణ, నాగభూషణం, రాజసులోచన, రాజబాబు, రాధాకుమారి, కె. వి. చలం.

6. 'పెద్దకొడుకు'— శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్ ప్రైజెస్, దర్శకత్వం— కె. ఎస్. ప్రకాశరావు, సంగీతం— ఆదినారాయణరావు, నటీనటులు— శోభన్‌బాబు, కాంచన, నాగభూషణం, శుభ, ఎస్. వరలక్ష్మి, వివేకానందమూర్తి.

7. 'బంగారుబాబు'— జగపతిఆర్ట్ పిక్చర్స్, దర్శకత్వం— వి.బి. రాజేంద్రప్రసాద్, సంగీతం — కె. వి. మహాదేవన్, నటీనటులు— నాగేశ్వరరావు, వాణిశ్రీ, ఎస్వీరంగారావు, జయంతి, గుమ్మడి, జగ్గయ్య రాజబాబు, రమాప్రభ, సూర్యకాంతం, నాగభూషణం, పద్మనాభం, రమణారెడ్డి.

8. 'తాత—మనవడు—' ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్, దర్శకత్వం— దాసరి నారాయణరావు, సంగీతం— రమేష్‌నాయుడు, నటీనటులు— ఎస్వీ.రంగారావు, రాజబాబు, సత్యనారాయణ, గుమ్మడి, విజయనిర్మల, అంజలీదేవి, అల్లు రామలింగయ్య, రేణుక, రాజసులోచన.

9. 'దేశోద్ధారకులు'— ఉప్తి ఇంటర్ నేషనల్, దర్శకత్వం— సి. ఎస్. రావు, సంగీతం— కె. వి. మహాదేవన్, నటీనటులు— ఎన్. టి. రామారావు, వాణిశ్రీ, రాజబాల, నాగభూషణం, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, అల్లు రామలింగయ్య.

10. 'స్త్రీ'— శ్రీ పూర్ణా మూవీస్, దర్శకత్వం కె. ప్రత్యగాత్మ, సంగీతం— కె. వి. మహాదేవన్, నటీనటులు— కృష్ణంరాజు, చంద్రకళ, చంద్రమోహన్, ధూళిపాళ, రమణారెడ్డి, సారధి, శేషగిరిరావు.

11. 'రామరాజ్యం'— రామవిజేతా ఫిలింస్, దర్శకత్వం— కె. బాబూరావు, సంగీతం— ఘంటసాల, నటీనటులు— జగ్గయ్య, చంద్రకళ, సావిత్రి, ఎస్వీ. రంగారావు, గుమ్మడి, చంద్రమోహన్, శరత్‌బాబు, రోజారమణి, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, నాగయ్య.

12. 'ఒకనాటి పందతుపాకులు'— రవి చిత్ర ఫిలింస్, దర్శకత్వం— కె. వి. ఎస్. కుటుంబరావు, సంగీతం—సత్యం, నటీనటులు— విజయలలిత, జానకి ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, రాజబాల.

13. 'జీవన తరంగాలు'— సురేష్‌మూవీస్, దర్శకత్వం— తాతినేని రామారావు, సంగీతం— రాఘవులు, నటీనటులు— శోభన్‌బాబు, వాణిశ్రీ, గుమ్మడి, కృష్ణంరాజు, లక్ష్మి, చంద్రమోహన్, పద్మనాభం, శ్రీరంజని, లీలారాణి, సూర్యకాంతం, రావికొండలరావు, ఛాయాదేవి, త్యాగరాజు.

14. 'మల్లమ్మకథ'— ఆర్. ఎస్. మూవీస్, దర్శకత్వం— సంజీవి, సంగీతం— కోదండపాణి, నటీనటులు— శారద, కృష్ణ, రామకృష్ణ, ప్రభాకరరెడ్డి, గుమ్మడి, రాజబాబు, ఛాయాదేవి, నాగయ్య, విజయలలిత, రమాప్రభ.

15. 'బంగారు మనుషులు'— కె. ఎస్. ఆర్. పిక్చర్స్, దర్శకత్వం— కె. ఎస్. రెడ్డి, సంగీతం — సత్యం, నటీనటులు— జమున, సత్యనారాయణ, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, సుమ, ఛాయాదేవి, మీనాకుమారి, కృష్ణకుమారి, లీలారాణి కె. వి. చలం, త్యాగరాజు, శకుంతల.

16. 'శారద'— అన్నపూర్ణా సినీ ఎంటర్ ప్రైజెస్, దర్శకత్వం— కె. విశ్వనాద్, సంగీతం— చక్రవర్తి, నటీనటులు— శారద, శోభన్‌బాబు, జయంతి, రాజబాబు, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, రావుగోపాలరావు.

17. 'కన్నకొడుకు'— విశ్వభారతి (ప్రొడక్షన్స్), దర్శకత్వం— వి. మధుసూదనరావు, సంగీతం — టి. చలపతిరావు, నటీనటులు— నాగేశ్వరరావు, లక్ష్మి, అంజలీదేవి, గుమ్మడి, కృష్ణంరాజు, రాజబాబు, రమాప్రభ, సూర్యకాంతం.

18. 'పద్మవ్యూహం'— పుష్పాంజలి ప్రొడక్షన్స్, దర్శకత్వం— పి. చిన్నపరెడ్డి, సంగీతం— అశ్వద్ధామ, నటీనటులు— చంద్రకళ, ప్రకాష్, రాజసులోచన, చంద్రమోహన్, సత్యనారాయణ.

19. 'జీవితం'— శ్రీధర్ ప్రొడక్షన్స్, దర్శకత్వం— కె. ఎస్. ప్రకాశరావు, సంగీతం— రమేష్ నాయుడు, నటీనటులు— శారద, జయంతి, శోభన్ బాబు, కృష్ణంరాజు, కె. వి. చలం.

20. 'ధనమా ? దైవమా ?'— డి. వి. ఎస్. ప్రొడక్షన్స్, దర్శకత్వం— సి. ఎస్. రావు, సంగీతం, టి. వి. రాజు, నటీనటులు— ఎన్. టి. రామారావు, జమున, చంద్రమోహన్, వెన్నిరాడై నిర్మల, అల్లు రామలింగయ్య, పద్మనాభం, సత్యనారాయణ, రత్న, వరలక్ష్మి, విజయభాను.

21. 'తల్లీ కొడుకులు'— గౌరీ శంకర్ పిక్చర్, దర్శకత్వం— పి. చంద్రశేఖరరెడి, సంగీతం— జి. కె. వెంకటేష్, నటీనటులు— కృష్ణ, కాంచన, అంజలీదేవి, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, రమాప్రభ, కృష్ణంరాజు.

22. 'కన్నెవయసు'— శ్రీ గౌరీ ఎంటర్ ప్రైజెస్, దర్శకత్వం— ఒ. ఎస్. ఆర్. ఆంజనేయులు, సంగీతం— సత్యం, నటీనటులు— రోజారమణి, గుమ్మడి, లక్ష్మీకాంత్, ప్రసాద్, శరత్‌బాబు నిర్మల, విజయ.

23. 'దేవుడమ్మ'— శ్రీ రమణచిత్ర, దర్శకత్వం కె. వి. నందనరావు, సంగీతం—సత్యం, నటీనటులు— చలం, జయలలిత, లక్ష్మి, రామకృష్ణ, రాజబాబు. గీతాంజలి, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, రాజసులోచన, రావుగోపాలరావు, రమణారెడ్డి, నిర్మల.

24. 'నిండు కుటుంబం'— సీతారామాంజనేయమూవీస్, దర్శకత్వం— పి. సాంబశివరావు, సంగీతం— ఎస్. రాజేశ్వరరావు, నటీనటులు— కృష్ణ, జమున, విజయలలిత, జగ్గయ్య, నాగభూషణం, సాక్షి రంగారావు, అల్లు రామలింగయ్య, అంజలీదేవి.

25. 'శ్రీవారు—మావారు'— మహావిష్ణు ప్రొడక్షన్స్, దర్శకత్వం— బి. ఎస్. నారాయణ, సంగీతం— జి. కె. వెంకటేష్, నటీనటులు— వాణిశ్రీ, కృష్ణ, అంజలీదేవి, నాగభూషణం, పద్మనాభం గీతాంజలి, కృష్ణంరాజు.

26. 'భక్త తుకారాం'— అంజలీ పిక్చర్ కంబైన్స్, దర్శకత్వం—వి. మధుసూదనరావు, సంగీతం— ఆదినారాయణరావు, నటీనటులు— నాగేశ్వరరావు, అంజలీదేవి, కాంచన, శివాజీగనేశన్, నాగభూషణం, సాక్షి రంగారావు, ధూళిపాళ, ముక్కామల.

27. 'పుట్టినిల్లు—మెట్టినిల్లు'—ఏ. వి. ఎమ్. ప్రొడక్షన్స్, దర్శకత్వం— పట్టు, సంగీతం— సత్యం, నటీనటులు— కృష్ణ, శోభన్‌బాబు, లక్ష్మి, చంద్రకళ, సావిత్రి, రాజబాబు, రమాప్రభ.

28. 'దేవి లలితాంబ'— అభిరామి మూవీస్, దర్శకత్వం—ఒ.ఎస్. వేలుమణి, సంగీతం— జి. కె. వెంకటేష్, నటీనటులు— కె. ఆర్. విజయ, చంద్రమోహన్, రాజబాబు, అల్లు రామలింగయ్య, విజయచంద్ర, ముక్కామల.

29. 'స్నేహబంధం'— శ్రీ వాణి కంబైన్స్, దర్శకత్వం— పి. చంద్రశేఖరరెడ్డి, సంగీతం— సత్యం, నటీనటులు— జమున, కృష్ణ, సత్యనారాయణ, కృష్ణంరాజు, రాజబాబు, రమాప్రభ, గుమ్మడి, అల్లు రామలింగయ్య.

30. 'నేరము—శిక్ష' అమృతాఫిలింస్, దర్శకత్వం— కె. విశ్వనాద్, సంగీతం — ఎస్. రాజేశ్వరరావు, నటీనటులు— కృష్ణ, భారతి, బాలయ్య

సత్యనారాయణ, కాంతారావు, పండరీబాయి, కృష్ణ కుమారి, వరలక్ష్మి.

31. 'జగమేమాయ'— సవేరా ఆర్ట్ పిక్చర్, దర్శకత్వం— బి. ఎస్. మూర్తి, సంగీతం— సత్యం, నటీనటులు— మురళీమోహన్, గిరిబాబు, సునందిని, విజయ, రాజబాబు, విజయలలిత.

32. 'దేవుడు చేసిన మనుషులు'— పద్మాలయా పిక్చర్స్, దర్శకత్వం— వి. రామచంద్రరావు, సంగీతం— రమేష్‌నాయుడు, నటీనటులు— ఎన్. టి. రామారావు, కృష్ణ, జగ్గయ్య, ఎస్వీరంగారావు, కాంతారావు, విజయనిర్మల, జయలలిత, కాంచన, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, కె. వి. చలం.

33. 'పల్లెటూరి బావ'— ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్, దర్శకత్వం— ప్రత్యగాత్మ, సంగీతం— టి. చలపతిరావు, నటీనటులు — నాగేశ్వరరావు, లక్ష్మి, నాగభూషణం, రాజబాబు, రమణారెడ్డి, శుభ, రమాప్రభ.

34. 'నేనూ—నా దేశం'— సంజయ్ చిత్రాస్, దర్శకత్వం— ఎం. ఎస్. గోపీనాథ్, సంగీతం— బాబూరావు, నటీనటులు— రామకృష్ణ, విజయనిర్మల, గీతాంజలి, రాజబాబు, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజనాల, జ్యోతిలక్ష్మి, నాగయ్య, నిర్మల.

35. 'రాముడే దేవుడు'— వల్లభా కంబైన్స్, దర్శకత్వం— బి. వి. ప్రసాద్, సంగీతం — సత్యం, నటీనటులు— చలం, వాణిశ్రీ, విజయలలిత, జగ్గయ్య, ఎస్. వి. రంగారావు, జ్యోతిలక్ష్మి, రమణారెడ్డి, కె. వి. చలం.

36. 'గాంధీ పుట్టిన దేశం'— జయప్రదా ఆర్ట్ పిక్చర్స్, దర్శకత్వం — లక్ష్మీదీపక్ సంగీతం — కోదండపాణి, నటీనటులు— ప్రభాకరరెడ్డి, కృష్ణంరాజు, జయంతి, లత, ప్రమీల, జానకి, పద్మనాభం, రాజబాబు, త్యాగరాజు, రావికొండలరావు, నిర్మల.

37. '[illegible]'— హరికృష్ణా ఫిలింస్, దర్శకత్వం— [illegible], సంగీతం — ఎం. ఎస్. శ్రీరామ్, నటీనటులు - విజయనిర్మల, ఎస్. వి. రంగారావు, రామకృష్ణ, [illegible], [illegible].

38. 'మమత'— కృష్ణకిశోర్ ప్రొడక్షన్స్, దర్శకత్వం — పి. చంద్రశేఖరరెడ్డి, సంగీతం— కె. వి. మహదేవన్, నటీనటులు— జమున, కృష్ణ, కృష్ణంరాజు, సత్యనారాయణ, చంద్రమోహన్, సూర్యకాంతం, విజయచందర్, రమాప్రభ.

39. 'మైనరు బాబు'— శ్రీ సారథి అండ్ టి. పి. ఆర్. కంబైన్స్, దర్శకత్వం— తాతినేని ప్రకాశరావు, సంగీతం— టి. చలపతిరావు, నటీనటులు— శోభన్ బాబు, వాణిశ్రీ, ఎస్వీ. రంగారావు గుమ్మడి, అంజలీదేవి, రాజబాబు, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, రమణారెడ్డి, మిక్కిలినేని, నారాయణరాజు.

40. 'అందాల రాముడు'— చిత్రకల్పన. దర్శకత్వం— బాపు, సంగీతం— కె. వి. మహదేవన్, నటీనటులు— నాగేశ్వరరావు, లత, రాజబాబు, నాగభూషణం, సూర్యకాంతం, అల్లు రామలింగయ్య, ముక్కామల, ధూళిపాళ, సాక్షి రంగారావు.

41. 'విచిత్ర వివాహం'— భరణి పిక్చర్స్, దర్శకత్వం— భానుమతి, సంగీతం— భానుమతి, సత్యం, నటీనటులు— భానుమతి, గుమ్మడి, ప్రమీల, చంద్రమోహన్, రాజనాల, ముక్కామల, పద్మనాభం, అల్లు రామలింగయ్య, రమాప్రభ.

42. 'కనకదుర్గ పూజామహిమ'— ప్రభా పిక్చర్స్, దర్శకత్వం — [illegible] దుర్గారావు, సంగీతం — అశ్వత్థామ.

43. 'మాయదారి మల్లిగాడు'— రవికళా మందిర్, దర్శకత్వం— ఆదుర్తి సుబ్బారావు, సంగీతం— కె. వి. మహదేవన్, నటీనటులు— కృష్ణ, మంజుల, జయంతి, నాగభూషణం, రాజబాబు, అంజలీదేవి, సాక్షి రంగారావు, పద్మనాభం.

44. 'విశాలి'— దేవీ శంకర్ పిక్చర్స్, దర్శకత్వం— ఎ. సంజీవి, సంగీతం— పుహళేంది, నటీనటులు— శారద, కృష్ణంరాజు, విజయలలిత, జి.వరలక్ష్మి, కె. వి. చలం, రావికొండలరావు, ధూళిపాళ, నాగయ్య, శ్రీధర్.

45. 'ఇదా లోకం'— నవత చిత్ర— దర్శకత్వం— కె. ఎస్. ప్రకాశరావు, సంగీతం— చక్రవర్తి, నటీనటులు— శోభన్‌బాబు, శారద, నాగభూషణం, చంద్రమోహన్, సుమ, అల్లు రామలింగయ్య, రావుగోపాలరావు.

46. 'వాడే—వీడు'— శ్రీ గౌతమి పిక్చర్స్ దర్శకత్వం— డి. యోగానంద్, సంగీతం— సత్యం, నటీనటులు — ఎన్. టి. రామారావు, మంజుల, నాగభూషణం, పండరీబాయి, కృష్ణంరాజు, లీలారాణి, పద్మనాభం, అల్లు రామలింగయ్య.

47. 'పసి హృదయాలు' నవచిత్ర ప్రొడక్షన్స్ దర్శకత్వం — ఎం. మల్లికార్జునరావు, సంగీతం— జి. కె. వెంకటేష్, నటీనటులు— కృష్ణ, జమున, చంద్రకళ, రామకృష్ణ, అల్లు రామలింగయ్య, మాస్టర్ రాము, బేబీ సుమతి, సునందిని.

48. 'నిజం చెబితే నమ్మరు'— కృష్ణచిత్ర, దర్శకత్వం— రాజేష్, సంగీతం— పి. రామచంద్ర నటీనటులు— హరనాథ్, దేవిక, ప్రమీల, విజయశ్రీ, శ్రీవిద్య.

49. 'వింత కథ'— శ్రీ కాళేశ్వరి ఎంటర్‌ప్రైజెస్, దర్శకత్వం— వి. ఎస్. బోస్, సంగీతం— పుహళేంది, నటీనటులు— కృష్ణ, వాణిశ్రీ, గుమ్మడి, జగ్గయ్య, లీలారాణి.

50. 'ఇంటి దొంగలు'— సుభాషిణి ఆర్ట్స్ పిక్చర్స్, దర్శకత్వం— హేమాంబరధరరావు, సంగీతం— కోదండపాణి, నటీనటులు— జమున, కృష్ణంరాజు, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, పుష్పకుమారి, వై. వి. రాజు, రావికొండలరావు, విజయలక్ష్మి.

51. 'డాక్టర్ బాబు'— రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్, దర్శకత్వం— టి. లెనిన్‌బాబు, సంగీతం — టి. చలపతిరావు, నటీనటులు— శోభన్‌బాబు, జయలలిత, ఎస్వీరంగారావు, గుమ్మడి, రాజబాబు, అల్లు రామలింగయ్య, రాజనాల, విజయలలిత, లీలారాణి, జి. వరలక్ష్మి.

52. 'పసివాని పగ'— యంగ్‌టర్క్స్, దర్శకత్వం— కె. వి. ఎస్. కుటుంబరావు, సంగీతం— పుహళేంది, నటీనటులు— విజయచంద్ర, విజయలలిత, జ్యోతిలక్ష్మి, మాస్టర్ ప్రభాకర్, ప్రభాకర రెడ్డి, త్యాగరాజు, రామదాసు.

53. 'మేమూ మనుషులమే'— శ్రీకల్పనాలయా, దర్శకత్వం— కె. బాపయ్య, సంగీతం— ఎం. ఎస్. విశ్వనాథన్, నటీనటులు— జమున, కృష్ణంరాజు, చంద్రమోహన్, ప్రమీల, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, జగ్గయ్య.

54. 'మరపురాని మనిషి'— శ్రీ రమా ప్రొడక్షన్స్, దర్శకత్వం— తాతినేని రామారావు, సంగీతం— కె. వి. మహదేవన్, నటీనటులు— నాగేశ్వరరావు, మంజుల, ఎస్వీ రంగారావు, నాగభూషణం, రాజబాబు, జయంతి, జగ్గయ్య, గుమ్మడి, లత, చంద్రమోహన్.

55. 'గంగ— మంగ'— విజయ ప్రొడక్షన్స్, దర్శకత్వం— చాణక్య, సంగీతం— రమేష్‌నాయుడు, నటీనటులు— వాణిశ్రీ, కృష్ణ, శోభన్‌బాబు, సూర్యకాంతం, చంద్రమోహన్, ఛాయాదేవి, ధూళిపాళ.

56. 'జ్యోతి— లక్ష్మి'— స్వాతి ఇంటర్‌నేషనల్స్ దర్శకత్వం— కె. ఎస్. రెడ్డి, సంగీతం — చక్రవర్తి, నటీనటులు— జ్యోతిలక్ష్మి, రామకృష్ణ, సావిత్రి, రమాప్రభ, నాగేష్, శివగిరిరావు.

57. 'పూలమాల'— శ్రీ విజయసారథి పిక్చర్స్, దర్శకత్వం— టెక్నికల్ యూనిట్, సంగీతం— ఘంటసాల, నటీనటులు— నాగభూషణం, కృష్ణంరాజు, చంద్రకళ, రాజబాబు, రమాప్రభ, రేలంగి, రమణారెడ్డి, అల్లు రామలింగయ్య.

58. 'అభిమానవంతులు'— శ్రీ రామకృష్ణా ఫిలింస్, దర్శకత్వం— కె. ఎస్. రామిరెడ్డి, సంగీతం— కోదండపాణి, నటీనటులు— శారద, కృష్ణంరాజు, ఎస్వీ రంగారావు, అంజలీదేవి, రాజబాబు, రమాప్రభ.

59. 'మనువు— మనసు'— వింధ్యశ్రీ ప్రొడక్షన్స్, దర్శకత్వం— పి. చిన్నపరెడ్డి, సంగీతం— అశ్వత్థామ, నటీనటులు— విజయలలిత, చంద్రకళ, బి. సరోజాదేవి, రమణారెడ్డి, రేలంగి, ప్రకాష్.

60. 'గీత'— చేతనా ప్రొడక్షన్స్, దర్శకత్వం — జి. కె. మూర్తి, సంగీతం— సత్యం, నటీనటులు— లీలారాణి, ప్రసాద్, పద్మనాభం, రామ్‌మోహన్, కె. వి. చలం, రేలంగి.

61. 'మీనా'— విజయకృష్ణ ఫిలింస్, దర్శకత్వం— విజయనిర్మల, సంగీతం— రమేష్‌నాయుడు, నటీనటులు— విజయనిర్మల, కృష్ణ, జగ్గయ్య, గుమ్మడి, ఎస్వీ రంగారావు, రాజబాబు, చంద్రకళ, రమాప్రభ, సూర్యకాంతం, అల్లు రామలింగయ్య, ఎస్. వరలక్ష్మి.

శివరాజా ●

బ్యాలట్ పత్రం
ఈ సంచిక చివర వున్నది.
ముగింపు తేదీ 6—2—1974

వారఫలం

మహేష్

18-1-1974 శుక్రవారం మొదలు

24-1-1974 గురువారం వరకు

మేషం :— ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో ప్రయాస కలుగుతుంది సినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

వృషభం :— మీ ఆలోచనలు ఫలిస్తాయి నూతన వ్యవహారాలు బాగుంటాయి వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి అనుకూలంగా ఉంటాయి స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి ప్రయాణాలు వాయిదా పడతాయి

మిధునం :— వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది ఆడంబరం కోసం వ్యయం చేస్తారు ప్రయాణాలు ఫలిస్తాయి భాగస్వాములతో కలిపి చేసే వ్యాపారాలు లాభిస్తాయి వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు ఎవరితోను మాట పట్టింపులు తగవు

కర్కాటకం :— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగుంటాయి స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది సాటివారితో గౌరవం లభిస్తుంది

సింహం :— అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది ప్రయాణాలు వాయిదా పడతాయి వారం మధ్యలో నూతన వ్యవహారాలు లాభిస్తాయి వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి వారం ఆఖరులో అనవసరమైన సందేహాలు కలుగతాయి స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి

కన్య — వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి మిత్రులకు సహాయం చేస్తారు ఉద్యో

గంలో గౌరవం బాగుంటుంది కొన్ని వ్యవహారల్లో మీ మంచితనమే మీాకు ఇబ్బందిని కలిగిస్తుంది వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది

తుల — రావలసిన డబ్బు సమయానికి అందు తుంది నూతన విషయాలను తెలుసుకొంటారు వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో సాహసాన్నైన పనులకు కూడా మీారు ఎంతో కృషి చేయవలసి వస్తుంది స్త్రీలకు— కుటుంబవ్యవహారాలు బాగుంటాయి దైవ కార్యాలు నెరవేరతాయి

వృశ్చికం — మీా కార్యక్రమాలు బాగుంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి ప్రయోజనకర మైన పరిచయాలు యేర్పడతాయి మీా శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది వారం ఆఖరులో అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది సంతోషకర మైన వార్తలను వింటారు

ధనుస్సు — మీా తలాకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు వృత్తిలో ప్రయాస కలుగుతుంది వారం మధ్యలో ప్రయాణాలు ఫలిస్తాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది సమయానికి యేదో ఒకవిధంగా డబ్బుచేతికి వస్తుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు స్త్రీలకు— కుటుంబవ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది బంధుమిత్రులను కలుసుకొంటారు

మకరం — వ్యాపారంలో ఆదాయం పెరుగు తుంది సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి వారం మధ్యలో మీా ప్రయత్నాలకు అటంకాలు వస్తాయి ఉద్యోగంలో కార్యభారం పెరుగు తుంది వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

కుంభం :— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది సజ్జన సాంగత్యం లభిస్తుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీా కృషి రాణిస్తుంది వృత్తిలో మీా ప్రయత్నాలు ఫలిస్తాయి వారం ఆఖరులో సహాయం చేస్తున్న వారు సమయానికి తప్పుకోవచ్చును స్త్రీలకు— దైవ కార్యాలు నెరవేరతాయి నూతన విషయాలను తెలుసుకొంటారు

మీనం :— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి అనుకూల వార్తలను వింటారు ప్రయాణాలు ఫలిస్తాయి అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి మీారు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి మిత్రుల సహాయం లభిస్తుంది స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది విలాస వస్తువులు కొంటారు

బాలరాజు ప్రేమ కథ



చిత్రపు హనుమంతరావు

రాత్రి పదిన్నర గంటలు దాటింది.

పెద్దనాన్న ఉంటున్న ఇల్లు పెళ్ళి సందడితో కళ కళ్లాడుతోంది. ఇంటి ముందున్న పెరట్లో వేయించిన పందిట్లో 'మెర్క్యురీ' దీపాల వెలుగు పూలమొక్కలపై పడి వింత అందాల్ని సృష్టిస్తూంది. వీధిలో పందిట్లో దీపాల వెలుగు వీధంతా పరచుకుంది.

మగపెళ్ళి వారి భోజనాలయి అర్ధగంట దాటింది. అంతవరకూ వడ్డనలతోనూ, పెళ్ళివారికి కావాల్సినవి అందివ్వడంతోనూ సరిపోయింది. వాళ్ళు విడిదికైతే వెళ్లారు కాని, అయిదు నిముషాల కొకసారి దేనికోసమో ఓ దాని కోసం కబుర్లు వస్తూనే ఉన్నాయి!

పెళ్ళివారు వచ్చింది పొద్దున్న అయిదు గంటలకైనా, అప్పుడే ఎన్నెన్ని సూటీ పోటీ మాటలు పడాల్సొచ్చింది!

వాళ్ళు అయిదు గంటలకు బస్సుదిగి, విడిదికి రాగానే వేడి వేడి ఇడ్లీలు సప్లయి చేస్తే, ఓ పెద్దమనిషన్నాడు కదా—'కొబ్బరి కాయ పచ్చడి లేందే ఇడ్లీలు ఏమిటండీ' అని. వారం వారం దేవుడి గుళ్లో కొబ్బరికాయ కొట్టే వాళ్ళు కూడా, అరటి పళ్లతో సరి పెట్టేసుకుంటున్న రోజులివి! అలాంటిది ఇడ్లీల్లోకి కొబ్బరికాయ పచ్చడి చేయించా లంటే మాటలే?

వాళ్లకోసం తుని నుండి ప్రత్యేకంగా మూడు బుట్టల తమలపాకులు తెప్పించాము. అయిదు కిలోల వక్కపొడి తెప్పించాము అప్పుడే బుట్టెడు తమలపాకులు ఖాళీ, అయిదు కిలోల వక్కపొడి ఖాళీ. సాయంత్రం వక్కపొడి కోసం మనిషిని బజారు తోలాల్సొచ్చింది!

సాయంత్రం ఉప్మా చేయిస్తే, అల్లమూ పచ్చి మిరపకాయలూ సరిగా వేయించక కక్కూర్తిగా వేయించామట!

గంటకోసారి కాఫీలు. 'బ్లాకు'లో కిలో మూడున్నర చొప్పున పంచదార కొన్నామని ఎలా చెప్పగలం?

పొద్దున్న భోజనాలు చేస్తూన్న సమయాన ఓ పెద్దమనిషి అన్నాడు గదా—'మే నెల జరుగుతోంది కద...భోజనాల్లో మామిడి పళ్లు వెయ్యాలని తెలియదా?' అని. కిలో మూడు రూపాయల చొప్పున ఎన్ని కిలోలు కొంటే పెళ్లివారికి సరిపోతాయి? పైగా నీళ్లకు కూడా 'కక్కూర్తి' చూపిస్తున్నామట! ఎన్నిపోయించినా వాళ్ళకు సరిపోడంలేదు. హైదరాబాదంటే తెలియని వాళ్ళా? అక్కడ నీళ్ల కరువు తెలియందా? పెళ్ళికొడుకు ఏడెనిమిదేళ్ళుగా హైదరాబాదులోనే ఉద్యోగం చేస్తున్నాడాయిరి!

పెళ్ళివారి సూటీపోటీమాటలకు పార్వతి విన్నపుచ్చుకుంటోంది. బాలరాజు నోరు మూసుకుని కూర్చున్నాడు కనుకనా? సందు దొరికితే చాలు మాటకి మాట అప్పజెప్పేస్తున్నాడు. మా తాతగారికి కొబ్బరి తోటల్లేవండీ అన్నాడు; మామిడి తోటల్లేవండీ అన్నాడు. అసలే వాడికి దుడుకుతనం ఎక్కువ. ఏమంటున్నాడో వాడికే తెలయదు. పెళ్ళివారి హడావుడితో వాడి హడావుడొకటి. 'ఏదో చిన్న పిల్లాడ'నిసర్ది చెప్పలేక చావని అవుతూంది!

తెల్లవారుఝామున నాలుగ్గంటలకి ముహూర్తం. ఆదే సాయంత్రం భోజనాలుచేసి పెళ్ళివారు బస్సెక్కేస్తారు.

పెదనాన్నా, పెదమ్మల సంతానమల్లా అయిదుగురాడపిల్లలు. కడసారిది పార్వతి.

పార్వతి అదృష్టవంతురాలు. పెళ్లికొడుకు అన్ని విధాలా యోగ్యుడు. ఏడెనిమిది వందలు తెచ్చుకుంటున్నాడు; చూడ్డానికి ఇంపుగా ఉంటాడు; దురభ్యాసాలేమీ లేవు: అందు వల్లనే పెళ్ళికొడుకు తండ్రి ఎనిమిదివేల కట్నం అడిగినా, పెద్దనాన్న మరి ఆలోచించ లేదు. తను చేసే ఆఖరి శుభకార్యమల్లా ఇదే కద. పార్వతి పెళ్ళయిపోతే పెద్దమ్మా, పెద నాన్నా 'రామా, కృష్ణా' అనుకుంటూ కాలం గడిపేయచ్చు.

పందిరి శుభ్రంచేసి, మాకు భోజనాలు వడ్డించారు. నాలుగు మెతుకులు కొరికి భోజ నాలయ్యాయన్పించాము

పెద్దనాన్న చుట్ట కాల్చుకుంటూ పందిట్లో వాలుకుర్చీలో కూర్చున్నాడు. బాల రాజు వెళ్ళి తమలపాకులూ, వక్కపొడి తెచ్చి ఇచ్చాడు.

"ఇంత ప్రేమ ఎప్పట్నుంచిరోయ్ బాలూ."

"ఈ ప్రేమ నాదికాదు మామయ్యా... రేణుకత్తయ్యది..."

"అన్నట్లు మీ అత్తయ్య ఏంచేస్తోంది?"

"రాధతో కబుర్లాడుతోంది..."

కొత్త పేరు. కుతూహలాన్ని అణచుకోలేక పోయాను.

"ఎవర్రా ఈ రాధ ? ..."

బాలరాజు 'ఢోల్డు' సిగ్గుపడిపోతూ,

"ఏమో నాకు తెలియదు బాబా ..." అన్నాడు.

నేను నవ్వి,

"మీ అత్తయ్యనోసారి రమ్మను ..." అన్నాను.

బాలరాజు వెళ్ళాడు. మళ్లీ ఆలోచించాను. ఎవరీరాధ ? బాలరాజు అలా సిగ్గుపడి పోయాడేమిటి? ఇంతలో రేణుక వచ్చింది.

"పిల్చావెందుకు ? ..."

రేణుకవైపు చూశాను. తన ముఖంలో అలసట స్పష్టంగా కన్పిస్తోంది.

"బాబు పడుకున్నాడా ?"

"రాధ దగ్గర ఆడుకుంటున్నాడు ..."

"వీడు బాలరాజేడీ ..."

"అతనూ బాబుతో ఆడుతున్నాడు ..."

నామనసులో అనుమానం మొలకెత్తింది. బాలరాజు ఆ రాధ పేరు చెపుతూ సిగ్గుపడ్డానికి కారణం ఊహించాను.

"ఎవరా రాధ ? ..."

"మీ బంధువుల అమ్మాయట ... కాసేపు పడుకోకూడదూ ? మళ్లీ పొద్దున్నే లేవాలికద ..."

ఇంతలో బాలరాజు,

"అత్తయ్యా రాధ నిన్ను పిలుస్తోంది..." అంటూ వచ్చాడు.

"రేణూకా ... నువ్వు కాస్సేపు నడుం వాల్చకూడదూ ... నిన్నటి నుంచి చాలా అలసిపోయావ్...మళ్లీ పొద్దున్నే లేవాలి ..." అంటూ పెద్దనాన్న పెద్దకూతురు పద్మావతి వచ్చింది.

"అమ్మా ... నాకూ, మామయ్యకీ 'స్పెషల్' కాఫీ కావాలే ..." అన్నాడు బాలరాజు.

"నీకు కావాలని అడక్కు, మామయ్య పేరెందుకురా మధ్య ...."

పద్మక్కా, రేణుకా లోపలకు వెళ్లి పోయారు. ఓ పావుగంటతర్వాత పద్మక్క మా కిద్దరికీ కాఫీలు తెచ్చి ఇచ్చింది. నేనూ, బాలరాజూ త్రాగాము.


"కాస్సేపు పడుకోండ్రా ..." అంటూ పద్మక్క వెళ్లిపోయింది.

"ఒరేయ్ బాలూ...పదరా కాస్సేపు అలా తిరిగి వద్దాం..." నేను అనడమే తరువాయి, బాలరాజు హుషారుగా లేచాడు.

"ఓకే మామయ్యా... ఈ అల్లుడు నీ మాట జవదాటలేడు..."

నేను బయటకు ఎందుకు వెడతానో పెద్ద నాన్నకి తెలుసు. పెద్దవాళ్ళదగ్గర సిగరెట్లు కాల్చలేను! మేము బయటకు వెడుతూంటే 'ఆట్టే తిరక్కండిరా...తొందరగా వచ్చేసెయండి...' అన్నాడు పెద్దనాన్న. "సరే" నని బయల్దేరాము.

హిందీ కాలేజీ ఎదురుగా ఉన్నతూము



మీద చతికిలబడ్డాం. రోడ్డు మీద రద్దీ లేదు. అక్కడక్కడ దీపాలు వెలుగుతున్నాయి. నేను సిగరెట్టు ముట్టించి, ఓదమ్ము పీల్చాను.

బాలరాజు ఆలోచిస్తూ కూర్చున్నాడు.

"ఏమిట్రా...అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?...రేపు మగపెళ్ళి వారితో ఎలా దెబ్బలాడలనా ? ..."

"ఆదికాదు మామయ్యా..."

"మరేమిట్రా ?..."

బాలరాజు నావైపోకసారి చూసి తల తిప్పేశాడు. 'చెప్పాలా ? వద్దా ?' అనో, 'ఎలా చెప్పాలా?' అనో ఆలోచిస్తూ కూర్చున్నాడు.

"ఎలా చెప్పాలో అర్థం కావడంలేదు మామయ్యా..." అన్నాడు చివరికి.

"విషయమేమిటో చెప్పరా...దానికింత ఆలోచనెందుకు ?..."

ఒక్క క్షణం నావైపు చూసి.

"నేను ప్రేమించాను మామయ్యా ..." అనేసి తప్పు చేసినవాడిలా ముఖం దించుకున్నాడు బాలరాజు.

నా అనుమానం నిజమైంది. వాడి వైపు చూశాను. నేల చూపులు చూస్తున్నాడు. బాలరాజు ప్రేమించాడన్న విషయం అసహజంగా అన్పించింది. అసలు ఇరవయ్యేళ్ళ బాలరాజు ప్రేమలో పడ్డాడంటే నమ్మలేక పోయాను. వాడి ముఖంలో పసితనమింకా పోలేదు. వాడి గొంతు ఇంకా చిన్నపిల్లాడి గొంతులాగే ఉంది. మీసాలు ఇంకా సరిగా రాలేదు; గెడ్డం ఇప్పుడిప్పుడే వస్తోంది కాని, ఇంకా కత్తెరతోనే కత్తిరిస్తున్నాడు !

పద్మక్క సంతానమల్లా ఇద్దరుకొడుకులు. పెద్దవాడు బాలరాజు. 'బి. ఎస్సీ' పరీక్షలు రాశాడు. వాడిమీద అక్కా, బావగారూ చాలా ఆశలు పెట్టుకున్నారు! అలాంటిదివాడి ధ్యాస ప్రేమమీదకు మళ్ళిందేమిటి ?

"ఇంతకీ ఎవర్రా ఆ పిల్ల ? ..."

"రాధ మామయ్యా ..."

"ఎప్పట్నుంచి ప్రేమిస్తున్నావ్ ? ..."

"నిన్నటివరకూ రాధ ఎవరో తెలీదు మామయ్యా ... వెంకట్రాజు మామయ్య పెద్ద కూతురు రాధ ... వాళ్లు నిన్ననేగా వస్తే ... చూసిన తొలిక్షణంలోనే నా మనసును దోచుకుంది మామయ్యా ..."

వెంకట్రాజు పద్మక్కావాళ్ల పెత్తల్లి కొడుకు.

"నువ్వు ప్రేమించడం బాగానే ఉంది... నీది 'వన్‌సైడెడ్ లవ్' కాదుకద...? ఆ పిల్ల నువ్వంటే ఇష్టపడుతోందా ? ..."

"నువ్వు భలేవాడివి మామయ్యా ... నన్ను అంత అమాయకుడిగా జమకట్టేశావ్ ... నేనంటే రాధకి చాలా చాలా ఇష్టం మామయ్యా ... అది ఎలా తెలుసంటావేమో ... నాతో చాలా 'ఫ్రీ'గా మాట్లాడుతోంది ... మా అమ్మని మంచినీళ్లు అడిగాననుకో, 'నేతెస్తా బావా' అంటూ తెచ్చిస్తుంది ... అంతెందుకు...ఇందాక కాఫీ ఎవరు కలిపారనుకుంటున్నావ్ ? ... రాధ ..."

"నీకెలా తెలుసు ?... ఆ కాఫీ రాధ కలిపిందని ? ..."

"టేస్టు" మామయ్యా... 'టేస్టు' ...

బాలరాజు ప్రేమ కథ

మరోళ్ళు కలిపితే కాఫీకి ఆ 'టేస్టు' రాదు...''

వాడి ప్రేమ చాలా దూరం పోయింది. రెండ్రోజుల్లో ప్రేమ ఇంత దూరం వెళ్లడం ఆశ్చర్యమే మరి!

ఇరవయ్యేళ్ల బాలరాజు ప్రేమలో పడ్డం, అదీ ఇంతగాఢంగా ప్రేమించెయ్యడం నాకెందుకో వింతగా తోచింది. నా మనసులో కొన్ని ప్రశ్నలు చెలరేగాయి.

ఒకటి : ఆ రాధ బాలరాజు చెప్పినంత అందంగా ఉంటుందా ? ... ''

రెండు : ఇంత కుర్రతనంగా, అమాయకంగా ఉండే బాలరాజుని, ఆ పిల్ల ఓ కథానాయకుడిలా ఊహించుకుని ప్రేమించిందా ? ... ''

మూడు : పద్మక్క దృష్టిలో బాలరాజు బోడన్నాడని పసివెధవ. ఇంకో అయిదారేళ్ల వరకూ వాడి పెళ్ళిమాట తలపెట్టదు. అదీ కాక అక్కయ్యా బావగారూ వీడిచేత 'ఎమ్మెస్సీ' చదివించి, ఆ తర్వాత 'పి హెచ్. డి' అన్పించి అమెరికాకో, రష్యాకో పంపిద్దామనుకుంటున్నారు. అలాంటివీడు ప్రేమా—పెళ్లి అంటే వాళ్ళేమంటారు ?...

ప్రశ్నలకి జవాబులు దొరికాయి కాదు.

నేనూ, బాలరాజు ఇల్లు చేరుకుని డాబా మీద పక్కలు పర్చుకుని పడుకున్నాం. రెండు కొట్టేసరికల్లా పద్మక్క వచ్చి నిద్ర లేపింది. మేము మొహాలు కడుక్కునేసరికి, ఓ అమ్మాయి మా కిద్దరికీ కాఫీలు తెచ్చి ఇచ్చింది. ఆ అమ్మాయి వయసు పదహారేళ్ళకు మించదు. సన్నగా, పొడుగ్గా ఉంది. కళ్ళూ, ముక్కూ చూడ్డానికి ఇంపుగా ఉన్నాయి. ఆ అమ్మాయి నీలంరంగు జాకెట్టూ, పరికిణీ వేసుకుని, తెల్లటి వోణీ వేసుకుంది. చెవులకి రింగులు పెట్టుకుంది. శరీర వర్ణం చామన ఛాయ అయితేనేం, నవ్వు ముఖంతో కళ కళ్లాడుతోంది.

''వెంకట్రాజు మామయ్య కూతురు రాధ మామయ్యా...'' బాలరాజు ఆ అమ్మాయిని నాకు పరిచయం చేసి, నవ్వు చూపిస్తూ.

''మా ప్రకాశం మామయ్య...'ఉరఫ్' బాబా వాళ్ళ నాన్న...రేణుకమ్మగారి హాస్బెండు...'' అన్నాడు.

ఆ అమ్మాయి ఫక్కున నవ్వి,

''నువ్వు పరిచయం చేసిన విధం బాగుంది బావా...'' అన్నది.

ఆ తర్వాత ఏదోగుర్తు కొచ్చినట్టు నా వైపు తిరిగి రెండు చేతులెత్తి నమస్కరిస్తూ,

'నమస్కారం ప్రకాశం బాబాయ్‌గారూ...' అన్నది.

. బాలరాజుకి నేను మామయ్యనైతే, రాధకి బాబాయిని! బాగుంది! బాలరాజునీ, రాధనీ తరచి తరచి చూశాను. రాధని చూడగానే వాడి ముఖం 'గ్యాసు లైటు'లా వెలగడం గమనించక పోలేదు!

రాధ తిరిగి వెళ్ళిపోతూంటే...

''రాధా...'' అన్నాడు బాలరాజు.

''పిల్చావా బావా...'' అంటూ నవ్వు ముఖంతో రాధ వచ్చింది.

''కాస్త పకోడి తెచ్చి పెడతావా?...''




ఆదరము మరియు అభిమానము చూపే కళకళలాడే ముఖములు.

మీరు ఎన్నో చోట్లకు విమాన ప్రయాణము చేస్తారు. కాని విమాన ప్రయాణములో ఎన్నో హంగులు ఉండాలి. దర్జాగా, సౌఖ్యముగా మరియు కళకళలాడే ముఖములు గల వారితో ప్రయాణము ఎంత బాగుంటుంది!

మీరు ఎదురుచూసే ఆ ఆదర అభిమానములు చూపే కళకళలాడే ముఖము మీకు ఎయిర్-ఇండియాలో కనపడుతుంది. మీ భాషను మాట్లాడే, మీకు అలవాటైన ఆహారము పెట్టే, మీవలె మీ సంస్కృతిని ప్రతిబింబించే ముఖము. మిమ్మల్ని పూర్తిగా అర్థము చేసుకొనే ముఖము. అదే మా ఎయిర్ హోస్టెస్ ముఖము.

ఆమెను గురించి యిలా అని వివరించి చెప్పలేము. అవును, మీకు అర్థము అవదు కాని మీరు అనుభవిస్తారు; మీరు ముఖాముఖి పొగడలేరు కాని మీ మనస్సులో కృతజ్ఞత తెలుపుతారు; ఉదాహరణకు, ఆమె మీకు నచ్చిన భోజనము పెట్టినపుడు, లేక మీ అవసరమును గ్రహించి యింకో తలగడ యిచ్చినపుడు, లేక మీ మనస్సును కనిపెట్టి యింకో కప్పు టీ యిచ్చినపుడు, సువాసనవేసే తువ్వాలును యిచ్చినపుడు, లేక పిల్లలను ఆడించినపుడు, యింతెందుకు, మీ సిగరెట్టును వెలిగించినపుడు మీలో కలిగే అనుభవము! మా ఎయిర్ హోస్టెస్ మిమ్మల్ని ఏ యితర ఎయిర్‌లైను చూడలేనంత ఆదరాభిమానములతో చూస్తుంది.

మీరు వచ్చేసారి విమాన ప్రయాణము చేస్తే, ఎయిర్-ఇండియాలో ప్రయాణము చేయండి—మీ దేశపు ఎయిర్‌లైను. ఎయిర్-ఇండియాకు భారతీయుల గొప్పదనము తెలియును. భారతీయుల పద్ధతులు, వారు కోరే సౌకర్యముల తీరు తెన్నులు బాగా తెలియును. ముఖములు ఎల్లప్పుడూ చిరునవ్వులతో ఉండుటకు ఏమేమి చేయాలో ఎయిర్-ఇండియాకు తెలియును.



"అలాగే బావా..." రాధ నవ్వుకుంటూ వెళ్ళిపోయింది.

రాధ పొడగరి. బాలరాజు కాస్త పొట్టి.

"రాధ ఎలా ఉంది మామయ్యా..."

"బాగానే ఉంది...కాని..."

"ఏమిటి మామయ్యా ... కానిలా, అర్థంకాలా..."

"రాధ పొడగరి బాలూ...మరి నువ్వు..."

నేను మాటలు పూర్తి చెయ్యకుండానే బాలరాజు అడ్డు తగిలాడు.


"రాధ పొడగరే కాని నా కంటే మాత్రం పొడుగుకాదు మామయ్యా...నా చెవుల దగ్గరికి వస్తుంది..."

నేను నవ్వేశాను.

పెళ్ళి ఘనంగా జరిగిపోయింది. ఉదయం కాఫీ ఫలహారాలూ, భోజనాలూ అయ్యాయి. ఆడవాళ్ళకి వడ్డనలు బాలరాజే చేశాడు.

రాధకి వడ్డిస్తుంటున్నా మరి రెండు లడ్డులూ, కూరలూ వడ్డించాడు.

"ఆ పిల్లాడు ఈ వైపు వడ్డించ డేమిటి ?..." అన్నారు ఒకళ్ళిద్దరు వయసు మళ్ళిన ఆడవాళ్ళు. కొందరాడవాళ్ళు ముసి ముసి నవ్వులు నవ్వేరు. పాపం రాధ సిగ్గుపడి పోయింది.

వెంకట్రాజు స్వగ్రామం తణుకు. అతడికి ఆ చుట్టుప్రక్కల అరవై డెబ్బై ఎకరాల మాగాణి ఉంది. అతడి సంతానమల్లా ముగ్గురు కొడుకులు ఇద్దరు కూతుళ్ళు. అందరిలో పెద్దది రాధ. ఈ ఏడు కుట 'జూనియర్ ఇంటర్'లో చేరుతుందట !

ఉదయం మా భోజనాలయ్యాయి. బాలరాజు రాధతో కబుర్లలో పడ్డాడు. కొంతసేపు తను చదివిన కాలేజీ గురించి చెప్పాడు; తను చేరబోయే 'యూనివర్శిటీ' గురించి చెప్పాడు. ఇంకొంతసేపు 'సాలార్ జంగు మ్యూజియం' గురించి, 'చార్‌మినార్'గురించి, 'పబ్లిక్ గార్డెన్సు' గురించి చెప్పాడు. మరి కొంతసేపు ఊళ్లో సినిమాల గురించి, సినిమా వాళ్ళ గురించి చెప్పాడు. చక్రాల్లాంటి కళ్ళు తిప్పుతూ, వాడివైపు చూస్తూ వింటున్న రాధను చూశాను.




ఆ రాత్రి భోజనాలయ్యాక పెళ్ళివారు విజయవాడ వెళ్ళిపోయారు. వాళ్ళతో పార్వతి వెళ్ళిపోయింది. మా వైపు బంధువులు అప్పటికే చాలామంది వెళ్ళిపోయారు. ఇల్లంతా చిన్నబోయినట్లుయింది.

వెంకట్రాజూ, రాధా మరునాడు వెడతారట. ఆ రాత్రి భోజనాలయ్యాక డాబా మీదకు చేరి కబుర్లలో పడ్డాం. వెంకట్రాజు లోకాభిరామాయణంతో మొదలుపెట్టి, రాధ పెళ్ళిలోకి వచ్చాడు. [ఇంకావుంది]

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి. —

సిహెచ్. ఎస్. ఆర్.; ఎస్. ఆర్.
హిమ్మత్ పేట (?)

నేను పత్రిక ముఖ చిత్రమైనా చూడకుండా మీ ప్రశ్నావళి చదువుతాను. మీరు మా విమర్శలకు పొగడ్తలకు విసిగిపోకుండా ఇచ్చే జవాబులు అంటే చాలా ఇష్టం.

చాలా సంతోషం సోదరీమణులారా ! సంతోషం. జర్నలిస్టులకి పొగడ్తలతో తెగడ్తలతో పనిలేదు— నిజం అన్నది నిర్భయంగా చెప్పడమే వృత్తిధర్మం— అది ఒకొక్కప్పుడు "నోరా వీపుకి తేకు" అన్నట్టు చేస్తూ వుంటుంది. కాని, ఏం చేస్తాం, అది ఆటలో ఓ భాగం అనుకుంటాను.

పి. ఎస్. రామచంద్ర పురం.

నేను ఇంటర్ పాసయ్యాను. ఇంక చదవదల్చుకోలేదు. నాకు ప్రశాంత వాతావరణం కావాలి. నన్ను వినియోగించుకుని పోషించే సంస్థలుగాని ఆశ్రమాలు గాని వుంటే తెలియ చేయ ప్రార్థన.

ఉంటాయి. కాని అక్కడ తమరు కోరిన ప్రశాంత వాతావరణంవుంటుందని ఏమిటి గ్యారంటీ? మనస్సులో లేని ప్రశాంతత వాతావరణంలో రాదు.

ఎన్. ఎస్. ఆర్. హైదరాబాదు.

జీవితంపై పాఠకుల ప్రశ్నలకు మీ రిచ్చే చిత్రమైన సమాధానాలని చదివే కొందరిమమ్మల్ని జీవితంపై క్లుప్తంగానో, విస్తరణగానో ఒక వ్యాసం రచించమని కోరాలనిపిస్తూంది.

బాగానే వుంటుంది కాని ఓ వ్యాసంలో జీవితాన్ని ఇముడ్చలేం— జీవించడానికి ఒక జీవితం చాలదు. అందుకే మందుమాత్రల్లాగా చిన్న పదాల్లో అప్పుడప్పుడు దాన్ని పొదిగి తినిపించాలని చూస్తాను నేను.

ఎస్. పి. ఆర్. నల్లూరు పాలెం.

హృదయానికి మనస్సుకి తేడా ఏమిటి?

హృదయం అనుభవిస్తుంది. మనస్సు ఆలోచిస్తుంది.

ఎస్. ఎస్. కొల్లూరు.

మనదేశంలో స్త్రీకి స్వతంత్రం అనేది వున్నదా? వుంటే దానిని ఎంత వరకు సాధించారు ! దానిని ఎట్లా సద్వినియోగం చేసుకుంటున్నారు?

పెళ్ళితోంతే— మొగుడు లేకుండా స్వాతంత్ర్యం అంటే తప్పు అనుకుంటున్నట్లుంది. ఆడకోశభావన. దానికి స్థానం లేదు. అది అనుభవైకవేద్యం. ఒకరిచ్చేది కాదు. ఒకరు పుచ్చుకునేది కాదు.

జ్యోతికుమార్ హైదరాబాదు.

రచనలు అర టావులో రాయమంటారు. అలా వ్రాస్తే పేజీచేయునప్పుడు మడతలు పడతాయి కదా?

పోనీ రచనని ఏ పల్చటి మీకో పంపించేయండి! మరీను! మడతపెట్టకుండా ఎలా పంపుతారు? మీరెంత చదువత్తరమైన రచనరాసినా దాన్ని మసి చేతులతో పట్టుకు తిరుగాడు కంపోజిటర్, ఇనుపఅక్షరాలు పొదుగుతాడు. మీ దూదిపింజె లాంటి వూహాలని ! అది మరిచిపోకండి.

ఆర్. ఎస్. పి. ఆర్. విశాఖపట్నం.

నేనొక కథను రాశాను. దానిపై హక్కులను పొందే విధానం తెలుపుతారా ?

రాస్తే హక్కు మీదే. కాపీ చేస్తే— కాదు.!

కె. హెచ్. పి. ఏలూరు.

మీ ఆయన గారు క్లైవ్‌ఆప్ జూక్వాలిటీ నమ్మిన వ్యక్తి అన్నారు. ఆయన మీ నోటికి జడిసి మారిపోయారంటాను.

మరే— మీలాగా జడిపించి అదరాని వోరు మూయించేవాళ్ళు— అలా అనుకోవడంలో ఆశ్చర్యం లేదు !!

వి. ఎస్. పి. వెంకటాపురం.

మన కుళ్ళిపోయిన సంఘం, సంస్కృతిలో జరుగుతున్న దురన్యాయాలు, బలహీనతల దుష్పరిణామాలు అన్నీ నశించి నవసమాజ నిర్మాణం కావాలంటే సాయుధ విప్లవం కావాలంటున్నాను.

పీనుగుల పెంట మీద కాని మీ నవసమాజం మొలవదా?!. ముక్కు బాగులేదని ముఖం కోసుకున్నట్టుంది— మీ ధోరణి. చంపు — నరుకు — పొడు యివి నాకు నచ్చవు.

కె. ఎస్. జి. జగిత్యాల.

ఈ మధ్య నేను ఎమెస్కో లిస్టులో "అమ్మ మనసు" రామలక్ష్మి అని చూసి తెప్పించుకున్నాను. కాని ఆ రచయిత్రి పి. రామలక్ష్మి. అలా పుట్టి రామలక్ష్మి అని వేయడం మోసం కాదా ?

మోసంకాదు పొరపాటు. అయినా పి. రామలక్ష్మి మంచి రచయిత్రి. తక్కువరాసినా చక్కని రాసింది. అలాగే ఆమె "అర్పణ" కూడా తెప్పించుకు చదవండి. నేను ఆమెని "అర్పణ రామలక్ష్మి" అంటాను.

ఒక వారం విపరీతం

— పాలాక్షుడు

తలలు మారినా తప్పని రాత ..

క్లీవ్‌లాండ్ మెట్రోపాలిటన్ జనరల్ ఆసుపత్రికి చెందిన న్యూరోసర్జను రాబర్ట్ జె. వైట్‌గారో రెండుకోతులను తీసుకుని, శస్త్ర చికిత్సద్వారా దానితల దీనికి, దానితల దీనికి మార్చారట. చికిత్సానంతరం అవి మామూలుగా చూడడం, వినడం, మాట్లాడ్డం (వాటి భాషలో) చేశాయుట. కానయితే అవి 36 గంటల్లోగానే చనిపోయాయుట— నాటివ్...ఆపరేషను సక్సెస్ కదా!

టోక్యోనుంచి ఫ్రాంక్ ఫర్ట్ వెళ్తున్న లుఫ్తాన్సా వారి విమానం ఒకటి ఢిల్లీ విమానాశ్రయంలో 19వతేదీ అర్ధరాత్రి ఒంటిగంటకు దిగబోయి, అంత పనీ చేయలేక, పక్కనకూలి, కాలిమసైపోయిందట. అయినా, అందులో వున్న 99 మంది ప్రయాణీకులు, పదకొండుమంది సిబ్బందీ ఏవిధ మైన ప్రమాదాలూ, ఆరకం గాయాలూ లేకుండానే తప్పించుకున్నారట. పొగమంచు కానా ఎక్కువగా వుండడంవల్ల రన్వేవే అగుపించలేదని ఆ విమానం అంటే, కనుపించనంతగా పొగమంచేమీ లేదని విమానాశ్రయం అన్నదట. విమానం కూలిపోయిన పావుగంట గడిచేవరకూ అగ్నిమాపక దళం రాలేదని వారంటే...కాదు వెంటనే అక్కడున్నామని ఆ దళం అన్నదట. పౌర విమాన శాఖ మంత్రిగారు ఆ విషయంమీద తన విచారాన్ని వ్యక్తంచేసి, అంతతో ఆగక విచారణ సంఘాన్ని నియమిస్తున్నట్టు కూడా చెప్పారట. ఫైన్!

హద్దుమీరిన సరిహద్దు గోల!

కర్ణాటక మహారాష్ట్రాలకు వచ్చిన సరిహద్దు సరసం శృతిమించి రాగాన్ని పట్టింది. మహారాష్ట్రకు చెందిన ఓ వూల్లో వున్న కన్నడిగులలో నూయాభై మంది స్త్రీలను ఏరి, అక్కడివారు వాళ్లను వివస్త్రలనుచేసి, కర్ణాటకం పొండి అని తరిమి తరిమి కొట్టారట. వారంతా అలా తమ రాష్ట్రానికి నడచి పోతుండగా ఓ లారీ డ్రయివరు వారిని చూసి, తన లారీలో ఎక్కించుకుని, బెల్గాంకు చెందిన చికోడి అనేవూరు తీసుకువస్తే, ఆవూరు వారికి బట్టా తిండీ యిచ్చిందట. ఈ విషయం బెంగుళూరులోని ఓ పత్రిక రాస్తే, ఇది నిజమేకాదని బెల్గాం పోలీసు అధికారులు ప్రభుత్వానికి తెలియ జేశారట ... గాడ్సోన్లీనోస్...అనుమానమే!

తిరుకోట్టకు చెందిన ఒక్షిపురం అనేవూరిలో 26 ఏళ్ల చిన్నరాజా అనే ఓ వ్యవసాయదారుడు అదేవూరుకు చెందిన ఓ అమ్మాయిని ప్రేమించి, ఆమెని పెళ్లి చేసుకుతీరాలని తీర్మానించుకొని, ఆమె తలితండ్రుల నడిగితే, వారు చచ్చినా ఒప్పుకోం పొమ్మన్నారట. దానితో అతనికి జీవితంమీద విరక్తిపుట్టి, మరో అమ్మాయిని పెళ్లిచేసుకో అని చెప్పిన స్నేహితుల మాటలను కూడా వినకుండా పొలానికి వెళ్లి, కాపలానిమిత్తం పెట్టుకున్న తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడట. ఈ విషయం తెలిసిన పోలీసులు రయమున అస్థలము నకు వెళ్లి, విచారించి, అతను పేల్చుకున్న తుపాకికి లైసెన్సులేదని కనిపెట్టేరట— ఫైన్ది!!

ఇందిరాభిమానం....

నాసిక్‌కు చెందిన ఓ 107 ఏళ్ల వృద్ధురాలు ఢిల్లీ వెళ్లి, ఎముకలు కొరికి నులిపోసే చలినికూడా లెక్క చేయక, తెలవారుజామున అయిదింటికి జయు శ్రీమతి ఇందిరా ప్రధాని ఇంటికి వెళ్లి, ఆమెకో పుష్పగుచ్ఛాన్నిచ్చి ఆనందించి, అది తన చిరకాల వాంఛ సుమా అన్నదట.

మదనపల్లికి చెందిన 30 ఏళ్ల మునుస్వామికీ అతని భార్య 20 ఏళ్ల జయమ్మకూ అనుక్షణం తగువేనట. ఈ నిత్యాగ్నిహోత్రాన్ని భరించలేక మునుసామి తనభార్యముఖంమీద ద్రావకంపోసి, పరారైపోయాడట. జయమ్మ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించిందట. వీరిద్దరికీ ఆర్నెల్ల క్రితమేవివాహం అయ్యిందట...ఆ శ్రైమాసికం!!



చీర చేసిన ఘోరం....

ధర్మపురికి చెందిన అనుయాలు అనేగ్రామంలో ముత్తన్ అనే అతను, అతని భార్య ముత్తమ్మ తమ పొలంలోనే ఓపాక వేసుకుని, వ్యవసాయం చేసుకుంటున్నారట. ఓ రోజు తెలవారుజామున భూకంపం వచ్చినట్టు వారి పాక కదలి, కూలిపోయిందట. అదిపాంతం కూలేలోగా భార్యాభర్తలిద్దరూ బయటకు వచ్చి చూసేసరికి వారిపాకను కూల్చిన అడవి ఏనుగు ఒకటి ఘీంకరించి వారిమీదకు లంఘించిందట. దాంతో వారిద్దరూ ప్రాణభయంతో శక్తికొద్దీ పరుగెత్తారట. ఈ పరుగులో ముత్తమ్మ చీర ఆమె కాళ్లల్లోపడి, ఆమె క్రింద బోర్లాపడిపోయిందట. లేచేలోగా ఆ ఏనుగు వచ్చి ఆమెను పట్టి, నేలరాసి, చంపేసి, అడవుల్లోకి పారిపోయిందట....చీర ఎన్ని విధాల అనర్థమో!

కలిసొచ్చిన చీకటి

(25వ పేజీ తరువాయి)

వా భాగంకూడా ఉంది అనే భావం లేనే లేదండి. ఏం చదువులో ఏమోను? బల్బ్ పగలగొడితే మళ్ళా ఎవరు వేస్తారు చెప్పండి? ఏడాదయినా దిక్కుండదు.''

''అంతేనండి.''

''నిన్న అక్కడ లారీచార్జి జరిగిందట. ఇవ్వాళేం జరుగుతుందో?''

''అవునండి. రోజులలా వున్నాయిమరి.''

ఆ రాత్రి లక్ష్మణరావు సతీసమేతంగా పైకెళ్లి పడుకున్నాడు.

''కాగల కార్యం గంధర్వులే సాధించారని— మొత్తానికి విద్యార్థులు మీకు మేలేచేశారు.'' అంది ఊర్మిళ నవ్వుతూ.

''ఏమాత్రం?''

''పొండి.''

''ఎక్కడికి? ఇంత రాత్రిలో, అందులో నిన్ను విడిచిపెట్టి, నాకేం, నువ్వొక్కదానివి వుండలేవమ్మాయ్.''

ఊర్మిళ నవ్వుకుంది.

''నీకో రహస్యం చెప్పనా?'' భర్త గుస గుస.

''చెప్పండి.'' భార్య ఆశ్చర్యం.

''ఆ బల్బ్ పగలగొట్టింది విద్యార్థులు కారు.'' అన్నాడు భర్త గర్వంగా.

''మరి!'' భార్య అడిగింది సందేహంగా.

''నేను.'' అన్నాడు అతిరహస్యంగా

''మీరా? తప్పుకాదూ?''

''ఏంచేయను, నీకోసరం—''

''ఊఁ!''

''నాకోసరం.''

''ఊహూఁ''

''మనకోసరం.''

ఊర్మిళ మురిపెంగా అతని చెవులు పట్టుకుని,

''అయితే శిక్ష ఏమిటో తెలుసా?'' అంది.

''తెలుసు. ఇది.'' అన్నాడు ఆమెని దగ్గరగా లాక్కుని.

అగ్నిలేక దహించేది



ధర్మపథం

బులుసు వేంకట రమణయ్య

దహించే స్వభావం అగ్నికి సర్వసాధారణమైనది. అది మానవుని శరీరాన్ని దహించ గలదు. కాని, మనస్సును దహించే శక్తి దానికి లేదనే చెప్పవచ్చును. ఏమంటే— కొందరు కారణాంతరాలవల్ల మనఃపూర్వకంగానే అగ్నికి ఆహుతి అవుతూ ఉంటారు. అట్టి అగ్ని లేకుండానే మనస్సునే దహించే సంఘటనలు కొన్ని సుప్రసిద్ధాలయి ఉన్నవి. అవి అగ్ని కంటెనూ మహాశక్తివంతములు. అగ్ని శరీరాన్ని దహింపజేస్తుంది కాని, యివి మనస్సునే దహింపజేస్తాయి.

''భార్యావియోగశ్చ జనాపవాదో
ఋణస్య శేషః కుజనస్య సేవా,
దారిద్ర్యకాలే ప్రియదర్శనం చ
వినాగ్నినా పంచ దహంతి చిత్తమ్.''

భార్యావియోగం, జనులలో నిందపడడం, అప్పు మిగిలిపోయి ఉండడం, చెడ్డవారిని సేవించడం, తాను లేమిని అనుభవిస్తున్న సమయంలోనే మిత్రులను చూడవలసి ఉండడం—అనే ఈ అయిదున్నూ, అగ్ని లేకుండానే మనిషిని దహించివేస్తాయి.

భార్యావియోగమంటే—భార్యను విడిచి దూరదేశంలో ఉండడంగాని, భార్య మరణించి ఉండడం కాని కావచ్చును. మనుష్యులను బాధ పెట్టడంలో దానిని మించినది లేదు. దానివల్ల కలిగే తాపం అతీతమయింది.

ఇతరులు తన్ను నిందిస్తే సహించలేక పోవడం స్వభావం. తానేదయినా తప్పు చేస్తే— నింద వచ్చినప్పుడు కొంతవరకయినా సహించ వచ్చును. కాని, లేనిపోని నిందలు—నిష్కారణంగా అపవాదులు వచ్చినప్పుడు ఒళ్లు మండడం, మనస్సుకు తీరని తాపం కలగడం ఎంతో సహజం.

ఋణం అంతా తీర్చివేసి, కొద్దిగామాత్రం మిగిల్చి ఉంచినట్లయితే అదే పెరిగి పెద్దదయి ఉపద్రవం కలిగిస్తుంది. ఇది వ్రణం వంటిది. ''ఋణశేషం, వ్రణశేషం ఎంతమాత్రం ఉండ కూడదు'' అనేది దీనిమూలంగానే ఏర్పడింది. ఋణం పూర్తిగా చెల్లితేనే గాని నెమ్మది ఉండదు.

చెడ్డవాడిదగ్గర నౌకరీ చేయడమున్నూ ఎంతో కష్టం. ప్రతీ చిన్నవిషయంలోనూ యజమాని కసురుతూ ఉంటే సహించడం ఎంతో కష్టం. మనస్సు ఉడుకుతున్నా, జీవనంకోసం అట్టివాని దగ్గర పనిచెయ్యడం తప్పనిసరిగా ఉంటుంది.

తాను తీరని దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నప్పుడు తన దగ్గరకు ఆప్తులైన మిత్రులు వస్తే, వారిని తగినట్లు చూడడానికి శక్తి లేనందువల్లా, గౌరవించడం విధి కావడం వల్లా ఏమి చెయ్యడానికీ తోచక మనస్సు మిక్కిలి బాధపడుతుంది. అప్పుడు కలిగే తాపం చెప్ప సాధ్యం కానిది.

హైదరాబాదు నోట్ బుక్

(7వ పేజీ తరువాయి)

వారసుడు ఆయన నిరంతర జపం భారత్ గుణ వర్థక్ సంస్థ— ఎన్ని ప్రభుత్వోద్యోగాలు చేసినా, ఎన్ని పూర్ణ ఉద్యోగరీత్యా తిరిగినా ఈ సంస్థ శాలిబండలో 1895 మార్చి 27 న స్థాపితమైంది. ప్రస్తుతం ప్రపంచంలోని భాషాకోశాలు, భాషా శాస్త్ర గ్రంథాలతో సహా దాదాపు 30 వేల తెలుగు, హిందీ, మరాఠీ, ఉరుదూ, సంస్కృతాంధ్ర గ్రంథాలున్నాయి. మంగళ కార్యాలయం, వ్యాయామశాల, కిశోర కేంద్ర, మహిళా విభాగ్, రిక్రియేషన్ క్లబ్బు, సంఘ సేవాశాఖ, విద్యార్థిశాఖ— అనే వివిధ శాఖలు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమాలకంతా జీవనాడి మహాబూబ్‌నారాయణ్. ఆయన ఉరుదూలో గొప్పవక్త, భారతదేశ ఉరుదూ మహావక్తలలో ఒకరు. ఆయన ప్రసంగంలో నిమిష నిమిషానికి ఒక చలోక్తి రాలవలసిందే, శ్రోతలు నవ్వవలసిందే. మహాసుందరమైన ఉరుదూశైలి ఆయనది. ఆంధ్రప్రదేశ్ పరిశోధకులు ఈ గ్రంథాలయాన్ని పూర్తిగా వాడుకోవాలని ఆయన ఆశ. ''నేను డెబ్బయి సమీపిస్తున్నాను. మంచి జిజ్ఞాసువు నకు వారసుడు కావాలని నా ఆశ'' అన్నారు ఆయన.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikariunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

మరో చీర కట్టుకో... అయినా షాపుకు తక్కువగా వున్న చీరలే కడతావేం...వెళ్ళి ఆ చీర డ్రైక్లీనర్ దగ్గరకి పట్టుకెళ్ళి వేనర్జంటుగా యిస్త్రీ చేసిమ్మన్నానని చెప్పివేయించి, అట్నుంచటే ఆ అమ్మగారింటికి తీసికెళ్ళి యివ్వు...వద్దులే...నువ్వెళితే ఎలా...ఆ గొడ

(16వ పేజీ తరువాయి)

వంతా నే చూసుకుంటా గానీ, ముందెళ్ళి ఆ చీర విప్పు. మళ్ళీ ఎవరేనా కన్నమర్లు రాగలరు.''



సీతకి మతిపోయింది. బిజినెస్సువిషయంలో జగన్నాధానికి చెయ్యెత్తి దణ్ణం పెట్టాలనిపించింది.

సీత తన జీతంతో తను రోజూ కట్టుకునే చీరలు కొనుక్కోలేదు. ఇక మీదట కొనుక్కుంటుందన్న ఆశకూడ లేదు. రోజూకట్టుకుంటుందనే తృప్తి మిగిలింది.

ఒకనాడు ''అమ్మా... ఇవాళ షాపుకి వెళ్లకు. నాకు వంట్లో నీరసంగా వుంది'' మంచంలో తల్లి నీరసంగా అంది.

'వెళ్లకపోతే జగన్నాధంగారు వూరుకోరమ్మా...అసలే పండగరోజులు...'అన్న సీత మనసులో అప్రయత్నంగా ముందురోజే దిగిన కొత్త పార్సిల్ మెదిలింది. ఎన్నోచీరెలు. రంగు రంగుల...రక రకాల ... కళ్లు మిరిమిట్లు గొలిపే చీరలు...అందులోని ఒక్కటీ సీత సొంతం కాదు. కాని ... కానీ అన్నీ సీత కడుతుంది.

తల్లిమాటని కాదన్న సీతకి ఎప్పుడో తను చదువుకునే రోజుల్లో చూసిన సినిమా జ్ఞాపకం వచ్చింది.

అందులో ...

''అమ్మా నేనూ ఐడికెళతానే ... ఐక్లో అన్నం పెడతారటే...'' ఆకలితో అలమటిస్తున్న అయిదేళ్ళ నిండని కొడుకన్న మాటలు అప్పట్లో అంతగా కదిలించకపోయినా ... ఇప్పుడు తన బతుక్కూడ అలాగే అయిందే ననిపించింది సీతకి. ●

పూర్వ కళాకారుడు



భక్తపోతనగా, త్యాగరాజుగా తెరపై జీవించిన మహానటుడు, గాయకుడు, నిర్మాత. తెలుగు సినిమా రంగంలో మహోన్నత శిఖరాలు వాసికెక్కిన పద్మశ్రీ అవార్డు గ్రహీత చిత్తూరు వి. నాగయ్య మరి లేరు. డిసెం. 30, 1973న దక్షిణాది చిత్ర పరిశ్రమ ఆయనకు అంతిమ కన్నీటి వీడ్కోలు యిచ్చింది.

ఫిలిం బ్యాలట్ : పాఠకులకు విజ్ఞప్తి

- ఏటా నిర్వహిస్తున్నట్లే యీ ఏడుకూడా ఫిలిం బ్యాలట్ నిర్వహిస్తున్నాము. పాఠకులు ఉత్సాహంగా పాల్గొంటారని ఆశిస్తున్నాము.
- బ్యాలట్ పత్రాన్ని నింపేముందు యీ నిబంధనలు గమనించమని కోరుతున్నాము.
- ఆంధ్రసచిత్రవారపత్రికలో ప్రకటించిన బ్యాలెట్ పత్రాన్ని మాత్రమే వాడాలి. వేరే కాగితంపై వ్రాసినవి చెల్లవు.
- పత్రంలో ఎన్నుకున్నవారి పేర్లు స్పష్టంగా, విడివిడిగా సిరాతోనే వ్రాయాలి. పంపినవారి పూర్తి పేరు, చిరునామా వుండితీరాలి. కవరుపై 'సినిమా బ్యాలట్' అని వ్రాయడం అవసరం. బ్యాలట్ పత్రాలని సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—3 అన్న చిరునామాకి పంపాలి.
- పాఠకులంతా మాతో సహకరించి యీ బ్యాలట్‌ను జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము. చిత్రాల జాబితా యీ సంచికలోనే వేరేచోట యిచ్చాము.
- బ్యాలట్ ఫలితాల ప్రకటన తేదీని రాబోయే సంచికలలో తెలుపుతాము.

ముగింపు తేదీ : 6-2-1974

— — — ఇక్కడ కత్తిరించండి — — —

ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఫిలిం బ్యాలట్ పత్రం

[1] ఉత్తమ చిత్రం	
[2] ఉత్తమ దర్శకుడు	
[3] ఉత్తమ నటుడు	
[4] ఉత్తమ నటి	
[5] ఉత్తమ సహాయ నటుడు	
[6] ఉత్తమ సహాయ నటి	
[7] ఉత్తమ హాస్య నటుడు	
[8] ఉత్తమ సంగీత దర్శకుడు	

పంపినవారి పేరు..

పూర్తి చిరునామా..

....

— — — ఇక్కడ కత్తిరించండి — — —